
సాక్షి 24|7

పెద్దపల్లి

బుధవారం 30-8-2017



సమావేశంలో జీవన్‌రెడ్డి, గంగుల కమలాకర్‌ల వాగ్వాదం

- 8,9లో▸

గరం.. గరం

కరీంనగర్ జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం గరం గరంగా సాగింది. రెండున్నర గంటల పాటు సాగిన సర్వసభ్య సమావేశంలో ముచ్చటగా మూడు అంశాలపైన్నే చర్చ జరగ్గా.. అధికార, విపక్ష పార్టీల ప్రజాప్రతినిధుల పరస్పర వ్యాఖ్యలు, విమర్శలు పలు మార్లు ఉద్రిక్తతకు దారి తీశాయి. సంక్షేమ పథకాలు, పాలన పారదర్శకంగా ఉందంటూ అధికార పార్టీ సభ్యులు మాట్లాడితే.. పోలీసు కేసులు, పథకాల అమలులో లొసుగులు ఉన్నాయంటూ ప్రతిపక్షం సభ్యులు విమర్శలు చేశారు.

– సాక్షిప్రతినిధి, కరీంనగర్

- జెడ్పీ సమావేశంలో టీఆర్ఎస్, కాంగ్రెస్ సభ్యుల వాగ్వాదం • తెరపైకి పెద్దపల్లి, నేరెళ్ల కేసుల వ్యవహారం
- ‘నరహంతకులు’ వ్యాఖ్యపై అరగంట దుమారం • టి.జీవన్‌రెడ్డి, గంగుల కమలాకర్‌ల వాదోపవాదం
- రెండున్నర గంటలు.. మూడే అంశాలపై చర్చ • మూడు జిల్లాల నుంచి అధికారుల గైర్హాజరు
- జెడ్పీ నిధుల కోసం ఢిల్లీ తీసుకెళ్లాలన్న ఉమ • రెండేళ్లలో కరీంనగర్ రాష్ట్రానికి ఆదర్శం అవుతుంది
- యాచించే స్థాయినుంచి శాసించే వరకు ఎదగాలి ... అందుకే రైతు సమన్వయ సమితిలు : మంత్రి ఈటల



అలసత్వం సహించం

- మిషన్ భగీరథ పనులు డిసెంబర్‌లోగా పూర్తి చేయాల్సిందే..
- పనుల్లో నాణ్యతాలోపం కనిపించొద్దు
- గ్రామాల అంతర్గత పైపులైన్ల పనుల్లో వేగం పెంచాలి
- పక్కా డిజైన్లతో ప్రణాళికాబద్ధంగా జరగాలి
- రాష్ట్ర ఆర్థిక పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్
- ఉమ్మడి జిల్లా మిషన్‌భగీరథ, ఇంట్రావిలేజ్ పనులపై సమీక్ష

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మిషన్ భగీరథ పథకం పనులపై అలసత్వం వహిస్తే సహించేది లేదని రాష్ట్ర ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. ఇంటింటికీ నల్లా నీరందించే పథకం నిర్మాణ పనుల్లో నాణ్యతతోపాటు వేగవంతంగా జరగాలని అధికారులకు సూచించారు. మంగళవారం కరీంనగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా కలెక్టర్లతో మిషన్ భగీరథ, ఇంట్రావిలేజ్ (గ్రామ అంతర్గత పైపులైన్లు) పనుల ప్రగతిపై సమీక్షించారు. – కరీంనగర్‌సిటీ - వివరాలు 2లో▸

మళ్లీ ఇన్‌చార్జి ‘వీసీ’నే..!

- శాతవాహనకు ఇన్‌చార్జి వీసీగా టి.చిరంజీవులు
- ఇన్‌చార్జీలతోనే పాలన కొనసా..గింపు
- నియామకంపై విద్యావేత్తల పెదవి విరుపు
- యూనివర్సిటీకి సమయమివ్వాలి
- అభివృద్ధికి పెద్దపీట వేయాలని కోరుతున్న విద్యార్థులు



శాతవాహన యూనివర్సిటీలో మళ్లీ ఇన్‌చార్జి వీసీ పాలన తప్పలేదు. ఏళ్లుగా ఇన్‌చార్జి పాలనతోనే కాలం వెళ్లదీస్తున్న యూనివర్సిటీకి మళ్లీ అదే పరిస్థితి వచ్చింది. - వివరాలు 2లో▸

అలసత్వం సహించం



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఈటల రాజేందర్

కరీంనగర్‌సిటీ: నల్లా నీటిని అవసరానికి నింపుకునేందుకు గంటల తరబడి నిరీక్షించే పరిస్థితులకు ఆస్కారం లేకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి ఈటల అన్నారు. మంగళవారం నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. కేవలం గంటలోపే నల్లా నీటిని నింపుకునేలా పక్కా డిజైన్లతో ప్రణాళికాబద్ధంగా పనులు చేపట్టాలని సూచించారు. నిమిషానికి 7 లీటర్ల నీరు నింపుకునేలా ప్లాన్ ఉండాలన్నారు. మిషన్ భగీరథలో డిసెంబర్ 2017 చివరినాటికల్లా ఇంటింటికీ నల్లానీరు అందిస్తామన్న ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. నేషనల్ హైవే, ఫారెస్ట్ పర్మిషన్లు, రైల్వే లైన్ల విషయంలో ఏమైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించుకోవచ్చని సంబంధిత అధికారులను ఆదేశించారు. పైపులైన్లు, నీళ్లట్యాంకు నాణ్యతతో నిర్మిస్తున్నారా? లేదా? వాటర్ క్యూరింగ్ వంటి పనులు అధికారులు పర్యవేక్షిస్తున్నారా? అంశాలపై ఆరా తీశారు. మిషన్ భగీరథ పథకం ఎక్కువకాలం ప్రజలకు ఉపయోగపడేదని, ఏమైనా డిజైన్లలో మార్పులు, చేర్పులుంటే చేసుకోవాలని పేర్కొన్నారు. గ్రామాలలో ఇంట్రావిలేజ్ (గ్రామ అంతర్గత పైపులైన్లు) పనుల ప్రగతిని నియోజకవర్గాల వారీగా ఆరా తీశారు. 2018 మార్చి వరకు పూర్తి చేసే విధంగా పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పాత సిమెంట్ పైపులను తీసేయాలన్నారు. పదేళ్ల ముందున్న పీవీసీ పైపులనూ తీసేయాలన్నారు. 10 ఏళ్ల తర్వాత నాణ్యత లేని పైపులను తీసివేయాలని ఆదేశించారు. అలయాల వద్దా మంచినీటి ట్యాంకుల నిర్మాణంపై దృష్టి సారించాలన్నారు. మిషన్ భగీరథ ఎస్‌ఈ నియోజకవర్గాల వారీగా డీఈలతో సమావేశం ఏర్పాటు చేసుకుని ఎక్కడైనా సమస్య ఉంటే సంబంధిత శాసనసభ్యుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కారానికి కృషి చేయాలన్నారు.నాణ్యతా ప్రమాణాలు పాటించేలా పర్యవేక్షించాలని మంత్రి అన్నారు.

అసంతృప్తులు.. సూచనలు..: నియోజకవర్గాలవారీగా మిషన్‌భగీరథ, ఇంట్రావిలేజ్ పనుల ప్రగతితోపాటు అభివృద్ధికి, వేగవంతానికి తమ అభిప్రాయాలను తెలియజేయాలని మంత్రి ఈటల ఎమ్మెల్యేలను కోరారు. ఈ సందర్భంగా పలువురు ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల ప్రగతిపై ఆరా తీస్తూనే సంబంధిత అధికారుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పనుల నాణ్యతకు పలు సూచనలు తెలియజేశారు. ప్రభుత్వ విప్ కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ.. ప్రముఖ దేవాలయాలు వేములవాడ, కొండగట్టు, ధర్మపురికి భక్తులు అధిక సంఖ్యలో సందర్శిస్తుండడంతో అందుకనుగుణంగా పనులను డిజైన్ చేసుకోవాలని సూచించారు. ఇంట్రావిలేజ్ పనులలో పాత పైపులను కలిపే ఆలోచన వద్దని అభిప్రాయపడ్డారు. కొత్త పైపులైన్లతోనే నాణ్యత ఉంటుందన్నారు. మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడుతూ.. మిషన్ భగీరథ అనే గొప్ప ప్రయత్నంలో ప్రభుత్వం బదనాం కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు. గ్రామాలలో పైపులైన్ లీకేజీలు కోకొల్లలుగా ఉన్నాయని, పాత పైపులైన్లు, ట్యాంకులతో నష్టం జరుగుతుందని, కొత్తవా టితోనే నిర్మాణం చేపడితే బాగుంటుందన్నారు.

అధికారులు సమాచారం ఇవ్వడం లేదు..

ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. పనుల విషయంలో అధికారులు ఎలాంటి సమాచారం అందించడం లేదంటూ అసంతృప్తి వ్యక్తం చేశారు. పనులు ఇష్టారీతిగా రోడ్లు ధ్వంసం చేస్తూ ప్రణాళిక లోపంతో జరుగుతున్నాయన్నారు. ఫలితంగా నాణ్యత లోపించే అవకాశమూ లేకపోలేదన్నారు. డబుల్‌రోడ్లు, జాతీయ రహదారులను దృష్టిలో ఉంచుకోకుండా ప్రభుత్వ సూచనలకు విరుద్ధంగా వ్యవహరించడం సరికాదని మండిపడ్డారు. ఆయనకు ఎమ్మెల్యేలు చొప్పదండి ఎమ్మెల్యే బొడిగె శోభ, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, మంథని ఎమ్మెల్యే పుట్ట మధు, కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్, ఐడీసీ చైర్మన్ ఈదశంకర్‌రెడ్డి వంతపాడారు. దీంతో కొద్దిసేపు జరిగిన ఘర్షణ వాతావరణానికి మంత్రి ఈటల సముదాయింపుతో తెరదించారు. సమీక్ష సమావేశంలో శాసనమండలి చీఫ్ విప్ పాతూరి సుధాకర్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్, కరీంనగర్ కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్, సిరిసిల్ల కలెక్టర్ కృష్ణభాస్కర్, పెద్దపల్లి ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి, జగిత్యాల సబ్‌కలెక్టర్ ముషారఫ్ అలీ, మిషన్ భగీరథ ఎస్‌ఈ శ్రీనివాసరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ ప్రకాశ్‌రావు, ఇంజినీర్లు పాల్గొన్నారు.

మళ్లీ ఇన్‌చార్జి 'వీసీ'నే..!

శాతవాహనయూనివర్సిటీ(కరీంనగర్): శాతవాహన యూనివర్సిటీలో ఏళ్లుగా ఇన్‌చార్జి పాలనలో ఉన్న వీసీ పోస్టు ఇప్పుడు కూడా ఇన్‌చార్జితోనే కొనసా..గనుంది. 2015 వరకు రెగ్యులర్ వీసీలుండగా అప్పటి నుంచి ఇన్‌చార్జి పాలనే కొనసాగుతోంది. ఏడాది క్రితం తెలంగాణ యూనివర్సిటీతోపాటు శాతవాహన యూనివర్సిటీకి రెగ్యులర్ వీసీలను నియమించాలని పలువురి పేర్లు ప్రభుత్వం పరిశీలించినట్లు ప్రచారం జరిగింది. ఇంతలోనే చేపట్టిన వీసీల నియామకం చెల్లదని హైకోర్టు పేర్కొనడంతో అక్కడే వీసీల నియామక ప్రక్రియ ఆగిపోయింది. అప్పటి నుంచి శాతవాహన యూనివర్సిటీకి రెగ్యులర్ వీసీ నియామకం జరుగుతుందని అందరూ భావిస్తున్న ఈ తరుణంలో ప్రభుత్వం ఇన్‌చార్జి వీసీగా ఐఏఎస్ అధికారి, హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్ టి.చిరంజీవులను నియమించడంతో యూనివర్సిటీవర్గాలతో పాటు విద్యార్థులు, విద్యార్థి సంఘాలు కూడా ఖంగుతిన్నాయి. ఇన్‌చార్జి పాలనతో పూర్తిస్థాయిలో అభివృద్ధి సాధ్యపడడం లేదన్నది విద్యావేత్తల వాదన. ఇకనైనా సమస్యలపై దృష్టిసారించి యూనివర్సిటీని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేలా చర్యలు చేపట్టాలని విద్యార్థులు కోరుతున్నారు.

రెగ్యులర్ వీసీ లేక రెండేళ్లు..

యూనివర్సిటీకి రెగ్యులర్ వీసీ లేక రెండేళ్లకు పైబడి అవుతోంది.

- 2008 జూలై నుంచి 2011 జూలై వరకు ఇక్బాల్ అలీ ఉన్నారు.
- ఆయన తర్వాత కేయూ వైస్ చాన్స్‌లర్ వెంకటరత్నం 2011 జూలై నుంచి ఏప్రిల్ 2012 వరకు ఇన్‌చార్జి వీసీగా కొనసాగారు.
- తర్వాత కే.వీరారెడ్డి 19 ఏప్రిల్ 2012 నుంచి 18, ఏప్రిల్ 2015 వరకు రెగ్యులర్ వీసీగా పనిచేసి తర్వాత ఆగస్టు, 2015 వరకు ఇన్‌చార్జిగా కొనసాగారు.
- అనంతరం ఆగస్టు 15, 2015 నుంచి ఇప్పటి వరకు జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఐఏఎస్ అధికారి బి.జనార్దన్‌రెడ్డి తాత్కాలిక వీసీగానే విధులు నిర్వహించారు. ఇన్‌చార్జి వీసీల పాలన 2 సంవత్సరాలకు పైగానే కొనసాగుతోంది.
- పూర్తిస్థాయిలో వీసీ నియామకం జరుగుతుందని భావిస్తున్న ఈ సమయంలో ఇన్‌చార్జి వీసీగా టి.చిరంజీవులు నియామకమయ్యారు.

ఇన్‌చార్జి నియామకంపై పెదవి విరుపు..

ప్రస్తుతం శాతవాహన యూనివర్సిటీకి ఇన్‌చార్జి వైస్ చాన్స్‌లర్‌గా ఐఏఎస్ అధికారి టి.చిరంజీవులను ప్రభుత్వం నియమించడంతో మరికొన్ని రోజులు ఇన్‌చార్జి పాలన తప్పదనే తెలుస్తోంది. గతంలో జనార్దన్‌రెడ్డి హయాంలో యూనివర్సిటీకి సంబంధించిన పలు నిర్ణయాలకు, పనులకు హైదరాబాద్ తరలాల్సి వచ్చిన విషయం విదితమే. ఇప్పుడు కూడా అలాంటి పరిస్థితులే ఎదురవుతాయని విద్యావేత్తల్లో చర్చ జరుగుతోంది. ఇదిలా ఉంటే.. యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ పోస్టుకు దాదాపు 200ల మందికి పైగానే పోటీపడుతున్నట్లు గతంలో ప్రచారం జరిగింది. కానీ.. ప్రభుత్వం మళ్లీ ఇన్‌చార్జి వీసీనే నియమించడంతో విద్యార్థిసంఘాలు, విద్యార్థులు నిరసన తెలుపుతున్నారు.

వీసీతోనే సమస్యల పరిష్కారం

యూనివర్సిటీ అభివృద్ధి విషయంలో వీసీతోనే అన్ని విషయాలూ ముడిపడి ఉంటాయి. బోధన, బోధనేతర సిబ్బంది నియామకాలు, యూనివర్సిటీకి పాలకమండలిని నియమించడం, పీసీఐ, 12బీతోపాటు పలు గుర్తింపులు, కొత్త కోర్సుల ఏర్పాటు, పరిశోధనల వైపు అడుగులు, ఆరోగ్యకేంద్రం, బ్యాంకు, కొత్త వసతిగృహాల నిర్మాణాలతోపాటు ఇతర సదుపాయాలు అన్ని అందుబాటులోకి వచ్చే అవకాశం ఉండేది.





అలరించిన 'జానపదం'!





పెద్దపల్లిలో మంగళవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన తెలంగాణ సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. పోతురాజుల విన్యాసాలు.. కళాకారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కోలాటాలు.. నృత్యాలు, ఒగ్గుకథలు ఆకట్టుకున్నాయి.

– సాక్షి, ఫొటోగ్రాఫర్, పెద్దపల్లి

'మహాబతుకమ్మ'ను విజయవంతం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న సంగ్రాంసింగ్

పెద్దపల్లిటౌన్: తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవాన్ని చాటేలా బతుకమ్మ వేడుకలను ఖండాంతరాలు దాటించిన ఘనత తెలంగాణ జాగృతికే దక్కిందని జాగృతి జిల్లా కన్వీనర్ సంగ్రామ్‌సింగ్ ఠాకూర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. హైదరాబాద్‌లో జాగృతి కార్యాలయంలో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి సమావేశంలో అధ్యక్షురాలు కవిత సూచనల మేరకు గ్రామ గ్రామానా జాగృతి కమిటీలను నియమించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. బతుకమ్మను పురస్కరించుకొని సెప్టెంబర్ 26న జాగృతి ఆధ్వర్యంలో మహబతుకమ్మ వేడుకలను 40 వేల మందితో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. వేడుకలను గిన్నిస్ బుక్ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో నమోదు చేసేందుకు జాగృతి అధ్యక్షురాలు కవిత కృషి చేస్తున్నారని తెలిపారు. మహిళా విభాగం జిల్లా కన్వీనర్ నేరేడుకొమ్మ వేదశ్రీ మాట్లాడుతూ గడపగడపకు జాగృతి పేరుతో జిల్లాలోని మహిళా సోదరీమణులందరిని ఈ వేడుకల్లో పాలుపంచుకునేలా బొట్టు పెట్టి పిలుస్తామన్నారు. సమావేశంలో ఆవుల రాజేశ్, బండారి కమలాకర్, మద్దెల శరత్, మొలుగూరి స్వప్న, లావణ్య, విశ్వవాణి, హారిక, పూర్ణలత, రమేశ్, ప్రతాప్, శ్రీను, శ్రీజ, శ్రీవల్లి, దీపిక, సుధీర్ పాల్గొన్నారు.





ఇదేం స్వచ్ఛ భారత్!

స్వచ్ఛభారత్‌కు ఎన్టీపీసీ కేరాఫ్‌గా నిలిచిన క్రమంలో దీపం కింద చీకటి అనే చందంగా ఇక్కడి పరిస్థితులు దర్శనమిస్తున్నాయి. మంగళవారం న్యూ ఇండియా మాంథాన్ పేరుతో 'పరిష్కరించడం ద్వారా సాధించడం' అనే నినాదంతో రామగుండం ప్లాంటు మెయిన్ రోడ్‌లో అధికారులు, ఉద్యోగులు, సీఐఎస్‌ఎఫ్ సిబ్బంది రోడ్లను ఊడ్చి శుభ్రంచేశారు. ఇదే సంస్థకు చెందిన టెంపరరీ టౌన్‌షిప్‌లో మాత్రం మురుగునీటి నిల్వలు, పరిపాలనా భవనం సమీపంలోని వారసంతలో కుళ్లిన వ్యర్థాల వాసన, చెత్త కుప్పలు నిలువుటద్దంలా నిలిచాయి. – జ్యోతినగర్(రామగుండం)

నేరాలు-ఘోరాలు

ఉరేసుకుని నేత కార్మికుడి ఆత్మహత్య

గంగాధర(చొప్పదండి): మండలంలోని గర్శకుర్తికి చెందిన నేత కార్మికుడు మిట్టపల్లి రాజమల్లు (70) మంగళవారం ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికుల కథనం ప్రకారం.. రాజమల్లు కొన్నేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. నడవడానికీ ఇబ్బంది పడుతున్నాడు. ఈ క్రమంలో జీవితంపై విరక్తి చెందిన మంగళవారం వేకువజామున ఉరేసుకున్నాడు. మృతుడి భార్య ఆరేళ్ల క్రితమే చనిపోయింది. రాజమల్లుకు ఇద్దరు కుమారులున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రైలు ఢీకొని యువకుడి దుర్మరణం

జమ్మికుంట(హుజూరాబాద్): గుర్తు తెలియని రైలు ఢీకొని పట్టణానికి చెందిన బూరుగుపల్లి సాగర్ (20) అక్కడికక్కడే చనిపోయాడు. పోలీసులు, స్థానికులకథనం ప్రకారం.. సాగర్ ఓ టెంట్‌హౌస్‌లో దినసరికూలీగా పనిచేస్తున్నాడు. సోమవారం రాత్రి రైల్వేస్టేషన్ సమీపంలోని కొత్తపల్లిలో ఉన్న మిత్రుడిని కలిసేందుకు రైలుట్రాక్ దాటుతుండగా గుర్తు తెలియని రైలు ఢీకొంది. ఈ సంఘటనలో సాగర్ అక్కడికక్కడే మృతి చెందాడు. మంగళవారం ఉదయం ట్రాక్‌పై మృతదేహాన్ని చూసిన రైల్వేపోలీసులు అతడి కుటుంబసభ్యులకు సమాచారం అందించారు.

ఏటీఎం కార్డు మార్చి రూ.40వేలు డ్రా

- లబోదిబోమంటున్న బాధితుడు
- పోలీసులకు ఫిర్యాదు

హుజూరాబాద్: డబ్బులు డ్రా చేసుకునేందుకు ఏటీఎంకు వచ్చిన ఓ వ్యక్తి నుంచి కార్డును మార్చి రూ.40వేలు డ్రా చేసుకున్నాడో గుర్తు తెలియని వ్యక్తి. బాధితుడి కథనం ప్రకారం.. పట్టణానికి చెందిన చల్లూరి వీరస్వామి రిటైర్డ్ ఉద్యోగి. తన బ్యాంకుఖాతాలో ఉన్న డబ్బులను తీసుకునేందుకు వరంగల్‌రోడ్ లోగల ఎస్‌బీహెచ్ ఏటీఎంకు వెళ్లాడు. డబ్బులు తీసే విధానం తెలియకపోవడం.. అప్పటికే ఓ వ్యక్తి ఉండడంతో డబ్బులు తీసి ఇవ్వాలని కోరాడు. పిన్ నంబర్ చెప్పడంతో సదరు వ్యక్తి డబ్బులు తీస్తున్నట్లు నటించి.. రావడం లేదని చెప్పి.. కార్డు మార్చి ఇచ్చి అక్కడినుంచి వెళ్లిపోయాడు. గంట వ్యవధిలోనే వీరాస్వామి సెల్‌కు ఖాతా నుంచి రూ.40 వేలు డ్రా అయినట్లు మెసేజ్ వచ్చింది. లబోదిబోమంటూ బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.


బాధితుడు వీరస్వామి

కౌలురైతు ఉసురు తీసిన అప్పులు

కమాన్‌పూర్(మంథని): ఓ వైపు అప్పులు.. మరోవైపు ఆశించిన స్థాయిలో పంటలు లేకపోవడంతో ఆ రైతు తీవ్ర మనోవేధనకు గురయ్యాడు. అప్పులు చెల్లించేదారి కనిపించక.. వారికి ఏం చెప్పాలో తెలియక ఈనెల 22న క్రిమి సంహారక మందు తాగి ఆత్మహత్యకు యత్నించగా.. వారంరోజులపాటు మృత్యువుతో పోరాడి ఓడిపోయాడు. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం..


కనుకయ్య(ఫైల్)

- ఈనెల22న ఆత్మహత్యాయత్నం
- చికిత్స పొందుతూ మృతి
- కన్నీరుమున్నీరైన కుటుంబం

పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండలం కిష్టంపల్లెకు చెందిన కారుపాకల కనుకయ్య(50) ఐదేళ్లుగా అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి నుంచి ఐదెకరాల భూమిని కౌలుకు తీసుకుని పత్తి, వరి సాగుచేస్తున్నాడు. ఏటా అనుకున్న స్థాయిలో పంటలు పండకపోవడంతో పెట్టుబడి కూడా మీదపడుతున్నాయి. ఏటేటా సాగు చేస్తున్నా.. పంటల దిగుబడి మాత్రం అంతంతే. ఇలా.. ఇప్పటివరకు రూ.3 లక్షలు అప్పు చేశాడు. ఈ సారి కూడా పంటలు సాగుచేసినా.. ఆశాజనకంగా లేకపోవడం.. అప్పులు తీర్చేదారి కనిపించకపోవడంతో కొన్నిరోజులుగా మనోవేదనకు గురవుతున్నాడు. దీంతో ఈనెల 22న క్రిమిసంహారక మందుతాగాడు. కుటుంబసభ్యులు గమనించి కరీంనగర్‌లోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వారంపాటు చికిత్స అందించినా.. లాభం లేకుండాపోయింది. మృతుడికి భార్య స్వరూప, కుమారుడు మధు, కూతురు రజిత ఉన్నారు. స్వరూప ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నిండు ప్రాణాన్ని బలిగొన్న నిర్లక్ష్యం

- ఫోర్‌లేన్ లారీ ఢీకొని ఒకరి మృతి
- పరిహారం కోసం బంధువుల ఆందోళన


నారాయణ మృతదేహం

హుజూరాబాద్: ఫోర్‌లేన్ పనుల్లో నిర్లక్ష్యం.. లారీ డ్రైవర్ అజాగ్రత్తతో ఒకరి నిండు ప్రాణం గాలిలో కలిసింది. రోడ్డు దాటుతున్న ఓ వృద్ధుడిని లారీ ఢీకొనగా.. తీవ్రంగా గాయపడిన అతడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయాడు. ఈ సంఘటన హుజూరాబాద్ పట్టణంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. హుజూరాబాద్ నుంచి జమ్మికుంటకు ఫోర్‌లేన్ పనులు కొనసాగుతున్నాయి. మంగళవారం సైదాపూర్ మండలం ఎక్లాస్‌పూర్ గ్రామానికి చెందిన ఆకుబత్తిని నారాయణ (60) పరదాలకు అవసరమైన మెటీరియల్, మందులు కొనుక్కునేందుకు హుజూరాబాద్‌కు వచ్చి.. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వైపు వెళ్లేందుకు రోడ్డు దాటుతున్నాడు. అప్పుడే వచ్చిన కాంక్రీట్‌మిక్సర్ లారీ డ్రైవర్ వెనక్కి వస్తూ.. నారాయణను ఢీకొట్టింది. ఈ ఘటనలో నారాయణ కాలు పూర్తిగా తెగిపోయింది. స్థానికులు వెంటనే పట్టణంలోని ప్రభుత్వాసుపత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ మృతి చెందాడు.

పరిహారం కోసం ఆందోళన

ఫోర్‌లేన్ పనుల్లో ఎలాంటి సూచికలూ ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యంగా ప్రాణాలు బలిగొన్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుని పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ నారాయణ బంధువులు స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద రాస్తారోకో నిర్వహించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనస్థలానికి చేరుకుని న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో విరమించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుడి కుమారుడు రాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రమణమూర్తి తెలిపారు.

బాబోయ్.. భల్లూకాలు!

- గ్రామాల్లోకి చేరుతున్న ఎలుగుబంట్లు
- చల్లూరులో వినాయకుడి మండపం వద్ద హల్‌చల్
- ప్రాణాపాయం నుంచి బయటపడ్డ భక్తులు
- మంత్రి ఈటలకు ఫిర్యాదు చేసిన నాయకులు
- స్పెషల్ టీం ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశాలు



భయం..భయం..

వీణవంక(హుజూరాబాద్): వీణవంక మండల ప్రజలను భల్లూకాలు భయపెడుతున్నాయి. రాత్రీపగలు తేడాలేకుండా జనసంచారంలోకి వచ్చి ప్రజలకు ముచ్చెమటలు పట్టిస్తున్నాయి. అడవులు, గుట్టల్లో ఉండే ఎలుగుబంట్లు గ్రామాల్లోకి వస్తుండటంతో ఏ క్షణంలో ఏం జరుగుతుందోనని జనాలు బెంబేలెత్తుతున్నారు. మండలంలోని చల్లూరులో సోమవారం సాయంత్రం నాలుగు ఎలుగుబంట్లు బస్టాండ్ సమీపంలో ఉన్న వినాయకుడి మండపం వద్దకు చేరుకుని హల్‌చల్ చేశాయి. భక్తులు అప్రమత్తమై పరుగులు తీశారు. లేకుంటే తమపై దాడి చేసేవని గ్రామస్తులు పేర్కొన్నారు. కనపర్తిలో పట్టపగలే కూలీలను పరుగులు పెట్టించాయి. వారూ తృటిలో ప్రాణాలతో బయటపడ్డారు. ఇక మామిడాలపల్లి, చల్లూరు, కనపర్తి, వీణవంక, మల్లన్నపల్లి, కొండపాక, హిమ్మత్‌నగర్ గ్రామాలలో వీటి బెడద మరీ ఎక్కువగా ఉంది.

మంత్రి ఈటలకు విన్నపం

ఎలుగుబంట్లతో ప్రాణాపాయం ఉందని, చల్లూరుకు చెందిన మాజీ జెడ్పీటీసీ వాల బాలకిషన్‌రావు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ పెద్ది మల్లారెడ్డి మంగళవారం మంత్రి ఈటల రాజేందర్‌ను కరీంనగర్‌లో కలిసి విన్నవించారు. స్పందించిన ఆయన వెంటనే చర్యలు తీసుకోవాలని అటవీశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అవసరమైతే స్పెషల్ టీమ్‌ను ఏర్పాటు చేయాలని, గ్రామాల్లోకి ఎలుగుబంట్లు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఇదీ కారణం

మొన్నటివరకు మండలంలో గుట్టలు విస్తరించి ఉండేవి. అవికాస్త గ్రానైట్ మాఫియాతో క్రమంగా అంతరించిపోతున్నాయి. క్వారీలపేరుతో గుట్టలను ధ్వంసం చేస్తుండడం.. పగలురాత్రీ తేడాలేకుండా గుట్టలపై భారీగా పేలుళ్లకు పాల్పడుతుండడంతో వాటి శబ్దాలకు ఎలుగుబంట్లు సమీపంలోని గ్రామాలకు చేరుతున్నాయి. ఈ క్రమంలో పొలాలకు వెళ్లే రైతులపై మూకుమ్మడిగా దాడికి పాల్పడుతున్నాయి. కొన్నిసార్లు తాగునీటి కోసం జనావాసాల్లోకి వస్తున్నాయి.

ఎలుగుబంట్ల దాడిలో గాయపడిన వారు

2015లో మల్లన్నపల్లి గ్రామానికి చెందిన రైతు కాగిత మలయ్యపై ఇటీవల ఎలుగుబంటి దాడి చేయగా తీవ్రంగా గాయపడ్డాడు. ఈయనకు 25కుట్లు పడ్డాయి. 2014లో వీణవంకకు చెందిన కొల్పుల శ్రీనివాస్ తన పొలానికి నీరు పెట్టేందుకు వెళ్లగా ఎలుగు దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. స్థానికులు గమనించి అతడిని ఆసుపత్రికి తరలించారు. ఒంటిపై 120 కుట్లు పడ్డాయి. రూ.80వేల ఖర్చయ్యింది. ఇప్పటికీ గాయాలు మానలేదని బాదిత రైతు వాపోతున్నాడు. అదే ఏడాది మార్చిలో కనపర్తికి చెందిన సమ్మయ్యపై దాడి చేసి గాయర్చాయి. బ్రహ్మణపల్లికి చెందిన గాజుల అంకూస్ పొలం పనులకు వెళ్లగా రెండు ఎలుగుబంట్లు దాడి చేశాయి. తృటిలో ప్రాణాపాయం తప్పింది. ఏడాది క్రితం వీణవంకలో ఓ వ్యక్తి ఇంట్లోకి ఎలుగుబంటి చొరబడటంతో కుటుంబసభ్యులు పరుగులు తీశారు. మూడుగంటలపాటు హల్‌చేసింది. జనాలను ముచ్చెమటలు పట్టించింది.

ఇళ్లలోకి వస్తున్నాయి



ఎలుగుబంట్లు ఇళ్లలోకి వస్తున్నాయి. గుంపులుగుంపులుగా వస్తుండటంతో జనాలు భయబ్రాంతులకు గురవుతున్నారు. గతంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. మంగళవారం మూడు ఎలుగుబంట్లు వినాయకుడి మండపం వద్దకు వచ్చి ముప్పుతెప్పలు పెట్టాయి. ఇటీవల ముగ్గురు రైతులపై దాడికి యత్నించాయి. గుట్టలు కరిగిపోవడంతోనే ఇలా జరుగుతోంది.

– తాండ్ర శంకర్, ఎంపీటీసీ చల్లూరు

వాతావరణం

రానున్న 24 గంటల్లో గుజరాత్, కొంకణ్, ముంబైలల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయి. ఉత్తరాఖండ్, కేరళ, కర్ణాటక, ఒడిశా, తూర్పు రాజస్తాన్, ఈశాన్య రాష్ట్రాల్లో ఓ మోస్తరు వర్షపాతం నమోదవుతుంది. దక్షిణ తమిళనాడు, జమ్మూ కశ్మీర్ వాయవ్య ప్రాంతం మినహా దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో అక్కడక్కడ చెదురుమదురు వర్షాలు కురుస్తాయి.

గుంటూరు/కరీంనగర్ వాతావరణం

గరిష్టం కనిష్టం

32.2°/24.6° / 30.6°/24.8°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	35.4	27.0
కోల్‌కతా	32.8	25.6
బెంగళూరు	26.6	20.6
ముంబై	28.2	24.1
చెన్నై	33.8	25.7

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
కర్నూలు	33.7/24.3	రాజమండ్రి	30.9/25.5
ఒంగోలు	33.7/24.3	తాడేపల్లిగూడెం	30.9/25.5
అనంతపురం	33.6/24.7	వరంగల్	30.7/24.5
చిత్తూరు	33.5/25.4	కరీంనగర్	30.6/24.8
తిరుపతి	33.5/25.4	శ్రీకాకుళం	30.5/25.0
నెల్లూరు	33.4/25.0	విజయనగరం	30.5/25.0
కడప	33.2/25.0	ఆదిలాబాద్	30.1/22.1
విజయవాడ	33.0/24.5	విశాఖపట్నం	29.7/24.4
గుంటూరు	32.2/24.6	హైదరాబాద్	29.0/22.1
నల్లగొండ	31.6/23.6	రంగారెడ్డి	29.0/22.1
ఖమ్మం	31.6/21.0	నిజామాబాద్	28.9/23.9
కాకినాడ	31.1/25.0	మెదక్	28.8/21.2
ఏలూరు	30.9/25.5	మహబూబ్‌నగర్	28.7/22.1

బుల్లితెర www.sakshi.com

SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.08.30 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 స్క్రీన్‌ప్లే
మ.02.30 న్యూస్ ఫీచర్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.09.30 కథ
మ.12.00 నాయకుడు
మ.03.00 అమ్మాయి బాగుంది
సా.06.00 నీ స్నేహం
రా.09.00 ఆటాడిస్తా



మూవీస్ నౌ
ఉ.06.15 ఇన్‌టు ద స్టార్మ్
ఉ.08.00 మిస్టర్ నైస్ గై
ఉ.09.50 స్పిసిస్
మ.01.40 డై అనదర్ డే
రా.09.00 వాల్-ఈ




హెచ్‌బీవో
ఉ.07.43 ఎక్స్ ఎక్స్ ఎక్స్
ఉ.11.28 షావోలిన్ సాసర్
మ.03.10 సూసైడ్ స్క్వాడ్
సా.05.15 ద హ్యాంగోవర్-3
రా.09.00 మంకీ ట్రబుల్



సోనీ పిక్స్
ఉ.06.00 స్పైడర్ మ్యాన్
ఉ.08.24 మెన్ ఇన్ బ్లాక్ 3
ఉ.10.35 ద మమ్మీ రిటర్న్స్
సా.05.56 వార్‌క్రాఫ్ట్
రా.11.00 వోల్ఫ్ టోటెమ్



మా మూవీస్
ఉ.07.00 నా బంగారు తల్లి
ఉ.09.00 ఒకటో నంబర్ కుర్రోడు
మ.12.00 రాజేశ్వరి కల్యాణం
మ.03.00 రౌద్రం
సా.05.00 విల్లా



జీ యాక్షన్
ఉ.07.07 స్టైల్
ఉ.11.08 ఇన్సాఫ్
మ.02.04 శివమ్
రా.08.00 ప్లాట్‌ఫామ్
రా.11.05 ఇన్సానియత్

తిరుమల సమాచారం

తిరుమలలో మంగళవారం భక్తుల రద్దీ తగ్గింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 8 కంపార్టుమెంట్లు నిండాయి.

గదుల వివరాలు:

ఉచిత గదులు	–	3 ఖాళీ ఉన్నాయి
రూ.50 గదులు	–	7 ఖాళీ ఉన్నాయి
రూ.100 గదులు	–	25 ఖాళీ ఉన్నాయి
రూ.500 గదులు	–	10 ఖాళీ ఉన్నాయి

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ	–	250 ఖాళీ ఉన్నాయి
వసంతోత్సవం	–	200ఖాళీ ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం	–	230 ఖాళీ ఉన్నాయి

బుధవారం ప్రత్యేక సేవ : సహస్రకలశాభిషేకం



వేములవాడ ఆలయ సమాచారం

వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి సన్నిధిలో మంగళ వారం భక్తుల రద్దీ అంతంత మాత్రంగా సాగింది. సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం మేరకు...

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	07	1,000
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	50	750
నందీశ్వర సాధారణ	48	350
రాజేశ్వరపురం ఏసీ	04	750
రాజేశ్వరపురం సాధారాణ	11	350
లక్ష్మీగణపతి	58	250
పార్వతీపురం	59	200
శివపురం	57	150
శంకరపురం	61	50

ఆర్జిత సేవలు, లడ్డూ భోగం అందుబాటులో ఉన్నాయి.
వేములవాడ



చికెన్ ధరలు

లైవ్ కోడి	:	80	బోన్‌లెస్	:	350
చికెన్	:	130	మటన్ కిలో	:	500
స్కిన్‌లెస్	:	160			- కరీంనగర్



కలుపు మొక్కలే ఆవాసాలు

Padi-Panta

- పొంచి ఉన్న పాముపొడ తెగులు
- రైతులు అప్రమత్తంగా ఉండాలి
- వీణవంక ఏఈవో శివరాం

వీణవంక(హుజూరాబాద్): ఖరీఫ్‌సీజన్‌లో వరిపైరును నష్టపరిచే సమస్యాత్మక తెగుళ్లలో పాముపొడ ఒకటి. ప్రస్తుతం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో వాతావరణం చల్లబడుతోంది. వారం రోజుల నుంచి చిరుజల్లులు కురుస్తున్నాయి. ఈ సమయంలో దీని ఉధృతి ఎక్కువగా ఉంటుంది. ఈ తెగులు అన్ని ప్రాంతాల్లోనూ, అన్ని రకాల వంగడాల పైన కన్పిస్తుంది. ప్రధానంగా పైరు పిలుకలు తొడిగే దశనుంచే నష్టాన్ని కలిగిస్తాయి. రైతులు సకాలంలో తగిన యజమాన్య చర్యలు చేపడితే ఈ తెగులు బారి నుంచి పంటను కాపాడుకోవచ్చునని వీణవంక ఏఈవో శివరాం సూచిస్తున్నారు.

తెగులు ఎందుకు సోకుతుంది..?

నాట్లు దగ్గర దగ్గరగా వేసిన కారణంగా మొక్కల సాంద్రత ఎక్కువగా ఉన్నప్పుడు, పైరు బాగా ఎదిగినప్పుడు, వర్షాలు ఎక్కువగా కురిసి పైరు నేలపై ఒరిగినప్పుడు, వర్షపు జల్లులతో పైరు తడిసినప్పుడు, పాముపొడ తెగులు వ్యాప్తి చెందుతుంది. వాతావరణంలో అధిక తేమ(96– 100) శాతం ఉన్నపుడు తెగులు కారక శిలీంధ్రం అధికంగా వృద్ధి చెందుతుంది. పొలంలో నీరు ఎక్కవ కాలం నిల్వ ఉన్నప్పుడు తెగులు ఆరోగ్యవంతమైన మొక్కలకు వ్యాప్తి చెందుతాయి. అంతేగాక నత్రజని ఎరువు మోతాదు కంటే ఎక్కవగా మొక్కలు త్వరగా తెగులుకు లొంగుతాయి.

ఇలా వ్యాపిస్తుంది

ఈ తెగులు కారక శిలీంధ్రం వరి మొక్కలను ఆశించి గుండ్రని గోధుమరంగు బీజాల్ని ఉత్పత్తి చేస్తుంది. ఈ బీజాలు ఆకుల నుంచి రాలిపోయి పొలంలో నీటిలో తేలుతూ మొక్కల్ని చేరి తెగులు వ్యాపింపజేస్తాయి. తెగులు సోకిన పొలంలోని మట్టిని వేరే ప్రాంతాలోకి తరలించినప్పుడు కూడా శిలీంధ్ర బీజాలు వ్యాప్తి చెందుతాయి. ఇవి సుమారు 90 రకాల కలుపు మొక్కల్ని ఆశ్రయిస్తాయి. పంటపొలంలో వృద్ధి చెందుతూ పంట లేని సమయంలో నిద్రావస్థలో ఉండి, నాట్లు వేసిన తర్వాత పైరుపై దాడి చేస్తాయి.

తెగులు సోకితే..

పాముపొడ తెగులు కారణంగా వరి పైరుకు 40శాతం 70శాతం వరకు నష్టం వాటిల్లుతుంది. తెగులు సోకితే ముందుగా కాండం మొదళ్ల పైన బూడిద రంగులో నీటి మచ్చలు ఏర్పడి క్రమేపి పెద్దవై ఒకదానితో ఒకటి కలిసిపోతాయి. ఈ మచ్చల అంచులు ముదురు గోధుమ రంగులోనూ, మద్యభాగంలో బూడిద రంగులోను ఉండి పాముపొడను పోలి ఉంటాయి. తెగులు తీవ్రత ఎక్కవైతే మొక్కలు పూర్తిగా ఎండిపోతాయి. గింజలకు కూడా ఈ తెగులు పోకి పంట దిగుబడి తగ్గుతుంది.

నివారణ చర్యలు..

పంట వేసినప్పటి నుంచే యాజమాన్య, సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. పొలంలోను, గట్ల మీద కలుపు మొక్కలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పైరులో తెగులు లక్షణాలు కనిపించినచో వెంటనే నత్రజని ఎరువు వాడకాన్ని నిలిపివేయాలి. తెగులు ఉధృతి ఎక్కవగా ఉంటే నీటి నిల్వ తగ్గించి, రసాయ మందులు పిచికారీ చేయాలి. ఎకరానికి 200లీటర్ల నీటిలో 400మి,లీ హెక్సాకొనజోల్ మందును పిచికారీ చేయాలి. అవసరాన్ని బట్టి మందును మారుస్తూ 15రోజుల తర్వాత మరోసారి పిచికారీ చేసుకోవచ్చు.



శివరాం, ఏఈవో



పొడ తెగులు సోకిన వరిపైరు

భవిష్యం

మేషం: ముఖ్యమైన కార్యక్రమాలు ముందుకు సాగవు. ధనవ్యయం. ముఖ్య నిర్ణయాలలో మార్పులు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నిరుత్సాహవంతంగా ఉంటాయి.

వృషభం: పరిస్థితులు అనుకూలిస్తాయి. సంఘంలో గౌరవం. ఆధ్యాత్మిక చింతన. వ్యవహారాలలో విజయం. వ్యాపారాలు ఊపందుకుంటాయి. ఉద్యోగులకు ఉన్నతహోదాలు.



మిథునం: కొత్త వ్యక్తుల పరిచయం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. పాత సంఘటనలు గుర్తుకు తెచ్చుకుంటారు. విద్యావకాశాలు. వృత్తి, వ్యాపారాలలో కొత్త ఆశలు.

కర్కాటకం: ఎంత శ్రమ పడ్డా ఫలితం కనిపించదు. భూవివాదాలు. ఆలోచనలు నిలకడగా ఉండవు. ఆధ్యాత్మిక చింతన. అనారోగ్య సూచనలు. వ్యాపార, ఉద్యోగాలలో గందరగోళ పరిస్థితి.

సింహం: పనుల్లో జాప్యం. ఆర్థిక ఇబ్బందులు. దూరప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. బంధువర్గంతో అకారణ వైరం. వ్యాపార, ఉద్యోగాలలో చిక్కులు.

కన్య: అనుకున్న పనులు విజయవంతంగా సాగుతాయి. ఆర్థిక ప్రగతి. వస్తులాభాలు. చిన్ననాటి స్నేహితుల కలయిక. విందువినోదాలు. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

తుల: కొత్త రుణాలు చేస్తారు. ఆలోచనలు నిలకడగా ఉండవు. బంధుమిత్రులతో విభేదాలు. ఆరోగ్యభంగం. వ్యాపారాలు నిరాశ కలిగిస్తాయి. ఉద్యోగులకు అదనపు పనిభారం.

వృశ్చికం: కుటుంబంలో శుభకార్యాలు. రాబడి ఆశాజనకంగా ఉంటుంది. సన్నిహితులతో ఉత్సాహంగా గడుపుతారు. కొన్ని వివాదాల నుంచి బయటపడతారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూలత.

ధనుస్సు: ఆదాయం అంతగా కనిపించదు. ఆస్తి వివాదాలు. ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్యం. వ్యాపార విస్తరణ యత్నాలు మందగిస్తాయి. ఉద్యోగులకు శ్రమాధిక్యం.

మకరం: నూతన కార్యక్రమాలకు శ్రీకారం. శుభవార్తలు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. ఆహ్వానాలు అందుతాయి. ముఖ్య నిర్ణయాలు. వృత్తి, వ్యాపారాలలో పురోగతి.

కుంభం: చిన్ననాటి సంఘటనలు గుర్తుకు వస్తాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. పాత బాకీలు వసూలవుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలు సంతృప్తినిస్తాయి.

మీనం: రుణాలు చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. ఆరోగ్య, కుటుంబసమస్యలు. వ్యయప్రయాసలు. మిత్రుల నుంచి ఒత్తిడులు. వృత్తి, వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి.

– సింహంభట్ల సుబ్బారావు



హలో సాక్షి..
పెద్దపల్లి : 90102 77735
పెద్దపల్లి టౌన్ : 9494494498
పెద్దపల్లి అర్బన్ : 9393746070
పెద్దపల్లి రూరల్ : 97053 46653
సుల్తానాబాద్ : 9949627020
గర్రెపల్లి : 9494722433
కాల్వశ్రీరాంపూర్ : 97053 46655
ఎలిగేడు : 97053 46657
జూలపల్లి : 94419 25698
ఓదెల : 9963 557644
ధర్మారం : 9705346606



కాల్వశ్రీరాంపూర్ మండలం కూనారం బైపాస్ రోడ్డు గుంతలు పడి బురదమయమైంది. అనునిత్యం ఎంతో మంది ఈ రహదారి వెంట వెళ్తారు. వాహనాలు జారిపడుతూ ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డు మరమ్మతు చేసి తారు వేయాలి.
పంపిన వారు: గీట్ల సుధాకర్, కూనారం

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9010277735

ఈ పట్టణానికి ఏమైంది?

- గతుకుల రోడ్లు
- చినుకుపడితే చిత్తడి
- ఇబ్బంది పడుతున్న జనం
- కన్నెత్తి చూడని అధికారులు, ప్రజాప్రతినిధులు



చెత్తాచెదారంతో నిండిపోయిన మార్కెట్



కాలేజీకి వెళ్లే దారి

పెద్దపల్లిటౌన్: పెద్దపల్లి పట్టణం నగర పంచాయతీ నుంచి గ్రేడ్–3 మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ అయి ఒక పక్క ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నా.. మరో పక్క పట్టణంలోని పలు వీధులు, ప్రధాన రహదారులు బురదమయమై దుర్గంధాన్ని వెదజల్లుతున్నాయి. కూరగాయల మార్కెట్ అపరిశుభ్రతకు నిలయంగా మారింది. దోమలు, ఈగలు వ్యాప్తి చెందుతున్నాయి. పాఠశాలల ఎదుట ఉన్న రహదారులన్నీ బురదమయమవుతున్నాయి. అయ్యప్ప గుడి చౌరస్తాలోని తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట మ్యాన్‌హోల్ తెరచుకొని ప్రమాదకరంగా మారింది. ఆ పక్కనే గుంతలో ఎర్రమట్టిని పోయడంతో చిన్నపాటి వర్షానికే రోడ్డంతా బురదమయమై కుంటను తలపిస్తోంది. పోలీస్‌స్టేషన్ వెనకాల సాక్షాత్తు నగర పంచాయతీ చైర్మన్ ప్రాతినిధ్యం వహిస్తున్న వార్డులోని సాగర్‌రోడ్‌లో మొత్తం గుంతలతో నీరు నిలిచి బురదమయమై రోడ్డుకు ఇరువైపులా ఉన్న కాలనీవాసులు ఆ రహదారిపై ప్రయాణించే వాహనదారులు నరకం చూస్తున్నారు. మసీదు నుంచి ధర్మారం వెళ్లే రహదారి ఇరుకుగా ఉందని ఆగమేఘాల మీద రోడ్డు విస్తరణ పేరుతో కూల్చివేసి అభివృద్ధి చేయకుండా వదిలేశారు. రోడ్డుపై మట్టి నిండి పూర్తిగా బురదమయమై రాకపోకలకు ఇబ్బందిగా మారింది. రాజీవ్‌రహదారిని ఆనుకొని ప్రభుత్వ ఆస్పత్రి నుంచి జూనియర్ కాలేజీకి వెళ్లేదారిలో పెద్ద గుంత ఏర్పడి ఆస్పత్రికి వచ్చే, కళాశాలకు వెళ్లే వారికి అవస్థలు తప్పడంలేదు. మరో నాలుగు రోజుల్లో వినాయక నిమజ్జనం ఉంది. గణనాథుల ఊరేగింపు ఎలా అని భక్తులు ఆవేదన చెందుతున్నారు. పట్టణాన్ని సుందరీకరిస్తామని జిల్లా కేంద్రం ఏర్పాటైనప్పటి నుంచి హామీలు గుప్పిస్తున్న అధికారులు, నేతలు ఆచరణలో మాత్రం శ్రద్ధ చూపడం లేదన్న ఆరోపణలున్నాయి. ఎల్లమ్మ చెరువును సుందరీకరించి మినీ ట్యాంక్ బండ్‌గా చేస్తామని ఎంపీ, ఎమ్మెల్యేలు ఇచ్చిన మాటలు నీటి మూటలయ్యాయని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు.



“పట్టణ అభివృద్ధి కోసం ప్రతిపాదనలు పంపించాం. పలు వీధుల్లో రోడ్ల విస్తరణ, డ్రైయినేజీలు, ప్రధాన కూడళ్లలో సుందరీకరణ తదితర పనులు కొనసాగుతున్నాయి. మిషన్ భగీరథ పనుల కారణంగా రహదారుల నిర్మాణం కొంత వరకు నిలిచిపోయింది. పైప్‌లైన్ పూర్తయిన తర్వాత పనులు తిరిగి కొనసాగించేందుకు చర్యలు తీసుకుంటాం. – సత్యనారాయణ, కమిషనర్

న్యూస్ బాక్స్

త్రీఆర్స్‌పై ముగిసిన సమావేశాలు

ఎలిగేడు: మండల విద్యావనరుల కేంద్రంలో రెండు రోజులుగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు త్రీఆర్స్‌పై జరుగుతున్న సమీక్షా సమావేశాలు మంగళవారంతో ముగిశాయి. ఈసందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల విద్యాభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు, సలహాలు, సూచనలపై సుదీర్ఘంగా చర్చించారు. కార్యక్రమంలో ఎంఈవో కవిత, సీఆర్పీలు లక్ష్మీనారాయణ, యూసుఫ్, శ్వేత, ఐఈఆర్టీ టీచర్ సంతోశ్, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వ్యర్థపు నీటిని కాల్వలోకి వదిలితే చర్యలు

ఎలిగేడు: రైస్‌మిల్లర్లు వ్యర్థపు నీటిని ఎస్సారెస్పీ కాల్వలోకి వదిలితే చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ ఆర్.సురేశ్ అన్నారు. మండలంలోని ర్యాకల్ దేవుపల్లి శివారులోని రైస్‌మిల్లులను మంగళవారం పరిశీలించారు. రైస్‌మిలర్లు వ్యర్థపు నీటిని ఎస్సారెస్పీ ఉపకాల్వలోకి వదిలిపెట్టడంతో ఆ నీరు పంటపొలాలకు చేరుతోందని సుల్తానాబాద్, నారాయణపూర్ గ్రామాల రైతులు ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈమేరకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తహసీల్దార్ సురేశ్ రైస్‌మిల్లులను తనిఖీ చేశారు. ఆయన వెంట ఆర్ఐ అమ్జద్, నారాయణపూర్ రైతులు ఉన్నారు.

వాహనాల తనిఖీ

ఓదెల: పొత్కపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని గుంపులలో ఎస్సై ఓంకార్ ఆధ్వర్యంలో మంగళవారం వాహనాలను తనిఖీ చేశారు. జమ్మికుంట నుంచి కాల్వశ్రీరాంపూర్, సుల్తానాబాద్ ఇరువైపులకు వెళ్లే వాహనాలను తనిఖీచేశారు. ఎలాంటి అనుమతిలేకుండా నడుపుతున్న పలువాహనాలకు జరిమానా విధించారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు వివరించారు.

పాలకవర్గ ప్రమాణ స్వీకారం వాయిదా

జూలపల్లి: జూలపల్లి మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారం సెప్టెంబర్ 4కు వాయిదా పడినట్లు నూతన చైర్మన్ పాటకుల అనిల్ తెలిపారు.

లక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడాపోటీలు

ఎలిగేడు: అంతర్జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని ర్యాకల్‌దేవుపల్లి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు లక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం క్రీడాపోటీలు నిర్వహించారు. ఫౌండేషన్ అధ్యక్షుడు మడ్లపల్లి రాము మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే క్రీడలు అలవర్చుకుని ధ్యాన్‌చంద్, సానిమామీర్జా, సైనా నెహ్వాల్, పీటీ ఉషాలను ఆదర్శంగా తీసుకుని అంతర్జాతీయ స్థాయిలో ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం క్యారమ్, చెస్ పోటీల్లో గెలుపొందిన ప్రథమ, ద్వితీయ విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ నరేశ్, వెంకటేశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



క్యారమ్ ఆడుతున్న విద్యార్థులు

ఉద్యోగ భద్రత కల్పించండి

పెద్దపల్లిరూరల్: వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న సాక్షరభారత్ కేంద్రాలలో గ్రామ, మండల కోఆర్డినేటర్లుగా పనిచేస్తున్న తమకు ఉద్యోగ భద్రతను కల్పించడంతోపాటు వేతనాలను పెంచాలని పెద్దపల్లి మండల కోఆర్డినేటర్ చేగొండ రవికుమార్ కోరారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద మంగళవారం గ్రామస్థాయి కోఆరినేటర్లతో కలిసి నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం కార్యాలయంలో ఎంపీడీవోకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో నాయకులు వీరన్న, అరుణ, రజిత, కవిత, సరిత, లక్ష్మి, సంధ్యారాణి, విజయనిర్మల, శ్యామలత, మనోజ, జ్యోతి, వెంకటలక్ష్మిలున్నారు.

జూలపల్లిలో..

జూలపల్లి: సాక్షరభారత్ కోఆర్డినేటర్లు నల్లబ్యాడ్జీలు ధరించి ఎంపీడీవో కార్యాలయం వద్ద మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ మారం వెంకటరమణ, కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.



వినతిపత్రం ఇస్తున్న సాక్షరభారత్ కోఆర్డినేటర్లు

కాల్వశ్రీరాంపూర్‌లో..

కాల్వశ్రీరాంపూర్: సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సాక్షరభారత్ కోఆర్డినేటర్లు ఎంపీడీవో సురేశ్, ఎంపీపీ సారయ్యగౌడ్‌కు వినతిపత్రం ఇచ్చారు. కోఆర్డినేటర్ల సంఘం మండల అధ్యక్షుడు కాసర్ల సాగర్ రెడ్డి, ఎంసీవో శశికళ, వీసీవోలు సదానందం, లక్ష్మీనారాయణ, శ్రీలత, మల్లేశ్, రాణి, హేమ, కమల, స్వాతి పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

లోలెవల్ కాజ్‌వే నిర్మించండి



పెద్దపల్లి మండలం రాఘవాపూర్‌లోని లోలెవల్ కాజ్‌వే శిథిలావస్థకు చేరింది. ప్రమాదకరంగా మారిన కాజ్‌వే నిర్మాణపు పనులను వెంటనే చేపట్టాలి. నిత్యం వందలాది మంది తమ అవసరాల నిమిత్తం ఈ మార్గం గుండా ప్రయాణించడం ఇబ్బందిగా మారింది. పాలకులు, అధికారులు చొరవ చూపి పనులు ప్రారంభించాలి.

– సాధిక్‌అలీ, రాఘవాపూర్

ఎక్స్‌ప్రెస్ బస్సు నడపాలి



కరీంనగర్–2 డిపో, గోదావరిఖని బస్సులను సుల్తానాబాద్ నుంచి కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రం వరకు ఎక్స్‌ప్రెస్ బస్సులు నడపాలి. సుల్తానాబాద్, ఓదెల, కాల్వశ్రీరాంపూర్ మండలాల ప్రజలకు సౌకర్యంగా ఉంటుంది.

– అడ్డగుంట హరీశ్‌గౌడ్, రేగడిమద్దికుంట

కాకతీయ కాలువకు నీటి విడుదల



బాల్కొండ: శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నుంచి కాకతీయ కాలువ ద్వారా ప్రాజెక్ట్ అధికారులు వెయ్యి క్యూసెక్కుల నీటిని మంగళవారం రాత్రి విడుదల చేశారు. జగిత్యాల్, కరీంనగర్ జిల్లాలో గణేశ్ నిమజ్జనోత్సవాల కోసం నీరు విడుదల చేయాలని ప్రభుత్వం ఆదేశాలను జారీ చేయడంతో నీటి విడుదల చేపట్టినట్లు ప్రాజెక్ట్ అధికారులు తెలిపారు.

పెరుగుతున్న ఎస్సారెస్పీ నీటి మట్టం ..

ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు వచ్చి చేరుతుండటంతో ప్రాజెక్ట్ నీటి మట్టం క్రమంగా పెరుగుతుంది. ప్రాజెక్ట్‌లోకి ఎగువ ప్రాంతాల నుంచి ఉదయం 24 వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరింది. క్రమంగా తగ్గుతు సాయంత్రానికి 18 వేలకు చేరుకుంది. ప్రాజెక్ట్ పూర్తి నీటి మట్టం 1091 (90 టీఎంసీలు) అడుగులు కాగా మంగళవారం సాయంత్రానికి 1070.50(29.93 టీఎంసీలు) అడుగులు ఉంది.

న్యాయవాదుల నిరసన

గోదావరిఖనిటౌన్(రామగుండం): 2012కు ముందు నమోదైన కేసులు వెంటనే పరిష్కరించాలని హైకోర్టు ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించుకోవాలని న్యాయవాదులు కోరారు. తెలంగాణ బార్ కౌన్సిల్ ఆదేశాల మేరకు మంగళవారం కోర్టు ఎదుట నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తంచేశారు. అనంతరం వచ్చేనెల 10న హైదరాబాద్‌లో నిర్వహించనున్న జాతీయ సదస్సు పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో 'ఖని' బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సంజయ్‌కుమార్, ఉపాధ్యక్షుడు శ్రీపతి కుమార్, సభ్యులు పాల్గొన్నారు.

సుల్తానాబాద్: స్థానిక మున్సిఫ్ కోర్టు న్యాయవాదులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు పబ్బతి లక్ష్మీకాంతరెడ్డి, దివాకర్‌రావు, న్యాయవాదులు సర్వోత్తమ్‌రెడ్డి, జోగుల రమేశ్, తిరుపతిరెడ్డి, భూమయ్య, రవికిరణ్‌గౌడ్, సంధ్యారాణి, అంజయ్య పాల్గొన్నారు.

ప్రతి ఎకరాకూ సాగునీరందిస్తాం

ఐడీసీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి



మొక్క నాటుతున్న ఈద శంకర్‌రెడ్డి

కాల్వశ్రీరాంపూర్(పెద్దపల్లి): ప్రతి ఎకరాకు సాగునీరందించడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని ఐడీసీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి అన్నారు. పెద్దంపేట, రాయపేట, లక్ష్మీపురం గ్రామాల్లో రిజర్వాయర్ నిర్మాణం చేసే స్థలాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. కాల్వశ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామం వద్ద హుస్సేన్‌మియా వాగు నీటిని ఎత్తి పోతల ద్వారా పెద్దంపేట గ్రామ పంచాయతీ పరిధిలోని రాయపేట లక్ష్మీపురం బోడ గుట్ట పెద్దగుట్టల మధ్య రిజర్వాయర్ ఏర్పాటుచేసి నీటిని నిలువ చేసి ఈప్రాంత రైతాంగానికి సాగు నీరు అందిస్తామని తెలిపారు.

రైతులకు శిక్షణ కేంద్రం, గెస్ట్‌హౌస్ ఏర్పాటు..

రైతుల కోసం లక్ష్మీపురం, పెద్దగుట్టపై శిక్షణ కేంద్రంతోపాటు, గెస్ట్‌హౌస్ నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు. గుట్టపై ఉన్న సుమారు 30 ఎకరాల్లో మొక్కల పెంపకంతోపాటు రైతు భవన్ ఏర్పాటు చేస్తే రైతులకు కావాల్సిన వ్యవసాయ శిక్షణ, సమావేశాలకు అనుకూలంగా ఉంటుందన్నారు. పర్యాటక ప్రాంతంగా కూడా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. మామిడి, కొబ్బరి, తాటి, కర్జూర మొక్కలు వరుసల్లో నాటి పెంచాలని ఎంపీడీవో సురేశ్, ఎంపీపీ సారయ్యగౌడ్‌కు సూచించారు.

అందరూ మొక్కలు నాటాలి..

హరిత తెలంగాణ కోసం అందరూ మొక్కలు నాటాలని ఈద శంకర్‌రెడ్డి కోరారు. బోడగుట్ట, పెద్దగుట్ట, రాయపేట ప్రాథమిక పాఠశాలల్లో హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. బిడ్డలను సంరక్షించినట్లే మొక్కలను కాపాడాలన్నారు. ఎండ కాలంలో నీళ్లు పోసేందుకు ట్యాంకర్ వచ్చేలా రోడ్డు నిర్మాణం చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఐడీసీ డీఈ మహేందర్, తహసీల్దార్ రామ్మోహన్, వైస్ ఎంపీపీ మల్లారెడ్డి, సర్పంచులు స్వామి, సతీశ్, నాయకులు మనోహర్‌రావు, రాంచంద్రం, గోపాల్‌రెడ్డి, ఆరెల్లి రమేశ్, బండ మల్లారెడ్డి, రాజకొమురయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లేశ్, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

అధ్యాపకుల బోధన విద్యార్థులు రాణించేలా ఉండాలి

- టీఎస్‌సీహెచ్‌ఈ వైస్ చైర్మన్ ప్రొఫెసర్ వెంకటరమణ



వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న ప్రొఫెసర్ వెంకటరమణ

శాతవాహనయూనివర్సిటీ: విద్యార్థులకు మేనేజ్‌మెంట్ రంగానికి సంబంధించిన అంశాలు బోధించడానికి మేనేజ్‌మెంట్ ఎడ్యుకేషన్ చాలా ముఖ్యమని, అధ్యాపకుల తరగతుల్లో విద్యార్థులు సంబంధిత రంగాల్లో రాణించేలా బోధించాలని తెలంగాణ స్టేట్ హైయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ వైస్ చైర్మన్ ప్రొఫెసర్ వి.వెంకటరమణ అన్నారు. శాతవాహన యూనివర్సిటీలో 'మేనేజ్‌మెంట్ ఎడ్యుకేషన్–ఎమర్జింగ్ ఇష్యూస్ అండ్ చాలెంజెస్' అనే అంశంపై మంగళవారం ఒకరోజు వర్క్‌షాప్ జరిగింది. ముఖ్య అతిథిగా వెంకటరమణ హాజరై మాట్లాడారు. అధ్యాపకులకు ఇలాంటి వర్క్‌షాప్‌లు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. ప్రస్తుతం మేనేజ్‌మెంట్ విభాగంలో ఉన్న మెలకువలను ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చని అన్నారు. తద్వారా విద్యార్థులకు నూతన అంశాలు, వివిధరంగాల్లో మార్పులను బోధించవచ్చని తెలిపారు. శాతవాహన యూనివర్సిటీలో ఇలాంటి కార్యక్రమాలు ఇంకా ఎన్నో జరగాలని, మొదటిసారిగా యూనివర్సిటీకి వచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఎం.కోమల్‌రెడ్డి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో మరో అతిథి ప్రొఫెసర్ భవానీప్రసాద్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ టి.భరత్, వర్క్‌షాప్ కోఆర్డినేటర్ మనోహర్, శ్రీరంగ ప్రసాద్, సూరేపల్లి సుజాత, జాఫర్‌జరి, కృష్ణ కుమార్, మనోజ్‌కుమార్, విజయ్, అనూష, తిరుపతి పాల్గొన్నారు.

కోటేశ్‌కు పూలే ఫెలోషిప్ అవార్డు



అవార్డు అందుకుంటున్న కోటేశ్

కరీంనగర్‌సిటీ: కరీంనగర్ జిల్లాకు చెందిన గడప కోటేశ్‌ను మహాత్మ జ్యోతిబాపూలే ఫెలోషిప్ నేషనల్ అవార్డు వరించింది. రాష్ట్ర ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ కరీంనగర్‌లో ఆ అవార్డును మంగళవారం ప్రదానం చేశారు. సర్టిఫికెట్, మెడల్ అందించి సత్కరించారు. కోటేశ్ కొన్నేళ్లుగా బీసీలు, గంగపుత్రుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ తెలంగాణ పూలే బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఉన్నారు. కార్యక్రమంలో గంగపుత్ర సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోసం అంజయ్య, నగర అధ్యక్షుడు పెద్దపెల్లి దేవేందర్, కార్యదర్శి నాగుల రామానుజం, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు మారం జగదీశ్వర్, జ్యోతిబాపూలే బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు కడారి ఐలయ్య, దయ్యాల అశోక్, పలుమారు మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

పెరుగుతున్న గోదారి



పుష్కరఘాట్లను తాకుతున్న గోదావరి ప్రవాహం

ధర్మపురి: ధర్మపురిలో గోదావరి నీటిమట్టం పెరిగింది. దీంతో పుష్కరఘాట్లు జలకళ సంతరించుకున్నాయి. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీవర్షాలతో ధర్మపురి, రాయపట్నం బ్రిడ్జి వద్ద నీటి మట్టం ప్రమాదస్థాయికి చేరింది. మంగళవారం సాయంత్రం పెరిగిన నీటి ప్రవాహంతో పుష్కర ఘాట్ల వరకు చేరుకుంది. రాయపట్నం పాత వంతెన నీటిలో పూర్తిగా మునిగిపోయింది.

పాత పింఛన్ కొనసాగించాలి

- టీఎన్జీవో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మారం జగదీశ్వర్



జగిత్యాలరూరల్: కొత్త పింఛన్ విధానాన్ని రద్దుచేసి పాత పింఛన్ కొనసాగించాలని టీఎన్జీవో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మారం జగదీశ్వర్ డిమాండ్‌చేశారు. జిల్లా కేంద్రంలోని టీఎన్జీవోల సంఘ భవనంలో పాతపింఛన్ విధానం కొనసాగింపునకు ఆందోళన కార్యక్రమ పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బుధవారం జిల్లా కేంద్రంలో ఆర్డీవో కార్యాలయం నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు మోటార్ సైకిల్ ర్యాలీ చేపడుతున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 1న నల్లబ్యాడ్జీలు ధరించి జిల్లా, డివిజన్, మండలాల కార్యాలయాల ఎదుట నిరసన తెలుపుతూ ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. టీఎన్జీవో జిల్లా కన్వీనర్ సుద్దాల రాజయ్యగౌడ్, కోకన్వీనర్ బోగ శశిధర్, నాయకులు హరిఅశోక్‌కుమార్, లక్ష్మణ్‌రావు, ప్రభాకర్‌రెడ్డి, విజేందర్, విశ్వనాథ్, వెంకట్‌రెడ్డి, కమలాకర్ పాల్గొన్నారు.

ప్రాజెక్టు దర్శిని



కిన్నెరసాని వచ్చిందమ్మా..

పారిశ్రామిక, వ్యవసాయ అవసరాలు తీరుస్తున్న ప్రాజెక్టు

భద్రాద్రి కొత్తగూడెం నుంచి తూమాటి భద్రారెడ్డి :

గోదావరి పరీవాహక ప్రాంతం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న కిన్నెరసాని, తాలిపేరు జలాశయాలు సాగునీటి అవసరాలనే కాకుండా పారిశ్రామిక అవసరాలనూ తీరుస్తున్నాయి. గోదావరి దిగువ భాగంలో పాల్వంచ మండలంలో కిన్నెరసాని ప్రాజెక్టు, ఎగువన ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి సరిహద్దు చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టులు ఈ ప్రాంత అభివృద్ధిలో భాగం పంచుకుంటున్నాయి. అటవీప్రాంతానికి సమీపంలో ఉన్న ఇవి ఎప్పుడూ నిండుగా ఉంటాయి.

పారిశ్రామిక అవసరాల్లో కీలకపాత్ర..

1961లో నిర్మాణం ప్రారంభమైన కిన్నెరసాని 1972లో పూర్తయింది. నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో నిర్మితమైన ఈ ప్రాజెక్టు మొదట్లో కేటీపీఎస్, స్పాంజ్ ఐరన్ పరిశ్రమలకు నీటిని అందించేది. 2009లో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పాల్వంచ, బూర్గంపాడు మండలాల్లోని 10వేల ఎకరాలకు సాగు నీరందించడం ప్రారంభించారు. అదేవిధంగా కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీలకు తాగునీరు అందుతోంది. కిన్నెరసాని సామర్థ్యం 8.4 టీఎంసీలు. ఇందులో 6.95 టీఎంసీల (26.34 క్యూసెక్కులు) నీటిని వినియోగిస్తున్నారు. మిగిలిన 1.45 టీఎంసీలు డెడ్‌స్టోరేజ్‌గా 365 అడుగుల వరకు ఉంటుంది.

కిన్నెరసాని నుంచి నీటి కేటాయింపులు

కొత్తగూడెం మున్సిపాలిటీకి	0.473 టీఎంసీలు
(కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్) కేటీపీఎస్‌కు	2.712 టీఎంసీలు
పాల్వంచ మున్సిపాలిటీకి	0.200 టీఎంసీలు
నవభారత్ వెంచర్స్ లిమిటెడ్‌కు	0.126 టీఎంసీలు

“ ఇవే కాకుండా నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్‌ఎండీసీ)కు : 0.031 టీఎంసీలు, పాల్వంచ, బూర్గంపాడు మండలాల్లో 10వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నారు.

గిరిజనుల వరప్రదాయిని.. తాలిపేరు

గోదావరికి ఎగువ భాగంలో తాలిపేరు నదిపై నిర్మించిన తాలిపేరు ప్రాజెక్టు నిర్మాణం 1986లో పూర్తయింది. దీని నుంచి నీటిని చర్ల, దుమ్ముగూడెం మండలాల్లోని గిరిజన రైతుల పొలాలకు వదులుతారు. ఈ ప్రాజెక్టు సామర్థ్యం 0.75 టీఎంసీలు. దీనికున్న రెండు కాలువల ద్వారా చర్ల, దుమ్ముగూడెం మండలాల్లోని 24,700 ఎకరాలకు సాగునీరు అందుతోంది. అనధికారికంగా మరో 10 వేల ఎకరాలు పారిస్తారు. 70 మీటర్ల లోతు ఉన్న ఈ డ్యామ్ నుంచి ఎప్పటికప్పుడు నీటిని బయటకు వదలాల్సిందే. అదనపు నీటిని 25 గేట్ల ద్వారా గోదావరిలోకి వదులుతారు.



చిట్టా దొరికింది.. రికవరే.. తరువాయి

నిజానికి ఈ ఏడాది ప్రారంభంలోనే అద్దెకార్ల వినియోగంలో అవకతవకలపై ప్రభుత్వం నివేదిక తెప్పించుకుంది. ర్యాండమ్‌గా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పరిశీలన చేయగా విస్తుపోయే అంశాలు వెలుగుచూశాయి. అక్రమాలకు పాల్పడిందెవరు?.. ఎంత మేరకు? రికవరీ ఎలా? అనే అంశాలపై దృష్టి పెట్టినట్టు సమాచారం.



ఉన్నతాధికారుల కనుసన్నల్లో అద్దె కార్ల వ్యవహారం

ఏళ్లుగా సాగుతున్న అక్రమ దందా

అధికార్ల బాగోతం

ప్రభుత్వ శాఖల్లో పెద్దఎత్తున అక్రమాలు

ట్యాక్సీ రిజిస్ట్రేషన్ ఉన్న వాహనాలు కాకుండా సొంత వాహనాల వినియోగం

ఆదిలాబాద్ నుంచి గొడిశెల కృష్ణకాంత్ గౌడ్ :

ప్రభుత్వ శాఖల్లో అద్దె వాహనాల వినియోగంపై ఎన్నో ఏళ్లుగా అనేక విమర్శలు వస్తూనే ఉన్నాయి. అయితే ఇన్నాళ్లూ చూసీచూడనట్టు వ్యవహరించిన ప్రభుత్వం ఇప్పుడు కన్నెర్ర చేస్తోంది. అసలు ఏ మేరకు అక్రమాలు జరుగుతున్నాయన్న విషయంపై ఆరాతీయగా కళ్లుచెదిరే వాస్తవాలు వెలుగు చూస్తున్నాయి. ఇప్పటికే ఏఏ జిల్లాల్లో ఎటువంటి అక్రమాలు చోటుచేసుకున్నాయన్న విషయం మొత్తం ఉన్నతాధికారుల చెంతకు చేరిపోయింది.

ప్రభుత్వ నిబంధనల ప్రకారం..

ప్రధానంగా ప్రభుత్వ శాఖల్లో కొత్త వాహనాల కొనుగోలుపై నిషేధం నడుస్తోంది. ఈ నేపథ్యంలో ఆయా ప్రభుత్వ శాఖల్లో అత్యవసరమైతేనే వాహనాలను అద్దెకు తీసుకోవాల్సి ఉంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ట్యాక్సీ రిజిస్ట్రేషన్ ఉన్న ప్రైవేట్ వాహనాలను మాత్రమే అద్దెకు తీసుకోవాలి. పెట్రోల్, డ్రైవర్ బత్తా, మెయింటెనెన్స్ చార్జీలు, ఇతర చెల్లింపులను ప్రభుత్వం నిర్ణయించిన మేరకు ఇవ్వాల్సి ఉంటుంది. జిల్లాల్లో మండల, డివిజన్, జిల్లాస్థాయి వరకు అధికారులు అద్దె వాహనాలను వినియోగిస్తున్నారు. జిల్లా స్థాయిలో కలెక్టర్లు, ఎస్పీలకు ప్రభుత్వం వాహనాలను సమకూర్చింది.

రూ. 24,000 అద్దె వాహనానికి ఇప్పటి వరకు నెలకు 2,500 కిలో మీటర్లకు రూ. 24,000 చెల్లించే వారు.

రూ. 33,000 జూలై ఒకటి నుంచి నెలకు జిల్లాల్లో రూ.33 వేలకు పెంచారు.

రూ. 34,000 జీహెచ్‌ఎంసీలో పెంచిన మొత్తం

“ బోగస్ బిల్లులపై ఆడిట్ నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. వాహనాల లాగ్ బుక్స్ పరిశీలించాలని, అక్రమాలకు పాల్పడిన అధికారులతోపాటు ఇందులో భాగస్వాములైన వారి నుంచి ఆ మొత్తాన్ని రికవరీ చేసేందుకు సిద్ధమవుతున్నట్టు తెలుస్తోంది. ఇకపై బిల్లులు పాస్‌చేసే ముందు ట్రెజరీ అధికారులు పరిశీలన చేసుకోవాలని ఇప్పటికే మౌఖిక ఆదేశాలు జారీ చేసినట్టు సమాచారం.





ఉదాహరణకు.. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో సుమారు 45 అద్దె వాహనాలను ఉపయోగిస్తున్నారు. జిల్లా అంతటా కలిపితే 120 వాహనాలకు పైబడి ఉన్నాయి. వీటికి సుమారుగా ప్రభుత్వం నుంచి ప్రస్తుతం పెంచిన అద్దె ప్రకారం రూ. 40 లక్షలు ప్రతి నెలా చెల్లించాల్సి వస్తుంది.

రాజధానిలో ఇదీ పరిస్థితి..

అధిక వాహనాలను టెండర్లు లేకుండానే ఎంగేజ్ చేసుకుంటున్నారు. అధికారులు తమ బంధువులు, స్నేహితుల పేర్లపై ఉన్న వాహనాలకు బోగస్‌బిల్లులు పెడుతున్నారు. కొందరు సొంత వాహనాలకూ బిల్లులు పెడుతున్నారు. మరికొందరు అదనపు బాధ్యతలున్న పోస్టులోనూ ఒకే వాహనాన్ని వాడుతూ రెండుచోట్ల బిల్లులను క్లెయిమ్ చేసుకుంటున్నారు.

ర్యాండమ్ పరిశీలనలో అక్రమాలు బహిర్గతం


❖ **రంగారెడ్డిలో (వికారాబాద్, మేడ్చల్ కలుపుకొని):** ఈ జిల్లాల్లో కొంత మంది అధికారులు నిర్ణీత అద్దె చార్జీల కంటే అధిక మొత్తాన్ని వెచ్చించి వాహనాలను అద్దెకు తీసుకుంటున్నారు. కొంత మంది అధికారులు తమ సొంత వాహనాలను వాడుకుంటూ బోగస్ బిల్లులతో అద్దె దుర్వినియోగానికి పాల్పడుతున్నారు.

❖ **నిజామాబాద్‌లో (కామారెడ్డి కలుపుకొని):** ఈ జిల్లాల్లో నిబంధనల ప్రకారం ప్రైవేటు ట్యాక్సీ వాహనాలు కాకుండా పలువురు అధికారులు తమ సొంత, కుటుంబ సభ్యుల పేర్లమీద ఉన్న వాహనాలపై బిల్లులను పొందుతున్నట్టు తేలింది. కొంత మంది అధికారులు ఏకంగా ఆటోలు, టూ వీలర్ల నంబర్లు పెట్టి బిల్లులను తీసుకుంటున్నట్టు బహిర్గతమైంది. ఏ నంబర్ల మీద అయితే బిల్లులు పొందుతున్నారో వారికి నెలనెలా రూ.1000 ఇచ్చి మిగతా బిల్లును వీరు కాజేస్తున్నారు. ట్రెజరీలో డీటీఓ, ఎస్టీఓలకు లంచమిచ్చి బిల్లుల పరిశీలన లేకుండా అద్దె పొందుతున్నట్లు స్పష్టమైంది.

❖ **ఆదిలాబాద్, మెదక్, కరీంనగర్ (ఉమ్మడి జిల్లాల ప్రకారం) :** ఈ జిల్లాల్లో వాహనాలు ఎక్కువ తిరగకపోయినప్పటికీ తిరిగినట్టుగా చూపిస్తూ బిల్లులు పొందుతున్నారు. కొంత మంది అధికారులు తమ సొంత వాహనాలను వాడుతూ అద్దె పొందుతున్నారు.

❖ **మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాలో :** కొంత మంది అధికారులు తమ సొంత వాహనాలను వాడి బిల్లులు పొందడమే కాకుండా, కాంట్రాక్టర్ల ద్వారా డీజిల్ పోయించుకుంటున్నారని తేలింది.

❖ **వరంగల్ ఉమ్మడి జిల్లాలో :** సొంత వాహనాలను ఎంగేజ్ చేసుకుని, బంధువులు, స్నేహితుల పేర్లపై అద్దె తీసుకుంటున్నారు.



అన్నమో రామచంద్ర..

- అర్ధాకలితో అలమటిస్తున్న ఇంటర్ విద్యార్థులు
- అందని మధ్యాహ్నభోజనం
- ప్రభుత్వం ఇచ్చిన హామీకి 14 నెలలు
- ఆచరణకు నోచుకోని పాలకుల మాటలు
- ఇబ్బందులు పడుతున్న నిరుపేద విద్యార్థులు
- పథకం అమలుకు ఎదురుచూపు

ప్రభుత్వపాఠశాల్లో మాదిరిగానే ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో చదువుకునే నిరుపేద విద్యార్థులకు సైతం మధ్యాహ్న భోజనం అందిస్తామని, దీనికోసం ప్రత్యేక నిధులు కేటాయిస్తామని గతంలో తెలంగాణ ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఇప్పటికీ పథకం అమలులో విఫలమవుతోంది. నెలలు గడుస్తున్న మధ్యాహ్న భోజనం పెట్టకపోవడంతో విద్యార్థులు పగటివేళ ఆకలితో అలమటిస్తున్నారు. తప్పని పరిస్థితుల్లో క్యాంటీన్లలో అల్పాహారం చేస్తు చదువు కొనసాగిస్తున్నారు. కొందరు తరగతులకు గైర్హాజరవుతున్నారు.

గొల్లపల్లి(ధర్మపురి): ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందని ద్రాక్షగా మారింది. విద్యాసంవత్సరం ప్రారంభమై మూడు మాసాలు అవుతున్నా.. నిర్వాహణపై ఇంకా స్పష్టత లేదు. నిరుపేద విద్యార్థులకు పౌష్టికాహారం అందించి నాణ్యమైన విద్యను అందిస్తామని గతేడాది జూలై 1వ తేదీనుంచే జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెడతామని ప్రకటన చేసింది. మొదటి విద్యాసంవత్సరం గడిచి రెండో విద్యాసంవత్సరం ప్రారంభమైనా పథకం ఇప్పటికీ అమలులోకి రాలేదు.

పెరిగిన విద్యార్థుల సంఖ్య

గత సంవత్సరాల కన్నా ప్రభుత్వ ఇంటర్మీయెట్ కళాశాల్లో విద్యార్థుల సంఖ్య ఘనంగా పెరిగింది. ప్రభుత్వం ప్రకటించిన పథకాలకు ముగ్ధులైన విద్యార్థులు ప్రభుత్వ కళాశాలల్లో అడ్మిషన్లకు మొగ్గ చూపారు. అయితే ఇక్కడికి వచ్చాక మధ్యాహ్న భోజన ఊసే లేక పోవడంతో మధ్యాహ్నమే విద్యార్థులు తరగతులు విడిచి ఇంటి దారి పడుతున్నారు. దీంతో పాటు హాజరుశాతం కూడా గణనీయంగా తగ్గుతోంది.

గ్రామీణులే అధికం..

ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో ఎక్కువమంది విద్యార్థులు గ్రామీణ



ప్రాంతం నుంచి వచ్చేవారే ఉన్నారు. ఆయా గ్రామాల నుంచి మండల కేంద్రాలు, జిల్లా కేంద్రాల్లో ఉన్న కళాశాల్లో ఉన్న కళాశాల్లో ప్రవేశాలు పొందారు. పొద్దున 7 గంటలలోపే వారికి బస్సు అందుబాటులో ఉండడంతో పొద్దున ఉంటే కొద్దిగా టిఫిన్, కొందరు తిన కుండా వస్తారు. కనీసం టిఫిన్‌బాక్సు కూడా సిద్ధం చేసుకునే సమయం ఉండదు. మళ్లీ రాత్రి 7 గంటలకు ఇంటికి వెళ్తారు. డబ్బులు ఉన్న విద్యార్థులు మధ్యాహ్న సమయంలో క్యాంటీన్లో అల్పాహారంతో కడుపు నింపుకుంటుంటే, లేనివారు మంచినీళ్లు తాగి అర్ధాకలితో చదువులు కొనసాగిస్తున్నారు.

ఉమ్మడి జిల్లాలో 24,497 మంది విద్యార్థులు

ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా 50 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, 38 మోడల్ స్కూళ్లు ఉన్నాయి. వీటిలో 24,497 మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రభుత్వం హామి ఇచ్చినట్లుగా జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అమలైతే ఎక్కువగా గ్రామీణ విద్యార్థులు ప్రయోజనం పొందినవారు అవుతారు. హాజరుశాతం కూడా పెరుగుతుంది. నిరుపేద విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్నభోజన పథకాన్ని అమలు చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఆకలితో అలమటిస్తున్నా



జూనియర్ కళాశాల్లో మధ్యాహ్న భోజనాన్ని గతేడాది నుంచే అమలు చేస్తామని ప్రభుత్వ ప్రకటించింది. ఈ విద్యాసంవత్సరం ప్రారంభమై రెండు నెలలు గడస్తున్న నేటికి అమలు చేయడం లేదు. ఉదయం ఇంటివద్ద భోజనం తయారు కాకపోవడంతో హడావుడిగా కళాశాలలకు వస్తున్నాం. ఆకలి బాధతో మధ్యాహ్నమే ఇంటికి వెళ్తున్నాం.ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ చూపి మధ్యాహ్నభోజన పథకాన్ని అమలు చేయాలి.

– కొక్కు అజయ్, హెచ్‌ఈసీ ఫస్టియర్, అగ్గిమల్ల

ఆశతో ఎదురు చూస్తున్నాం



ప్రభుత్వ కళాశాలలో చేరితే అనేక సంక్షేమ పథకాలు వర్తిస్థాయని అధ్యాపకులు చెప్పారు. ఉచిత ప్రవేశంతో పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్న భోజన సౌకర్యం ఉంటుందన్నారు. మాకు ఇంకా మధ్యాహ్న భోజనం అమలు చేయడం లేదు. వెంటనే అమలు చేస్తే దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు ప్రయోజనంగా ఉంటుంది.

– దాసరి శిరీష, హెచ్‌ఈసీ సెకండీయర్, రాఘవపట్నం

ఉత్తర్వులు అందలేదు

జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అమలు చేస్తామని గతేడాది ప్రభుత్వ ప్రకటించింది.అందుకోసం అవసరమైన మౌలిక వసతులు, విద్యార్థుల సంఖ్య, వంట గదులు, సామగ్రికి ప్రతిపాదనలు అడిగితే నివేదికలు పంపించాం. భోజనం అమలు విషయంలో అప్పట్లో చర్చ జరిగింది. ఇప్పటికీ ఎలాంటి ఉత్తర్వులు అందలేదు.

– సుహాసిని ఆర్‌జేడీ డీఐఈ, ఉమ్మడి జిల్లా డీఐఈవో

గరం గరం



జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశానికి హాజరైన ప్రజాప్ర

సాక్షిప్రతినిధి, కరీంనగర్:

కరీంనగర్ జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవార
గరంగరంగా సాగింది. రెండున్నర గంటల పాటు సాగిన స
సమావేశంలో ముచ్చటగా మూడు అంశాలపైనే చర్చజరిగిం
అధికార, విపక్ష పార్టీల ప్రజాప్రతినిధుల పరస్పర వ్యాఖ్యల
విమర్శలు పలుమార్లు ఉద్రిక్తతకు దారి తీశాయి. ప్రభుత్వం
లు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, పాలన పారదర్శక
ఉందంటూ అధికార పార్టీ సభ్యులు మాట్లాడగా.. ప్రతిపక్ష స
లు పోలీసు కేసులు, పథకాల అమలులో లొసుగులు ఉన్నా
యంటూ విమర్శలు చేయడం.. ఈ రెండు అంశాలపై వాదో
వాదాలు జరగడం పదే పదే అంతరాయం కలిగించింది. పె
నేరెళ్ల పోలీసుల కేసులపై చాలాసేపు దుమారం రేగింది. జెడ్
చైర్మన్ తుల ఉమ అధ్యక్షతన జరిగిన ఈ సర్వసభ్య సమావే
రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాలశాఖ మంత్రి ఈటల రాజేందర్
అతిథిగా హాజరయ్యారు. అయితే రెండున్నర గంటల పాటు
జరిగిన సమావేశంలో వ్యవసాయం, విద్య, ఆరోగ్యంలపైన్నే
చర్చించడంతోనే సమావేశం ముగిసింది. కాగా ఈ సారి కూ
సిద్దిపేట, వరంగల్ అర్బన్, జయశంకర్ భూపాలపల్లి తదిత
జిల్లాల నుంచి ఉన్నతాధికారులు హాజరు కాకపోగా, కీలకమై
జెడ్పీ సమావేశానికి అందరూ హాజరయ్యేలా సర్క్యులర్ జా
చేయాలని జెడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ మంత్రి ఈటల రాజే
ర్‌ను కోరారు.

తెరపైకి పెద్దపల్లి, నేరెళ్ల కేసుల వివాదం..

జెడ్పీ సమావేశంలో చర్చలో భాగంగా కాటారం, మంథని
ముత్తారం జెడ్పీటీసీ సభ్యులు చల్లా నారాయణరెడ్డి, చొప్పరి
సదానందం లేచి పెద్దపల్లిలో జరిగిన ప్రజాభిప్రాయ సేకరణ
చరిత్రలో ఎక్కడ లేనంతగా ఒకేసారి మాజీ మంత్రి శ్రీధర్‌బ
సహా 300 మందిపై అన్యాయంగా కేసులు పెట్టారన్నారు. ద
టీఆర్‌ఎస్ సభ్యులు లేచి వారితో వాగ్వాదానికి దిగారు. దీం
లో ఉన్న మంథని ఎమ్మెల్యే పుట్ట మధు జోక్యం చేసుకోని స
డౌన్‌డౌన్ అన్న వారిపైనే కేసులు పెట్టారని అందులో టీఆర్
పార్టీకి చెందిన గ్రంథాలయ చైర్మన్ రఘువీర్‌సింగ్‌పై కూడా
నమోదయ్యిందని వివరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్
సభ్యులు మళ్లీ లేచి ''మేం డౌన్ డౌన్ అన్నందుకే కేసులు పె
కాంగ్రెస్ డౌన్ డౌన్ అన్న టీఆర్‌ఎస్ నేతల మీద ఎందుకు పె
దని'' ప్రశ్నించారు. ఈ అంశంపై వాడీవేడిగా చర్చ జరుగుత

దేశంలో అన్నింటికి సంఘాలున్నాయి.. కానీ రైతులకే లే
గాలం శ్రమించిన రైతులకు ఒక్కోసారి కనీస మద్దతు ధ
దక్కని దాఖలాలు కూడ ఉన్నాయి.. అందుకే ఆ దుస్థితి
రైతును గట్టెక్కించేందుకు ప్రభుత్వం రైతు సమన్వయ స
లు ఏర్పాటు చేస్తోంది. యాచించే స్థాయి నుంచి రైతులు
శాసించే స్థాయికి ఎదగాలన్నదే మా ప్రభుత్వ లక్ష్యం. ఈ
లు రాజకీయాలకు అతీతంగా వ్యయసాయ ప్రాధాన్యం
లో నియమించబడతాయి. రైతు సమన్వయ సమితిలకు
విశేషాధికారాలు ఉంటాయి. వీటి కింద రూ.6,500 కోట
లా ప్రభుత్వం బడ్జెట్లోనే పెట్టింది. ప్రభుత్వం ఇప్పటికే

.. జెడ్పీ సమావేశం





...తినిధులు

ఆందోళన చేస్తున్న సభ్యులను శాంతింపజేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ

- టీఆర్‌ఎస్, కాంగ్రెస్ సభ్యుల మధ్య వాగ్వాదం
- తెరపైకి పెద్దపల్లి, నేరెళ్ల కేసుల వ్యవహారం
- 'నరహంతకులు' వ్యాఖ్యపై అరగంట దుమారం
- టి.జీవన్‌రెడ్డి, గంగుల కమలాకర్‌ల వాదోపవాదం
- రెండున్నర గంటలు.. మూడే అంశాలపై చర్చ
- మూడు జిల్లాల నుంచి అధికారుల గైర్హాజర్
- జెడ్పీ నిధుల కోసం ఢిల్లీకి తీసుకెళ్లాలన్న ఉమ
- రెండేళ్లలో కరీంనగర్ రాష్ట్రానికి ఆదర్శం అవుతోంది
- యాచించే స్థాయినుంచి శాసించే వరకు రైతు ఎదగాలి
- అందుకే రైతు సమన్వయ సమితిల ఏర్పాటు..
- మంత్రి ఈటల రాజేందర్



కాంగ్రెస్ జెడ్పీటీసీ సభ్యులను నిలదీస్తున్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్

సమయంలో కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ లేచి అక్రమ కేసుల గురించి ప్రస్తావించాల్సి వస్తే అందులో కాంగ్రెస్ ప్రభుత్వమే ముందు వరుసలో ఉంటుందన్నారు. ఎమ్మెల్యే కమలాకర్ వ్యాఖ్యలపై స్పందించిన సీఎల్పీ ఉపనేత, జగిత్యాల ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి లేచి కాంగ్రెస్ పార్టీ నరహంతుకుల పార్టీగా అభివర్ణించిన ఎమ్మెల్యే బేషరతుగా క్షమాపణ చెప్పి మాటలను ఉపసంహరించు

టీఆర్‌ఎస్, కాంగ్రెస్ సభ్యుల బాహాబాహీ..

మహాముత్తారం, మానకొండూరు జెడ్పీటీసీ సభ్యులు మందల రాజిరెడ్డి, సుగుణాకర్‌లు లేచి టీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎలాంటి స్వార్థం లేకుండా పని చేస్తోందని, కాంగ్రెస్ సభ్యులకు కూడ సబ్సిడీ ట్రాక్టర్లు ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఏ పనికైనా ఎంపీటీసీల, జెడ్పీటీసీల చుట్టూ తిరుగుతూ లంచాలు ఇస్తేనే పనులు జరిగేవని ఇప్పుడు అలాంటి పరిస్థితులే లేవనడంతో ఒక్కసారిగా కాంగ్రెస్ సభ్యులు లేచి టీఆర్‌ఎస్ ప్రభుత్వం అన్నింటిల్లో లాబీయింగ్ చేస్తుందని అన్నారు. టీఆర్‌ఎస్, కాంగ్రెస్ సభ్యుల మధ్య వాగ్వివాదం చోటు చేసుకోవడంతో కాసేపు రసాభాసా సాగింది.

కోవాలని పేర్కొనడంతో కొద్దిసేపు వారిద్దరి మధ్య వాగ్వివాదం జరిగింది. ఈ సందర్భంగా ఎవరు నరహంతక పాలన చేస్తున్నారో ప్రజలకు తెలుసన్న జీవన్‌రెడ్డి, ఒకే నెంబర్‌పై పది లారీలను నడుపుతున్న ఇసుక మాఫియా వెనుక ఉన్నారో చెప్పాలని నిలదీశారు.

రైతు సమన్వయ సమితిలపై చర్చ

ఇదిలా వుండగా రైతు సమన్వయ సమితిల ఏర్పాటుపై ప్రభుత్వ జీవో విడుదల సందర్భంగా సమావేశంలో చర్చ జరిగింది. జెడ్పీ సమావేశంలో పలు అంశాలపై అధికార, ప్రతిపక్ష సభ్యులను మాట్లాడించడం, సమన్వయ పరచడంలో చైర్‌పర్సన్ కీలకంగా వ్యవహరించారు. మధ్యాహ్నం తర్వాత మరో సమావేశం ఉన్నందున సమావేశం వాయిదా వేయడంపై కొంతసేపు చర్చ జరిగింది. ఈ సమావేశంలో మంత్రి ఈటల రాజేందర్, జెడ్పీ చైర్మన్ తుల ఉమ, ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్ రెడ్డి, నారదాసు లక్ష్మణరావులతో పాటు ఎమ్మెల్యేలు టి.జీవన్ రెడ్డి, గంగుల కమలాకర్, పుట్ట మధు, కరీంనగర్, జగిత్యాల కలెక్టర్లు సర్ఫరాజ్ అహ్మద్, శరత్‌లు, రాజన్న సిరిసిల్ల డీఆర్‌వో జీవీ శ్యాంప్రసాద్ లాల్‌లు, జెడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు తన్నీరు శరత్‌రావు, బిల్ల వెంకటరెడ్డి, సిద్ధంవేణు, పొద్దుటూరి సంజీవరెడ్డి, కందుల సంధ్యారాణి, శోభారాణి, యాట దివ్య, ఊట్ల రమ, లచ్చిరెడ్డి, ఇప్పనపెల్లి సాంబయ్య, జమున, ఎడ్ల సుగుణాకర్, కోఆప్షన్ సభ్యుడు జమీలోద్దీన్‌లతో పాటు వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వచ్చే రెండేళ్లలో రాష్ట్రానికే ఆదర్శంగా కరీంనగర్

వేల కోట్ల రుణమాఫీ చేసింది. నాలుగో విడతలో అక్కడక్కడ ఆలస్యం జరుగుతుండటానికి నకిలీ పాసు పుస్తకాలే కారణం. పూర్వ కరీంనగర్, నిజామాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో 15 నుంచి 18 శాతం బోగస్, నకిలీ పాసు పుస్తకాలున్నట్లు తేలింది. అయినా వాటన్నింటిని కొలిక్కి తెస్తున్నాం. ఎల్లంపల్లి మిడ్‌మానేరుతో అనుసంధానం అవుతుంది. ఎల్‌ఎండీ ద్వారా ఇప్పటికే 24 టీఎంసీల నీరు అందుబాటులో ఉంది. ఈ అనుసంధానం ద్వారా రెండేళ్లలో మరో 24 టీఎంసీల నీరు చేరడం ద్వారా 2018లో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందితే ఉమ్మడి కరీంనగర్ జిల్లా సస్యశ్యామలం కానుంది. కరీంనగర్ వాటర్ హబ్, ధాన్యాగారంగా మారనుంది. ఒకప్పుడు రాష్ట్రంలో 4 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాములు ఉంటే.. ఇప్పుడు 17 లక్షల మె.టన్నుల సామర్థ్యం గల గోదాములు నిర్మించుకున్నాం. విద్య, వైద్యరంగాలకు పెద్దపీట వేసి పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేసి వసతులు సమకూర్చుకున్నాం. రోడ్లు, భవనాల నిర్మాణం, పాఠశాల అదనపు గదులు, ఫర్నిచర్‌ల కోసం వరదలా నిధులను ఖర్చు చేస్తున్నాం. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుకు అందరూ సహకరించాలి.

జెడ్పీ సమావేశంలో ఈటల రాజేందర్, రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి

పాలన పారదర్శకంగా ఉండాలి



ప్రభుత్వ పాలన, పథకాల అమలు పారదర్శకంగా ఉండాలి. రైతు సమన్వయ సమితిల ఏర్పాటులో రాజకీయ ప్రమేయం ఉండకూడదు. జీవోల పేర్కొన్న అంశాలను పరిశీలిస్తే మాత్రం అనుమానాలకు తావుంది. తాగునీరు, సాగునీరు రంగంలో మొదటి నుంచి కరీంనగర్ మొదటి స్థానంలో ఉంది. ప్రాజెక్టులకు కాంగ్రెస్ హయాలలోనే బాటలు పడ్డాయి. ఆ అభివృద్ధి బాటలే ఈ రోజు ఫలితాలిస్తున్నాయి. ఎకరానికి రూ.4 వేల పెట్టుబడి ఆహ్వానించదగ్గ విషయం. గిట్టుబాటు ధరపైనా దృష్టి పెట్టాలి.

– తాటిపర్తి జీవన్‌రెడ్డి, జగిత్యాల, ఎమ్మెల్యే

రైతులు సంతోషంగా ఉన్నారు



నిన్న విడుదల చేసిన జీవో నం. 39 తో రైతులు సంతోషంగా ఉన్నారు. గతంలో తెలంగాణ ప్రభుత్వం యాసంగిలో ఇచ్చిన నీరు గత ప్రభుత్వాల చరిత్రలో ఎప్పుడు ఇవ్వలేదు. డి– 83 , డి 86 లలో నీళ్లు ఇచ్చిన ఘనత టీఆర్‌ఎస్ ప్రభుత్వానిదే. రైతు సమన్వయ సమితిలో భాగంగా రెవెన్యూ గ్రామాలుగా విభజించిగా కరీంనగర్ మండలంలో 14, కొత్తపల్లి మండలంలో 12 రెవెన్యూ గ్రామాలు ఉండగా ఆ సమితిలో ఒక్కరు కూడా మహిళలు లేరు.

– గంగుల కమలాకర్, కరీంనగర్, ఎమ్మెల్యే

పారదర్శకంగా పాలన



ప్రతిపక్ష పార్టీలు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలన్నింటిలో రాజకీయ ప్రమేయం ఉంటుందని అనడం సిగ్గుచేటు. తెలంగాణ ప్రభుత్వం ఆవిర్భావం నుంచి రాష్ట్రంలో అన్ని పథకాల్లో రాజకీయ ప్రమేయం తగ్గింది. పథకాల అమలులో ఎమ్మెల్యేలు జోక్యం ఎక్కడాలేదు. రాష్ట్రంలో 1, 2 పార్టీలు తప్ప అందరూ సంతోషంగా ఉన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై భూసేకరణ జరుగుతున్న సందర్భంగా ఏ గ్రామాల్లో ఒక్కరు కూడా ఇబ్బంది పడటం లేదు.

– పుట్టమధు, మంథని, ఎమ్మెల్యే

జెడ్పీ నిధుల కోసం ఢిల్లీకి తీసుకెళ్లండి



గతంలో సంవత్సరానికి రూ.135 నుంచి రూ.140 కోట్ల మేరకు జిల్లాలో అభివృద్ధి చేసేందుకు నిధులు వచ్చేవి. ఇప్పుడు ఆ నిధులు రావడం లేదు. నిధుల లేమి కారణంగా ఆయా మండలాల్లో ప్రజలకు దూరంగా జెడ్పీటీసీలు ఉంటున్నారు. అభివృద్ధి పనులు చేయలేకపోతున్నాం. కొంత మంది సభ్యులతో సమావేశం నిర్వహించి బృందంగా ఢిల్లీలోని కేంద్ర మంత్రిని కలిపించి నిధుల వచ్చేలా ఆర్థిక మంత్రి గారు చొరవ చూపాలి.

– తుల ఉమ, జెడ్పీ చైర్‌పర్సన్

మూలరంగం అభివృద్ధే.. దేశాభివృద్ధి



దేశంలో రైతాంగంలో మూలరంగం అభివృద్ధి చెందితేనే దేశాభివృద్ధి సాధ్యమవుతుంది. రైతుల సమస్యల పరిష్కారానికి వారే సొంతంగా నిర్ణయాలు తీసుకునే విధంగా రైతు సమన్వయ సమితి ఉండాలి. రైతుల శక్తిని సంఘటితం చేయాలి. తెలంగాణలో వ్యవసాయాన్ని ఒక పండుగలాగా చేసుకోవాలి. జాతికి జీవనాడి రైతే. గత ప్రభుత్వాలు రైతుల విషయంలో నిర్లక్ష్యం చేశాయి. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం రైతు సమన్వయ సమితి ఏర్పాటు చేయడంతో వ్యవసాయం అభివృద్ధి చెందుతుంది.

– నారదాసు లక్ష్మణరావు, ఎమ్మెల్సీ

నష్టపరిహారం రాలేదు

గతంలో కాటారం మండలంలో వర్షాలతో పత్తి పంట పూర్తిగా మునిగిపోవడంతో తెలంగాణ ప్రభుత్వం నష్టపరిహారం ఇస్తామని చెప్పగా సంవత్సరం గడిచిన ఇంత వరకు నష్టపరిహారం రాలేదు. నష్టపరిహారం వెంటనే ఇప్పించాలి. రుణమాఫీ విషయంలో వడ్డీలు రెండింతలై అసలు కంటే ఎక్కువ రైతులు కట్టాల్సి వస్తోంది. 2014 సంవత్సరంలో 40 వేలు ఉన్న అప్పు 2017 సంవత్సరం నాటికి రూ. 1,14000అయ్యింది. రుణమాఫీని ఒకేసారి విడుదల చేస్తే బాగుంటుంది.

– చల్లాసత్యనారాణరెడ్డి, కాటారం జెడ్పీటీసీ, కాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్

రైతుల అభివృద్ధి కోసమే సంఘాలు

చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్



మాట్లాడుతున్న కొప్పుల ఈశ్వర్

ధర్మారం(ధర్మపురి): రైతులు ఆర్థికంగా ఎదిగేందుకే ప్రభుత్వం రైతు సంఘాలు ఏర్పాటుచేస్తుందని ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ అన్నారు. ధర్మారం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో ధర్మపురి నియోజకవర్గ రైతులకు సంఘాలపై మంగళవారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి హజరైన కొప్పుల ఈశ్వర్ మార్కెట్ యార్డులో మొక్కలను నాటారు. అనంతరం మాట్లాడారు. స్నేహపూర్వక వాతావరణంలో సంఘాలను నియమించాలని సూచించారు. ఈ కమిటీలను సెప్టెంబరు 9లోగా వేయాల్సి ఉన్నప్పటికీ 5వ తేదీలోగానే పూర్తి చేసి ప్రభుత్వానికి అందించాలని కోరారు. ఈ కమిటీలు రైతులకు ఎలాంటి సమస్యలు వచ్చిన పరిష్కరించేలా ఉంటాయన్నారు. రెవెన్యూ గ్రామాల యూనిట్‌గా కమిటీలు వేయటం జరుగుతుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో 18 లక్షల ఎకరాలకు సాగునీరందుతుందన్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి కాళేశ్వరం నీటిని రివర్స్ పంపింగ్ చేయటకు జరుగుతున్న పనులు ఆరు నెలల్లో పూర్తవుతాయన్నారు. మేడారం చెరువును రిజర్వాయర్ చేస్తున్న క్రమంలో భూములు కోల్పోతున్న చామనపల్లి, మేడారం గ్రామాల రైతులకు ఎకరాకు రూ.11 లక్షలు చెల్లిస్తున్నామని స్పష్టం చేశారు. రైతుల శ్రేయస్సు కోసం ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. సమావేశంలో ధర్మారం మండల అధ్యక్షుడు గుర్రం మోహన్‌రెడ్డి, జగిత్యాల జిల్లా గ్రంథాలయ చైర్మన్ కటారి చంద్రశేఖర్‌రావు, ఎంపీపీ పాక మల్లేశ్వరి, ధర్మారం, వెల్గటూర్, పెగడపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్లు కొత్త నర్సింహం, ముల్కాల గంగారాం, బాషు నాయక్, పెగడపల్లి జెడ్పీటీసీ గజ్జెల వసంత, ధర్మపురి దేవాలయ కమిటీ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

మెరుగైన వేతన ఒప్పందానికి కృషి చేస్తాం

- హెచ్‌ఎంఎస్ కేంద్ర ఉపాధ్యక్షుడు యాదగిరి సత్తయ్య



మాట్లాడుతున్న యాదగిరి సత్తయ్య

గోదావరిఖని: బొగ్గుగని కార్మికులకు పదో వేతన ఒప్పందం 2016, జూలై 1 నుంచి అమలు పరిచేందుకు, ఈ నెల 31న జరిగే జేబీసీసీఐ సమావేశంలో మెరుగైన వేతన ఒప్పందం సాధిస్తామని హెచ్‌ఎంఎస్ కేంద్ర ఉపాధ్యక్షుడు యాదగిరి సత్తయ్య తెలిపారు. జీడీకే–2వ గనిపై మంగళవారం ఏర్పాటు చేసిన గేట్‌మీటింగ్‌లో మాట్లాడారు. సింగరేణిలో ప్రాతినిధ్య సంఘంగా సమర్థవంతమైన ప్రతిపక్ష పాత్ర పోషించి కార్మికుల ప్రతీ సమస్య పరిష్కరించామని తెలిపారు. భూగర్భ గనులలో సురక్షిత పనిస్థలాలు, తాగునీరు, వెంటిలేషన్, పనిముట్లు, ఎల్‌హెచ్‌డీ యంత్రాలు, గనిలోకి వెళ్లేందుకు మ్యాన్‌రైడింగ్ పద్ధతి మెరుగు పరిచామన్నారు. కార్మికుల ఆరోగ్యం కోసం అనేక ఆధునీకరణ పరికరాలు, సిటీ స్కాన్, ఎక్స్‌రే ప్లాంటులు, డయాలసిస్ సెంటర్లు, టైల్స్, ఏసీ సౌకర్యం, నాణ్యత కలిగిన మందులు, రెఫరల్ చేసేందుకు ఆధునిక పరికరాలతో కలిగిన సింగరేణి సంజీవని ఏర్పాటు చేయించామని పేర్కొన్నారు. అక్టోబర్ 5న జరిగే గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో హెచ్‌ఎంఎస్‌ను గెలిపించాలని కోరారు. ఈ గేట్ మీటింగ్‌లో కన్నం సత్యనారాయణ, తూడి రామస్వామి, ఎన్.గంగారాం, సిరిపురం నర్సయ్య, తోట గౌరయ్య, వై.కోటయ్య, కె.శ్రీనివాస్, గాజుల వెంకటస్వామి, జాబు పోషం, జూపాక రాజయ్య, కొల్లూరి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

గణనాథునికి జీఎం పూజలు



గోదావరిఖని: సింగరేణి ఏరియా ఆస్పత్రిలో నెలకొల్పిన గణనాథునికి ఆర్జీ–1 జీఎం వి.విజయ్‌పాల్‌రెడ్డి మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. పర్యావరణానికి హానికలిగించే ప్లాస్టిక్ కవర్లను మండపాల వద్ద ఉపయోగించకూడదన్నారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో సేఫ్టీ జీఎం రవిసుధాకర్, డీవైజీఎం హన్మంతరావు, ఫైనాన్స్ జీఎం రాజేశ్వర్‌రావు, అడిషనల్ చీఫ్ మెడికల్ అధికారి శ్రీనివాస్, డాక్టర్ రమేశ్‌బాబు, సంక్షేమాధికారి శ్రీనివాస్, ఆస్పత్రి సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

ఎన్టీపీసీ ఆస్పత్రి సీఎంవోపై ఫిర్యాదు

జ్యోతినగర్(రామగుండం): ఎన్టీపీసీ రామగుండం ఆస్పత్రి ముఖ్య వైద్యాధికారి(సీఎంవో)పై విచారణ చేపట్టాలని సెంట్రల్ విజిలెన్స్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసినట్లు ఎన్టీపీసీ మజ్దూర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.శ్రీపతిరావు తెలిపారు. 27 ఏళ్లుగా ఇక్కడే విధులు నిర్వహిస్తున్న ప్రస్తుత సీఎంవో సీఎస్సార్ మందుల కొనుగోలు విషయంలో, సొంత అవసరాలకు సంస్థ వాహనం ఉపయోగించుకోవడం, అడహక్ నియామకాలపైన సమగ్ర విచారణ జరపాలని కోరినట్లు పేర్కొన్నారు.

బ్లాస్టింగ్ ధాటికి ఎగిసిపడిన మట్టి, దుమ్ము

- గోదావరిఖని–మంథని రహదారిలో ప్రయాణీకుల ఇక్కట్లు



రహదారిని కమ్మేసిన దుమ్ము

గోదావరిఖని: గోదావరిఖని–మంథనికి రహదారి పక్కన ఉన్న ఆర్జీ–2 డివిజన్ పరిధిలోని ఓపెన్‌కాస్ట్–3 ప్రాజెక్టులో మంగళవారం సాయంత్రం మట్టి వెలికితీతకు చేసిన బ్లాస్టింగ్‌తో మట్టి, దుమ్ము పెద్ద ఎత్తున ఎగిసిపడింది. ఈ రహదారి గుండా ప్రయాణించే సింగరేణి కార్మికులు, సాధారణ ప్రజలు ఇబ్బంది పడ్డారు. లైట్ల వెలుతురులో వాహనాలపై ముక్కు మూసుకుని ప్రయాణించారు. కొందరు ప్రయాణం వీలుకాదని అక్కడే ఉండిపోయారు.

పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలి



మొక్కలు పంపిణీ చేస్తున్న మేనేజర్ రాజశేఖర్

రామగిరి(సెంటినరీకాలనీ): పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలని ఓసీపీ–2 మేనేజర్ రాజశేఖర్ అన్నారు. హరితహారంలో భాగంగా రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో మంగళవారం మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. గ్రామస్తులకు సుమారు 500 మామిడి, 200 ఉసిరి మొక్కలు అం దించారు. కార్యక్రమంలో ఎన్విరాన్‌మెంట్ అధికారి ప్రభా కర్, పీఎం శ్రీనివాస్, వెల్ఫేర్ ఆఫీసర్ దేవదాస్, ఫారెస్ట్ అధికారి సదయ్య, స్థానిక సర్పంచ్ బోగె లింగయ్య, ఎంపీటీసీపల్లె ప్రతిమ తదితరులు పాల్గొన్నారు.

ఆల్ఇండియా ట్రేడ్ టెస్ట్ ఫలితాలు విడుదల

యైటింక్లయిన్‌కాలనీ: ఆల్ఇండియా ట్రేడ్‌టెస్ట్ 105వ సప్లిమెంటరీ ఫలితాలు విడుదలైనట్లు వీటీసీ మేనేజర్ వినోద్ కుమార్ తెలిపారు. పరీక్షలు రాసిన అభ్యర్థులు వచ్చి నోటీస్‌బోర్డులో ఉన్న ఫలితాలు చూసుకోవాలన్నారు. పరీక్షలో ఫెయిల్ అయినవారు తిరిగి ఫీజు కట్టుకోవాలని సూచించారు.

గేట్ మీటింగ్‌లకు అనుమతి తీసుకోవాలి

- ఆర్జీ–3 జీఎం రాజేందర్‌రెడ్డి
- కార్మిక సంఘాలతో సమీక్ష



సమావేశంలో కార్మిక సంఘాల నాయకులు, అధికారులు

యైటింక్లయిన్‌కాలనీ: గుర్తింపు సంఘం ఎన్నికల నోటిఫికేషన్ వెలుబడటంతో అనుసరించాల్సిన నియమనిబంధనలపై ఆర్జీ–3 జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్‌హాలులో అన్ని కార్మిక సంఘాల నాయకులతో మంగళవారం అధికారులు సమీక్ష నిర్వహించారు. గుర్తింపు సంఘం ఎన్నికల సందర్భంగా ఆర్జీ–3, ఏపీఏ ఏరియాల్లో గేట్‌మీటింగ్‌లు, ప్రచార కార్యక్రమాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సూచించారు. షిఫ్ట్ ప్రారంభానికి ముందు గేట్ మీటింగ్ నిర్వహించుకోవాలని, దీనికి ఆయా గనుల మేనేజర్ల నుంచి ముందుగా అనుమతి తీసుకోవాలని సూచించారు. ఒకషిఫ్టులో ఒక యూనియన్ మాత్రమే గేట్ మీటింగ్ నిర్వహించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్జీ–3 జీఎం రాజేందర్‌రెడ్డి, ఏపీఏ జీఎం వీరారెడ్డి, ప్రాజెక్టు అధికారులు వీరస్వామి, శ్రీనివాస్‌రావు, నాగేశ్వర్‌రావు, ఎస్ఓటూ జీఎం శ్రీనివాసు, మేనేజర్లు లక్ష్మీపతిగౌడ్, రాజశేఖర్, శ్రీధర్‌రావు, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి, దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

11వ గనిపై 'స్వచ్ఛ పక్వాడా'

గోదావరిఖని: సింగరేణి సంస్థ రామగుండం డివిజన్–1 పరిధిలోని జీడీకే–11వ గనిపై మంగళవారం స్వచ్ఛ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. కార్మికులు గని ఆవరణలోని పిచ్చి మొక్కలు తొలగించి పరిసరాలు శుభ్రం చేశారు. కార్యక్రమంలో ఎస్ఓ రమేశ్‌బాబు, డెప్యూటీ మేనేజర్ శ్రీనివాస్, వెల్ఫేర్ ఆఫీసర్ సారంగపాణి, కార్మికులు పాల్గొన్నారు.

గుండెపోటుతో కాంట్రాక్టు కార్మికుడు మృతి

జ్యోతినగర్: గుండెపోటుతో ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టు కాంట్రాక్టు కార్మికుడు మృతి చెందాడు. హౌస్‌కీపింగ్ స్విచ్ యార్డులో విధులు నిర్వహిస్తున్న రవిబాగ్(58) స్థానిక క్రషర్‌నగర్‌లో నివసిస్తున్నాడు. సోమవారం రాత్రి ఛాతిలో నొప్పి రావడంతో కుటుంబసభ్యులు ఆస్పత్రికి తీసుకెళ్లేలోపు మృతి చెందాడు. మూడు నెలల క్రితమే రవిబాగ్ భార్య మృతి చెందింది. మృతుడికి ముగ్గురు కుమార్తెలు, ఇద్దరు కొడుకులు ఉన్నారు.

సాక్షరభారత్ కోఆర్డినేటర్ల సమస్యలు పరిష్కరించాలి

- జిల్లా అధ్యక్షుడు వంగ శ్రీధర్



వినతిపత్రం అందిస్తున్న శ్రీధర్, గ్రామ కోఆర్డినేటర్లు

ఎలిగేడు(పెద్దపల్లి): వయోజనుల అక్షరాస్యత శాతం పెంచేందుకు నిరంతరం కృషి చేస్తున్న సాక్షరభారత్ మండల, గ్రామ కోఆర్డినేటర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోఆర్డినేటర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు వంగ శ్రీధర్ కోరారు. ఎలిగేడు తహసీల్దార్ సురేశ్, ఎంపీడీవో వేణుగోపాల్‌రావుకు సాక్షరభారత్ గ్రామ కోఆర్డినేటర్లతో కలిసి మంగళవారం వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ కోఆర్డినేటర్ల గౌరవ వేతనం పెంచాలని, ఉద్యోగభద్రత కల్పించాలని, హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలని, హెల్త్‌కార్డు సౌకర్యం కల్పించాలని, పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా వేతనాలను పెంచాలని కోరారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి–సమాన వేతనం చెల్లించి, కనీస వేతన చట్టం అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో గ్రామ కోఆర్డినేటర్లు శ్రీవాణి, రజిత, పోచయ్య, వెంకన్న, లచ్చయ్య, లిఖిత, కుమారి తదితరులు పాల్గొన్నారు.

నీడను గుర్తించండి

పక్కన ఇచ్చిన 4 నీడల్లో రంగులలో ఉన్న కుందేలు నీడ ఏదో గుర్తించండి



గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి

car	h	o	m	e	a	b
lip	m	y	p	p	r	q
worm	r	o	i	a	s	y
yoyo	o	y	l	n	s	u
home	w	o	t	d	u	i
panda	c	a	r	a	e	f

దారి కనుక్కోండి

మధ్యలో ఉన్న వంకాయ, ఉల్లిగడ్డ, బీరకాయ దగ్గరికి బయటి నుంచి టమాటా వెళ్లాలి. వెళ్లే దారి చూపండి.



నాన్నా చెప్పవా?

పేరుపెట్టి పిలిస్తే పందులు స్పందిస్తాయా?



మనుషులను పక్కన పెడితే, మిగతా జంతువులలోకి చింపాంజీలు చాలా తెలివైనవి. ఇక ఆ తరువాత మూడు స్థానాలనూ వరుసగా డాల్ఫిన్లు, ఏనుగులు, పందులు ఆక్రమిస్తాయి. అంటే తెలివైన జంతువుల్లో పందులది నాలుగో స్థానమన్న మాట. మనం పెంచుకునే జంతువులకు గాని, మనకు తరచూ ఎదురయ్యే జంతువులకిగానీ మనం ఏదన్నా పేరు పెట్టి పిలవడం మొదలుపెడితే దానిని అర్థం చేసుకోడానికి, అంటే అది 'తన పేరే' అని తెలుసుకోవడానికి ఒక్కో జంతువుకీ ఒక్కో సమయం పడుతుంది. ఆవులు, గేదెలు, మేకలు, ఎలుకలు, కుక్కలు, పిల్లులు, గుర్రాల వంటి ఎన్నో జంతువులు ...మనమేదైనా పేరు పెట్టి పిలిస్తే చక్కగా స్పందిస్తాయి. ఆఖరికి కొన్ని పక్షులు కూడా తమకుపెట్టిన పేరుని అర్థం చేసుకోగల్గుతాయి. అయితే దీనిని గుర్తించడానికి కొన్ని జంతువులు కేవలం కొన్ని వారాల సమయమే తీసుకుంటే మరికొన్ని జంతువులు కొన్ని నెలల సమయాన్ని తీసుకుంటాయి. అంతే తేడా. మనం పెంచుకునే పందికి గాని, రోజూ మన ఇంటి ముందు నుంచి పోయే పందికిగాని ఓ పేరుని పెట్టి పిలవడం మొదలు పెడితే కేవలం రెండు–మూడు వారాలలోనే దానికి ఆ విషయం అర్థమవుతుంది. మన పిలుపుకి, మాటలకి తగినట్లుగా అది స్పందించడం కూడా మొదలుపెడుతుంది. కుక్కలు తమ 'పేరుని' గుర్తించడానికి సాధారణంగా నెల రోజులకుపైగా సమయాన్ని తీసుకుంటాయి. వాటితో పోలిస్తే ఈ విషయంలో పందులు చాలా తెలివైనవని చెప్పవచ్చు. అన్నట్లు మనుషులకు ఎంతో అవసరమైన ఇన్సులిన్‌తో సహా, 40 రకాలకు పైగా మందుల తయారీకి పందులు ఉపయోగపడుతున్నాయి. ఆఖరికి, పాడైన మనిషి గుండె తాలూకు కవాటాలకు బదులుగా పందుల గుండె కవాటాలను అమర్చేందుకూ వీలవుతుంది.

మీకు తెలుసా?



మోటార్ సైకిల్ హెల్మెట్‌ను ఒక న్యూరోసర్జన్ కనుగొన్నాడు



ఇండోనేషియాలో నీలిరంగు లావాను వెదజల్లే అగ్నిపర్వతం ఉంది

హోండా 1949లో తన మొదటి మోటార్ సైకిల్‌ను ఉత్పత్తి చేసింది. 15 సంవత్సరాలకే ఉత్పత్తుల్లో ప్రపంచ నెం.1 స్థాయికి చేరుకుంది




కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 6 తేడాలను గుర్తించండి





కనుక్కోండి

పక్కన ఉన్న బొమ్మల్లో ఒకేలా ఉన్న రెండు బొమ్మలను కనుక్కోండి.




రంగులు వేయండి





కింద ఇచ్చిన కోతి బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



వెండితెర



లై
శ్రీనివాస్
(పెద్దపల్లి –222 756) 11.30, 2.30, 6.30, 9.30

అర్జున్‌రెడ్డి
సంగీత
(పెద్దపల్లి –222 756) 11.30, 2.30, 6.30, 9.30)

నాణ్యమైన చేపపిల్లలు పంపిణీ చేయాలి

పెద్దపల్లిటౌన్: తెలంగాణ ప్రభుత్వం మత్స్య కార్మిక సంఘాలకు నాణ్యమైన చేపపిల్లలు ఉచితంగా పంపిణీచేసి మత్స్యకారులను ఆదుకుంటుందని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి పిల్లి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. పెద్దపల్లిలోని ఐబీ అతిథి గృహంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గత ఏడాది నాసిరకం చేపపిల్లలను అందించి మత్స్యకార కుటుంబాల కడుపు కొట్టారని, ఈ ఏడాది అధికారులు చొరవ తీసుకొని మూడించుల చేప పిల్లలను చెరువుల్లో వదిలేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో సుమారు 340 చెరువులు, కుంటలున్నాయని, మిషన్ కాకతీయ పథకం ద్వారా చెరువుల్లో, కుంటల్లో పూడికతీసి నీటితో నింపడంతో జలకళ సంతరించుకుంటుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చేపల వృత్తిపై ఆధారపడిన కుటుంబాలకు నేరుగా చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చేపల వృత్తిపై జీవిస్తున్న కుటుంబాలను గుర్తించి డబుల్ బెడ్‌రూం ఇప్పించేందుకు కృషిచేయాలని అధికారులకు విజ్ఞప్తిచేశారు. గ్రామాల్లోని చెరువులు, కుంటల్లో పెరిగిన చేపలను మార్కెటింగ్ చేసుకునేందుకు సరైన సదుపాయాలు లేవని, దీంతో మత్స్యకారులు దళారులకు చెరువులు లీజుకు ఇచ్చి మోసపోతున్నారన్నారు. ప్రభుత్వం మత్స్యకారులను ఆదుకునేందుకు మార్కెటింగ్‌శాఖ ద్వారా నేరుగా కొనుగోలు చేసి తమ కుటుంబాలను ఆదుకోవాలన్నారు. జిల్లాకేంద్రంలో చేపలను నిల్వచేసుకునేందుకు కోల్డ్ స్టోరేజీ గోదాములను నిర్మించాలన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న చంద్రశేఖర్

అనంతరం జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించడంతో స్పందించిన కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి బుధవారం నుంచి జరిగే చేప పిల్లల కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో నాయకులు నూనె రాజేశం, నూనె పరమేశ్వర్, కలవేన రమేశ్, యాదగిరి ఓదెలు, బియ్యాని తిరుపతి పాల్గొన్నారు.

చెట్లను సంరక్షించే బాధ్యత అందరిది


గద్దెల నిర్మాణాన్ని పరిశీలిస్తున్న ఐడీసీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి

సుల్తానాబాద్: పురాతన మైన చెట్లను సంరక్షించే బాధ్యత అందరిపై ఉందని ఐడీసీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి అన్నారు. స్థానిక మున్సిఫ్‌కోర్టు ఆవరణలో పలు రకాల భారీ చెట్లు ఉండడంతో వాటి చుట్టు పక్కల గ్రానైట్ రాయితో అందంగా ఉండేలా గద్దె నిర్మాణం చేయాలని నూతన కోర్టు బిల్డింగ్ నిర్మిస్తున్న కాంట్రాక్టర్‌ను ఆగస్టు మొదటి వారంలో కోర్టు భవన నిర్మాణ పనులను పరిశీలించిన క్రమంలో ఆదేశించారు. ఆయన వెంట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మిరాజం, ఏజీపీ శ్రీనివాస్‌రావు, న్యాయవాది భూమయ్య పాల్గొన్నారు.

పంచాయతీగా ప్రకటించండి

పెద్దపల్లిఅర్బన్: పెద్దపల్లి మండలంలోని రాంపల్లిని నూతన గ్రామ పంచాయతిగా ప్రకటించాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ నాయకులు మంగళవారం జిల్లా పంచాయతీరాజ్ అధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నాయకులు మాట్లాడుతూ రాంపల్లి, హన్మంతునిపేట గ్రామాలకు ఉమ్మడి గ్రామ పంచాయతిగా కొనసాగటం వల్ల అభివృద్ధి కుంటుపడుతున్నదని పేర్కొన్నారు. పరిపాలన సౌలభ్యం దృష్ట్యా రాంపల్లిని నూతన గ్రామ పంచాయతిగా ఏర్పాటు చేసి న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ఒద్దిమాని రాజశేఖర్, కనుకుంట్ల సుమన్, కే.శ్రీకాంత్, కే.లఖన్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

మరో రెండు నెలలు మొక్కలు నాటుదాం

సుల్తానాబాద్: మరో రెండు నెలలు హరితహారంలో మొక్కలు నాటుదామని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో మంగళవారం మొక్కలు నాటారు. ప్రభుత్వం స్థలాలు , కార్యాలయాలు , ఎస్సారెస్పీ కాలువగట్లు, రైతుల పొలాల వద్ద ఇండ్లలో పెట్టుకుని సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు. ఎంపీపీ పారుపెల్లి రాజేశ్వరి, ఎంపీటీసీ , సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు సూరశ్యాం, పడాల అజయ్‌గౌడ్, ఏఎంసీ చైర్మన్ తిప్పారపు కమల తదితరులు పాల్గొన్నారు.


మొక్క నాటుతున్న ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

సాదాసీదాగా మండల సమావేశం

ధర్మారం: ధర్మారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నామమాత్రంగా జరిగింది. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ పాక మల్లేశ్వరీ అధ్యక్షతన మంగళవారం జరిగిన సమావేశానికి సభ్యులు హాజరైనప్పటికీ సమస్యలపై పెద్దగా స్పందించలేదు. ధర్మారంలో నిత్యవసరాల దుకాణం డీలర్లు స్టాక్ వచ్చిన తర్వత రెండు రోజులు మాత్రమే దుకాణాలను తెరుస్తున్నారని సర్పంచ్ నార నర్సమ్మ తహసీల్దార్ దృష్టికి తీసుకొచ్చారు. దొంగతుర్తిలో చనిపోయిన వారి కార్డులకు సంబందించిన బియ్యం డీలర్లు స్వాహ చేస్తున్నారని ఎంపీటీసీ చొప్పరి చంద్రయ్య ఆరోపించారు. మిగతా శాఖలపై చర్చ జరిగినప్పటికీ సభ్యులు సమస్యలపై స్పందించలేదు. అంతే కాకుండ సమావేశంలో అధికారులు వారి నివేదికలను చదువుతుండగా సభ్యులు మిగతా అధికారుల సీట్ల వద్దకు వచ్చి పెండింగ్ బిల్లులు, సమస్యలపై చర్చించుకుంటూ సమయం గడిపారు. పత్తిపాక సింగిల్‌విండో చైర్మన్ తాడ్వాయి రాంగోపాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ నార ప్రభాకర్, తహసీల్దార్ కేవై ప్రసాద్, ఎంపీడీఓ చంద్రప్రకాష్, మండల స్థాయి అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపీపీ మల్లేశ్వరి

Zone Guide

నేడు ఉచిత వైద్యశిబిరం

ఓదెల: ఓదెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ఉదయం ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో బి. సత్తయ్య తెలిపారు. స్థానిక డాక్టర్ దీప్తి ఆధ్వర్యంలో రోగులకు ఉచితంగా పరీక్షలు చేయటంతోపాటు మందులు పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీవో తెలిపారు.

1న 'చలో పెద్దపల్లి'

పెద్దపల్లిటౌన్: సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న చలో పెద్దపల్లి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పోరెడ్డి దామోదర్‌రెడ్డి, గోల్కొండ శ్రీధర్ తెలిపారు. పెన్షన్ విద్రోహదినంగా పాటిస్తూ చేపట్టనున్న నిరసన ప్రదర్శన, ధర్నాకు ఉపాధ్యాయులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

ఎలిగేడు: మండల కేంద్రంలోని ఎస్‌బీఐ బ్యాంకు పరిధిలోని గ్రామాల అభ్యర్థులకు సెప్టెంబర్ 1న శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో వేణుగోపాల్‌రావు తెలిపారు.

యూత్ క్లబ్ ఆధ్వర్యంలో 2కే రన్

ధర్మారం: ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన 2కే రన్‌ను తహసీల్దార్ ప్రసాద్ మంగళవారం ప్రారంభించారు. ఎండపల్లి బైపాస్‌రోడ్డులో నిర్వహించిన కార్యక్రమంలో మోడల్ స్కూల్ విద్యార్థిని రాజేశ్వరి ప్రథమ స్థానంలో నిలవగా ధర్మారం జెడ్పీ స్కూల్ విద్యార్థులు శ్రావ్య, సంధ్య ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. బాలుర విభాగంలో సామవేద జూనియర్ కళాశాల విద్యార్థులు అనిల్ ప్రథమ, శ్రావణ్‌కుమార్ ద్వితీయ స్థానాలు గెలుపొందారు. గెలుపొందిన విద్యార్థులకు మాజీ మార్కెట్ వైస్‌చైర్మన్ కాడె సూర్యనారాయణ, హెడ్‌కానిస్టేబుల్ అమ్జత్ బహుమతులు అందించారు. కార్యక్రమంలో యూత్ క్లబ్ అధ్యక్షుడు దేవి నళినీకాంత్, ప్రధాన కార్యదర్శి హమీద్, ముజాహిత్, చిరంజీవి, ఉదయ్, శివకృష్ణ, తిరుపతి, కొమురయ్య పాల్గొన్నారు.


2కే రన్ ప్రారంభిస్తున్న తహసీల్దార్

సీపీఎస్ విధానం రద్దు చేయాలి

ఎలిగేడు: ఉద్యోగుల సంక్షేమానికి సీపీఎస్ విధానంను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని కోరుతూ ఎంపీడీవో కార్యాలయ ఉద్యోగులు ఎంపీడీవో వేణుగోపాల్ రావుకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. పాత పెన్షన్ విధానం అమల్లోకి తీసుకరాకుంటే సెప్టెంబర్ 1న సామూహిక సెలవుల్లో ఉంటామని పేర్కొన్నారు. ఉద్యోగులు మధు, సపంత్ కృష్ణారెడ్డి, లింగమూర్తి, ఆంజనేయులు పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్: ఉపాధ్యాయ ఉద్యోగుల హక్కులను కాలరాస్తున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని ప్రభుత్వ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ ఉద్యోగుల సంఘాలు నిరసన వ్యక్తం చేస్తూ సెప్టెంబర్ 1 నుంచి సామూహిక సెలవు పెట్టేందుకు పిలుపు నిచ్చాయి. ఈమేరకు డీటీఎఫ్, పీఆర్‌టీయు, టీఆర్‌టీయూ, టీటీయూ సంఘాలు మంగళవారం ఎంపీడీవో సురేశ్, ఎంపీపీ సారయ్య గౌడ్‌కు వినతిపత్రం సమర్పించారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులు సదాశివ, నారాయణ, హరికృష్ణ గౌడ్ పాల్గొన్నారు.

తొలి రాజ్యాంగ సవరణ చట్టాన్ని సవాలు చేసిన కేసు?



కొప్పుల మల్లేశం
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ కళాశాల.

జనరల్ స్టడీస్
ఇండియన్ పాలిటీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. స్వాతంత్ర్యానంతరం తొలి భాషాప్రయుక్త రాష్ట్రం ఏ సంవత్సరంలో ఏర్పడింది?
1) 1948 2) 1953
3) 1955 4) 1956

2. భారత్, బ్రిటిష్ రాజ్యాంగాల్లో ఉండే సాధారణ అంశాలు ఏవి?
ఎ) సమన్యాయ పాలన
బి) ఏక పౌరసత్వం
సి) డాక్ట్రిన్ ఆఫ్ ప్లెజర్
డి) తాత్కాలిక సభాధ్యక్షుడు
1) ఎ, బి 2) ఎ, బి, సి
3) ఎ, బి, డి 4) ఎ, బి, సి, డి

3. జమ్ము-కశ్మీర్ రాష్ట్రానికి సంబంధించి కింది వాటిలో సరికానిది ఏది?
1) అసెంబ్లీ పదవీ కాలం ఆరేళ్లు
2) గవర్నర్ కనీస వయసు 30 ఏళ్లు
3) విధాన పరిషత్ సభ్యుల సంఖ్య - 36
4) తొలిసారి రాష్ట్రపతి పాలన - 1984

4. భారతదేశంలో ప్రధానమంత్రి అధికారం కింద పేర్కొన్న ఏ సందర్భంలో బలహీనమవుతుంది?
1) సంకీర్ణ ప్రభుత్వం వల్ల
2) పార్లమెంటరీ ప్రభుత్వం వల్ల
3) ఏక పార్టీ ఆధిపత్యం వల్ల
4) అత్యవసర అధికారాల వల్ల

5. భారత రాజ్యాంగం ప్రకారం, బలహీన వర్గాలకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు అనేవి..?
1) ఆదేశిక సూత్రాలు
2) సంక్షేమ సూత్రాలు
3) ప్రాథమిక హక్కులు
4) పౌరహక్కులు

6. భారతదేశంలో 'నిర్ణయీకరణ'కు అత్యున్నత వేదిక ఏది?
1) సుప్రీంకోర్టు
2) పార్లమెంట్ 3) రాజకీయ పార్టీలు
4) గ్రామసభ

7. భారత పార్లమెంట్‌ను రాష్ట్రపతి 'ప్రోరోగ్' చేస్తారు. దీని అర్థం?
1) లోక్‌సభను రద్దు చేయడం
2) పార్లమెంట్‌ను సమావేశ పరచడం
3) పార్లమెంట్ సమావేశాలను ముగించడం
4) పార్లమెంట్‌ను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించడం

8. రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ ప్రకారం, రాజ్యాంగాన్ని వ్యాఖ్యానించే అధికారం సుప్రీంకోర్టుకు ఉంది?
1) 142 2) 144
3) 146 4) 147

9. భారత రాజ్యాంగంలో 'పీఠిక' అనేది?
1) షెడ్యూళ్లలో అంతర్భాగం
2) భాగాల్లో అంతర్భాగం
3) ఆర్టికల్స్‌లో అంతర్భాగం
4) రాజ్యాంగంలో ప్రత్యేకంగా ఉండే అంతర్భాగం

10. దేశంలో అతిపెద్ద హైకోర్టు 'అలహాబాద్ హైకోర్టు' ఏ సంవత్సరంలో ఏర్పడింది?
1) 1866 2) 1871
3) 1884 4) 1862

11. రాష్ట్ర స్థాయిలో విధాన సభ ఆమోదించిన సాధారణ బిల్లును విధాన పరిషత్ గరిష్టంగా ఎంతకాలం జాప్యం చేయగలుగుతుంది?
1) ఒక నెల 2) మూడు నెలలు
3) నాలుగు నెలలు 4) ఆరు నెలలు

12. మండల సంఘాలు (జోనల్ కౌన్సిల్స్) అనేవి?
1) రాజ్యాంగబద్ధమైనవి
2) సలహా సంఘాలు
3) కార్య నిర్వాహక సంస్థలు
4) శాసనసభ సంస్థలు

13. రాజ్యాంగ సవరణ మొదటగా ఎక్కడ నుంచి ప్రారంభమవుతుంది?
1) రాజ్యసభలో 2) లోక్‌సభలో
3) రాజ్యసభలో లేదా లోక్‌సభలో
4) రాజ్యసభలో, లోక్‌సభలో లేదా రాష్ట్ర శాసనసభలో

14. జాతీయ వేతన సవరణ కమిషన్ మొదటి చైర్మన్ ఎవరు?
1) రవీంద్ర వర్మ
2) వి.టి. కృష్ణమాచారి
3) ఎస్.ఎన్. ముఖర్జీ
4) వరదాచారి అయ్యర్

15. కింది వాటిలో నిర్ణీత కాల పరిమితి లేని పదవి ఏది?
1) అటార్నీ జనరల్
2) యూపీఎస్సీ చైర్మన్
3) కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్
4) ప్రధాన ఎన్నికల కమిషనర్

16. జిల్లా కలెక్టర్ ఏ శాఖ పరిధిలోకి వస్తాడు?
1) రెవెన్యూ 2) ఫైనాన్స్
3) ప్రణాళిక శాఖ
4) సాధారణ పరిపాలన శాఖ

17. కింది వాటిలో ప్రాథమిక హక్కు ఏది?
1) ఎస్సీ, ఎస్టీలకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు
2) ఎస్సీ, ఎస్టీలకు లోక్‌సభ, అసెంబ్లీల్లో రిజర్వేషన్లు
3) ఎస్సీ, ఎస్టీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు
4) పైవన్నీ

18. కేంద్ర, రాష్ట్రాల సంబంధాల పునఃపరిశీలనకు ఎం.ఎం. పూంఛీ కమిషన్‌ను వేసిన ప్రధాని ఎవరు?
1) అటల్ బిహారీ వాజ్‌పేయి
2) మన్మోహన్ సింగ్
3) వి.పి. సింగ్ 4) దేవెగౌడ

19. కింది వారిలో 1966లో తాష్కెంట్ ఒప్పందంపై సంతకాలు చేసిందెవరు?
1) ఎల్.బి. శాస్త్రి, జుల్ఫికర్ అలీభుట్టో
2) ఎల్.బి. శాస్త్రి, అయూబ్ ఖాన్
3) ఇందిరాగాంధీ, జుల్ఫికర్ అలీ భుట్టో
4) ఇందిరాగాంధీ, అయూబ్ ఖాన్

20. లోక్‌సభకు తొలిసారి 'హంగ్' ఏ సంవత్సరంలో ఏర్పడింది?
1) 1977 2) 1971
3) 1989 4) 1991

21. కింది వాటిలో హైకోర్టు లేని నగరం ఏది?
1) రాంచీ 2) బిలాస్‌పూర్
3) డెహ్రాడూన్ 4) అహ్మదాబాద్

22. 'ఆపరేషన్ విజయ్' ద్వారా భారత్‌లో విలీనమైన రాష్ట్రం?
1) పుదుచ్చేరి 2) సిక్కిం
3) గోవా 4) జమ్ము-కశ్మీర్

23. కింది వారిలో భారత్‌లో వైస్రాయ్, గవర్నర్ జనరల్‌గా పనిచేసిన వారెవరు?
1) లార్డ్ కానింగ్, లార్డ్ రీడింగ్
2) లార్డ్ కానింగ్, మౌంట్ బాటెన్
3) మౌంట్ బాటెన్, లార్డ్ రీడింగ్
4) లార్డ్ వెల్లింగ్టన్, లార్డ్ మెకాలే

24. కొంతమంది విధాన పరిషత్ సభ్యులను విధాన సభ సభ్యులు ఎన్నుకునే విధానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
1) జర్మనీ 2) దక్షిణాఫ్రికా
3) నార్వే 4) ఫ్రాన్స్

25. రాజ్యాంగాన్ని అధికారికంగా హిందీ, అరబిక్ భాషల్లోకి తర్జుమా చేసిన సంవత్సరాలు వరుసగా?
1) 1987, 2007 2) 1987, 2014
3) 1997, 2014 4) 1997, 2007

26. 1946లో భారతదేశంలో తాత్కాలిక ప్రభుత్వం దేని ప్రకారం ఏర్పడింది?
1) రాజాజీ ఫార్ములా
2) వేవెల్ ప్లాన్
3) కేబినెట్ మిషన్ ప్లాన్
4) మౌంట్ బాటెన్ ప్లాన్

27. "Constitution Government in India" గ్రంథ రచయిత ఎవరు?
1) బార్కర్ 2) గ్రాన్‌విల్ ఆస్టిన్
3) జె.ఆర్. శివాక్ 4) ఎం.వి. పైలీ

28. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసు నిబంధనలను తెలిపే ఆర్టికల్ ఏది?
1) 307 2) 309
3) 314 4) 317

29. కొత్తగా ఒక రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తే సవరించాల్సిన షెడ్యూళ్లు ఏవి?
1) 1, 2 2) 1, 3
3) 1, 4 4) 1

30. భారత రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్‌లో ఉన్న 22 భాషల్లో కింది వాటిలో లేని భాషలు?
1) ఇంగ్లిష్, రాజస్థానీ
2) కశ్మీరీ, ఉర్దూ
3) సంస్కృతం, కొంకణి
4) డోగ్రీ, సంతాలీ

31. భారత రాజ్యాంగంలో అంతర్రాష్ట్ర వ్యాపారం గురించి ఏ భాగంలో పేర్కొన్నారు?
1) 12 2) 13
3) 14 4) 15

32. రాజకీయ పార్టీలు, అవి ఏర్పడిన సంవత్సరాల సరైన వరస క్రమం ఏది?
ఎ) డి.ఎం.కె బి) అకాలీదళ్
సి) శివసేన డి) నేషనల్ కాన్ఫరెన్స్
1) బి, సి, ఎ, డి 2) ఎ, బి, డి, సి
3) బి, డి, ఎ, సి 4) బి, ఎ, సి

33. కింద పేర్కొన్న ఏయే సంవత్సరాల్లో మనదేశం అణు ప్రయోగం నిర్వహించింది?
1) 1974, 1996 2) 1976, 1996
3) 1974, 1998 4) 1976, 1998

34. ఆర్టికల్స్‌కు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
1) బిరుదుల నిషేధం – ఆర్టికల్ 18
2) బాల కార్మిక వ్యవస్థ నిషేధం – ఆర్టికల్ 23
3) మద్యపాన నిషేధం – ఆర్టికల్ 47
4) వివక్షత నిషేధం – ఆర్టికల్ 15

35. భారత రాష్ట్రపతికి ఏ బిల్లుల విషయంలో నిరపేక్ష వీటో అధికారం ఉంటుంది?
1) పబ్లిక్ బిల్లులు
2) ప్రైవేట్ బిల్లులు 3) సాధారణ బిల్లులు
4) పైవన్నీ

36. 'పోటా' బిల్లు విషయంలో పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త సమావేశానికి అధ్యక్షత వహించిన వారెవరు?
1) జి.ఎం.సి. బాలయోగి
2) పి.ఎ. సంగ్మా 3) పి.ఎం. సయీద్
4) మనోహర్ జోషీ

37. ఆర్టికల్ 360 ప్రకారం, రాష్ట్రపతి విధించే ఆర్థిక అత్యవసర పరిస్థితి గరిష్ట కాల పరిమితి?
1) ఏడాది 2) రెండేళ్లు
3) మూడేళ్లు 4) అనిశ్చితం

38. అతి ఎక్కువ వయసులో భారత ప్రధాని అయిన వ్యక్తి?
1) చరణ్‌సింగ్ 2) మొరార్జీ దేశాయ్
3) అటల్ బిహారీ వాజ్‌పేయి
4) చంద్రశేఖర్

39. "A Foreign Policy of India" పుస్తక రచయిత ఎవరు?
1) ఐ.కె. గుజ్రాల్ 2) వి.పి. సింగ్
3) జవహర్ లాల్ నెహ్రూ
4) దేవెగౌడ

40. మైనారిటీ ప్రభుత్వం అంటే?
1) మైనారిటీలకు ప్రాధాన్యం ఇచ్చేది
2) మైనారిటీలు అధికారం చేపట్టడం
3) సాధారణ మెజారిటీ కూడా లేని ప్రభుత్వం
4) సంకీర్ణ ప్రభుత్వానికి మరోపేరు

41. కింది వాటిలో ఇప్పటి వరకు తెలుగువారు చేపట్టని పదవులు ఏవి?
ఎ) లోక్‌సభ స్పీకర్
బి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
సి) ఉపరాష్ట్రపతి
డి) ఉప ప్రధానమంత్రి
1) బి, డి 2) ఎ, బి
3) ఎ, డి 4) డి

42. పార్లమెంట్‌లో నిర్వహించే 'జీరో అవర్'ను ఏ సంవత్సరం నుంచి ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నారు?
1) 1994 2) 2004
3) 2008 4) 2010

43. పండిట్ గోవింద్ వల్లభ్ పంత్ పేరుతో ఇచ్చే 'ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు' పొందిన ఏకైక మహిళ ఎవరు?
1) ఇందిరాగాంధీ 2) మీరాకుమార్
3) సుమిత్రా మహాజన్
4) సుష్మా స్వరాజ్

44. ప్రత్యేక సెలవుతో కూడుకున్న వివాదాల (SLP) గురించి తెలిపే ఆర్టికల్ ఏది?
1) 134 2) 136
3) 137 4) 138

45. తొలి రాజ్యాంగ సవరణ చట్టాన్ని సవాల్ చేసిన కేసు?
1) చంపకం దొరై రాజన్ కేసు
2) ఎ.కె. గోపాలన్ కేసు
3) బెలా బెనర్జీ కేసు
4) శంకరీ ప్రసాద్ కేసు

46. 'మంత్రాలయం' అని ఏ రాష్ట్ర సచివాలయ భవనాన్ని పిలుస్తారు?
1) మధ్యప్రదేశ్ 2) మహారాష్ట్ర
3) కర్ణాటక 4) ఉత్తరప్రదేశ్

47. 'ఉన్నత విద్యా పరిశోధన' ఏ జాబితాలోని అంశం?
1) కేంద్ర జాబితా 2) రాష్ట్ర జాబితా
3) ఉమ్మడి జాబితా 4) అవశిష్ట అంశం

48. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్) నివేదిక 'శవపరీక్ష' లాంటిదని విమర్శించిన వారెవరు?
1) వి.కె. షుంగ్లూ 2) పాల్ ఆపిల్ బీ
3) సి.జి. సోమయ్య
4) ఎం.పి. శర్మ

49. స్థానిక సంస్థల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించిన తొలి రాష్ట్రం ఏది?
1) రాజస్థాన్ 2) మధ్యప్రదేశ్
3) కేరళ 4) బిహార్

50. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ ఏ సంవత్సరంలో అమల్లోకి వచ్చింది?
1) 2010 2) 2011
3) 2012 4) 2013

సమాధానాలు

1) 2	2) 2	3) 4	4) 1	5) 3
6) 2	7) 3	8) 4	9) 4	10) 1
11) 3	12) 2	13) 3	14) 4	15) 1
16) 4	17) 1	18) 2	19) 2	20) 3
21) 3	22) 3	23) 2	24) 3	25) 2
26) 3	27) 4	28) 2	29) 3	30) 1
31) 2	32) 3	33) 3	34) 2	35) 2
36) 3	37) 4	38) 2	39) 1	40) 3
41) 4	42) 2	43) 4	44) 2	45) 4
46) 2	47) 1	48) 2	49) 4	50) 3



బుధవారం I ఆగస్టు I 30 I 2017 సాక్షి

Who is the new Chief Justice of India?



N. Vijayender Reddy
Subject Expert, Hyderabad.

GENERAL AWARENESS

1. Union Home Minister Rajnath Singh attended a meeting of the Shanghai Cooperation Organization (SCO) on disaster prevention and relief held in August 2017 in Cholpon Ata, a resort town in:
1) Kazakhstan 2) Tajikistan
3) Kyrgyzstan 4) Uzbekistan
5) None of these

2. Who was sworn in as the 45^{th} Chief Justice of India on August 28, 2017?
(He succeeded Justice J.S. Khehar)
1) Justice Deepak Gupta
2) Justice Dipak Misra
3) Justice Arun Mishra
4) Justice Ranjan Gogoi
5) Justice Kurian Joseph

3. Who won the 2017 Mark Twain Prize for American Humor?
(It is awarded by the John F. Kennedy Center for the Performing Arts)
1) Bill Murray
2) Eddie Murphy
3) David Letterman
4) Neil Simon
5) None of these

4. Where was the 2017 Global Platform for Disaster Risk Reduction held?
1) Geneva, Switzerland
2) New York, USA
3) Cancun, Mexico
4) Havana, Cuba
5) Nairobi, Kenya

5. Prime Minister Narendra Modi laid the foundation stone of the Indian Agricultural Research Institute (IARI) on May 26, 2017 at Gogamukh in:
1) Bihar
2) Odisha 3) West Bengal
4) Assam
5) Arunachal Pradesh

6. Who was the winner of the first ever genderless award at the MTV Movie & TV Awards in May 2017?
1) Emma Stone
2) Megan Fox
3) Emma Watson
4) Anne Hathaway
5) Natalie Portman

7. Who is the first Bollywood actor to speak at the TED Talks?
(TED stands for Technology, Entertainment and Design)
1) Akshay Kumar
2) Shah Rukh Khan
3) Aamir Khan
4) Amitabh Bachchan
5) None of these

8. The Organization of American States (OAS) is headquartered in:
1) Ottawa 2) Santiago
3) Mexico City
4) Washington, D.C.
5) Buenos Aires

9. Which country announced its intention to withdraw from the Organization of American States in April 2017?
1) Bolivia 2) Cuba
3) Venezuela 4) Costa Rica
5) Ecuador

10. Donald Trump became the first sitting US President to visit the Western Wall in May 2017. It is a holy site located in:
1) Israel 2) Vatican
3) Saudi Arabia
4) Germany 5) Italy

11. S. Ramassamy passed away on May 15, 2017. He was the former Chief Minister of:
1) Kerala 2) Puducherry
3) Tamil Nadu 4) Goa
5) Karnataka

12. The United Nations Organization has established a medal in recognition and commemoration of those who have lost their lives as a result of UN peacekeeping operations. It is named after which of the following Secretaries-General of the UNO?
1) Trygve Lie
2) Dag Hammarskjold
3) U Thant
4) Kurt Waldheim
5) Boutros Boutros-Ghali


13. The International Day of United Nations Peacekeepers is celebrated on:
1) March 29 2) April 29
3) May 29 4) June 29
5) July 29

14. Jonathan Demme passed away recently. He won the Academy Award for Best Director in 1991 for which of the following films?
1) Philadelphia
2) Beloved
3) A Master Builder
4) The Silence of the Lambs
5) Rachel Getting Married

15. Who became the first woman to climb Mount Everest eight times in May 2017?
1) Maya Gurung
2) Pema Diki Sherpa
3) Lhakpa Sherpa
4) Nimdoma Sherpa
5) Pujan Acharya

16. Which is the first country to have national plan for disaster risk reduction?
1) Australia 2) Canada
3) UK 4) India
5) Mexico





17. Who has been appointed as the Director General of the Indo-Tibetan Border Police (ITBP)?
1) R.K. Pachnanda
2) Rajiv Jain
3) K. Durga Prasad
4) Anil Dasmana
5) Rajiv Rai Bhatnagar

18. Which former Union Minister is the author of the book "Hope in a Challenged Democracy: An Indian Narrative"?
1) Natwar Singh
2) Jairam Ramesh
3) P. Chidambaram
4) Ashwani Kumar
5) Jaswant Singh

19. The 15^{th} edition of Indo-French naval exercise was held in April 2017. It is known as:
1) Indra 2) Yudh Abhyas
3) Varuna 4) Sampreeti
5) Konkan

20. Which of the following days was celebrated on April 22, 2017?
1) Science Day
2) Earth Day
3) Technology Day
4) Diabetes Day
5) None of these

21. Who received the P.C. Chandra Puraskar in April 2017?
1) Kailash Satyarthi
2) Gulzar
3) Sourav Ganguly 4) Rekha
5) Hema Malini

22. Which of the following countries currently has an Indian-Origin Prime Minister?
1) Canada 2) Ireland
3) Poland 4) Australia
5) New Zealand

23. Which State government has signed a Memorandum Of Understanding (MOU) with IIT Khargpur for the development of a Happiness Index?
1) Punjab 2) Haryana
3) Madhya Pradesh
4) Andhra Pradesh
5) West Bengal

24. Hubert Minnis was elected as the new Prime Minister of which of the following countries in May 2017?
1) Haiti 2) Cuba
3) Panama 4) Bahamas
5) Dominican Republic

25. Kumarakom Bird Sanctuary is situated in which of the following States?
1) Tamil Nadu
2) Kerala 3) Goa
4) Karnataka
5) Rajasthan

26. Who was crowned Miss teen Universe 2017 in Managua, the capital city of Nicaragua?
1) Samantha Pierre (Canada)
2) Ary Trava (Mexico)
3) Srishti Kaur (India)
4) Nicole Obando (Costa Rica)
5) None of these

27. Who is the Present Prime Minister of France?
1) Emmanuel Macron
2) Edouard Philippe
3) Bernard Cazeneuve
4) Manuel Valls
5) Francois Hollande

28. Who was conferred with the first Bhairon Singh Shekhawat Lifetime Achievement Honor in Public Service in May 2017?
1) Vasudhara Raje
2) Mamata Banerjee
3) Manik Sarkar
4) Pawan Kumar Chamling
5) Naveen Patnaik

29. Which private bank has launched a new trading platform called "Selfie" for its customers?
1) Yes Bank
2) Axis Bank
3) Federal Bank
4) Kotak Mahindra Bank
5) South Indian Bank

30. According to a recently released survey, which railway station is the dirtiest among 75 busiest stations in India?
1) Bhopal 2) Indore
3) Darbhanga 4) Beas
5) Jammu

31. Which of the following micro finance institutions became a commercial bank?
1) Disha 2) Janalakshmi
3) Ujjivan 4) Bandhan
5) Equitas

32. In which country is the International Criminal Court (ICC) located?
1) Italy 2) Netherlands
3) France 4) Switzerland
5) Russia

33. Which of the following regulates commodities market?
1) FCI 2) IRDAI
3) SEBI 4) RBI
5) PFRDA

34. Vinay Mohan Kwatra has been appointed as India's Ambassador to?
1) Russia 2) Germany
3) Ukraine 4) France
5) Spain

35. "SIMBEX-17" is the bilateral naval exercise between India and:
1) South Korea
2) Sudan 3) Singapore
4) Seychelles
5) Slovakia

36. Which football team won the prestigious I-League title in April 2017?
1) Mohan Bagan
2) Minerva Punjab
3) Aizawl 4) East Bengal
5) Shillong Lajong

37. Valtteri Bottas Won the Russian Formula One Grand Prix title recently. He belongs to?
1) Russia 2) Finland
3) Australia 4) Argentina
5) Germany

38. Who won the Italian Open tennis title in Rome in May 2017?
1) Novak Djokovic
2) Rafael Nadal
3) Dominic Thiem
4) Alexander Zverev
5) Carlos Moya

39. Who won the Reykjavik Open Chess tournament in Iceland in April 2017?
1) Anish Giri
2) Abhijeet Gupta
3) Gata Kamsky
4) John Pigott
5) None of these

40. Which Indian won the Women's title in the Asian Continental Blitz Chess championship in Chengdu, China in May 2017?
1) Padmini Rout
2) Dronavalli Harika
3) Mary Ann Gomes
4) R. Vaishali
5) Soumya Swaminathan

KEY

1) 3	2) 2	3) 3	4) 3
5) 4	6) 3	7) 2	8) 4
9) 3	10) 1	11) 2	12) 2
13) 3	14) 4	15) 3	16) 4
17) 1	18) 4	19) 3	20) 2
21) 1	22) 2	23) 3	24) 4
25) 2	26) 3	27) 2	28) 4
29) 3	30) 3	31) 4	32) 2
33) 3	34) 4	35) 3	36) 3
37) 2	38) 4	39) 1	40) 4

బొగ్గు గనుల్లో ఎన్నికల సందడి

కోల్‌బెల్ట్ ప్రాంత ప్రతినిధులకు సవాల్‌గా మారనున్న గుర్తింపు సంఘం ఎన్నికలు
టీబీజీకేఎస్ గెలిస్తేనే జనరల్ ఎన్నికల్లో సీట్ల కేటాయింపులు
ఎన్నికలపై కార్మికుల చర్చోపచర్చలు ● నేడు ఓటర్ల జాబితా విడుదల


సింగరేణి కార్మికులు

సింగరేణి(కొత్తగూడెం):

రానున్న సార్వత్రిక ఎన్నికలకు ఈ గెలుపోటములే ప్రధానంగా మారనున్న క్రమంలో ముఖ్యమంత్రి సింగరేణి ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఎంపీలు, ఎమ్మెల్యేలకు బాధ్యతలు అప్పగించారు. ఎన్నికలకు సంబంధించిన రిపోర్టును ఏరోజుకారోజు వివరించాలని కూడా సూచించినట్లు తెలిసింది. బుధవారం యాజమాన్యం ఓటర్ల జాబితాను ప్రకటించనుంది. ఈ జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే వాటిని సెప్టెంబర్ 6 లోపు తెలిపిన తరువాత ఈ ప్రజాప్రతినిధులు రంగంలోకి దిగి ప్రచార కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు సమాచారం. ఒక్కొక్క ఏరియాకు ఇద్దరు ఎమ్మెల్యేలతో పాటు, ఇద్దరు మంత్రులను ప్రచార బాధ్యతలు అప్పగించినట్లు తెలుస్తోంది. దీంతోపాటు ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీలు కూడా ఎన్నికల బాధ్యులను నియమించాయి.

సింగరేణిలో అక్టోబర్ 5న జరుగనున్న గుర్తింపు సంఘం ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆయా ఏరియాల ప్రజాప్రతినిధులకు బాధ్యతలను అప్పగించింది. ఆయా ఏరియాల్లో విజయం చేకూరేలా ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. సింగరేణి వ్యాప్తంగా ఆరు జిల్లాల్లోని ప్రజాప్రతినిధులకు ఒక సవాల్‌గా మారింది. బుధవారం ఓటర్ల జాబితా ప్రకటించనుండటంతో గనుల్లో ఎన్నికల సందడి మొదలైంది.

వీరి బాటలోనే హెచ్ఎంఎస్ కూడా అడుగులు వేస్తుంది. మంత్రులు, నాయకులు, ఎమ్మెల్యేలు, అది నాయకులు ప్రచారానికి వస్తున్న నేపథ్యంలో యూనియన్ నాయకుల్లో ఆశలు పెరుగుతున్నాయి. సింగరేణిలో తమ యూనియనే గెలుస్తుందంటే, తమకే అన్ని ఏరియాల్లో బలం ఉందని చెప్పుకునే స్థాయికి నాయకులు చేరారు.

చర్చనీయాంశంగా గుర్తింపు ఎన్నికలు

సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు చర్చనీయాంశంగా మారాయి. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నాటి నుంచి టీబీజీకేఎస్ విజయం సాధిస్తుందంటే, కాదని మరికొందరు అంటున్నారు. ఇవన్ని ఏం కాదు ఈసారి ఎన్నికల్లో ఎవరికీ కాకుండా ఒక కొత్త యూనియన్‌కు అవకాశం ఇద్దామని మరికొందరు కార్మికులు చర్చించుకుంటున్నారు. కార్మికులను ఎవరిని మందలించినా ఎన్నికలపైనే చర్చోపచర్చలు సాగుతున్నాయి.

మార్పు కోరుతున్న కార్మికులు

సింగరేణిలో గతంలో జరిగిన ఎన్నికల్లో నాలుగు పర్యాయాలు జాతీయ సంఘానికి పట్టం కట్టగా, ఒకసారి ప్రాంతీయ కార్మిక సంఘానికి పట్టం కట్టారు. ఒక యూనియన్ గాంధేయవాద సిద్ధాంతం కాగా, మరొక యూనియన్ వామపక్షాల యూనియన్, తెలంగాణలో అతిపెద్ద సంస్థయిన సింగరేణిలో ఆంధ్రా పాలకుల నిరంకుశపాలనకు విముక్తి పేరుతో కార్మికులు ఓట్లతో ఎన్నికైన సంఘం అంతర్గత కలహాలతో కాలం గడిపిందని, ఈసారి వారెవరికీ కాకుండా కొత్త యూనియన్‌కు పట్టం కట్టాలని కార్మికవర్గం ఆలోచిస్తుంది. నిత్యం కార్మికుల పక్షాన ఉంటూ ఏ రాష్ట ప్రభుత్వంతో సంబంధాలు లేకుండా, కార్మికుల సమస్యలే తమ సమస్యలుగా భావించి, వారసత్వ ఉద్యోగాలు, కార్మికులకు సొంత ఇల్లు పథకం అమలు చేస్తారని పూర్తి స్థాయిలో హామీలు ఇచ్చే వారికి ఓట్లు వేద్దామని కార్మికులు భావిస్తున్నట్లు తెలుస్తోంది.

2012లో ఎవరి బలం ఎంత?

- 1998లో సింగరేణిలో గుర్తింపు సంఘం మొదటిసారిగా జరిగాయి. మొదటి, రెండో దఫా (2001)లో కూడా ఏఐటీయూసీ ఐఎన్‌టీయూసీపై విజయం సాధించింది.
- 2003లో ఏఐటీయూసీపై ఐఎన్‌టీయూసీ విజయం సాధించింది.
- 2007లో తిరిగి ఏఐటీయూసీ గెలిచింది.
- 2012లో మాత్రం టీబీజీకేఎస్ గెలిచింది. మొత్తం 11 ఏరియాలలో 2 ఏరియాలు ఏఐటీయూసీ, 2 ఏరియాలు ఐఎన్‌టీయూసీ, హెచ్ఎంఎస్ 2 ఏరియాల్లో విజయం సాధించగా, తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం 5 ఏరియాల్లో విజయం సాధించి గుర్తింపు సంఘంగా ప్రాతినిధ్యం వహించింది.

పరిసరాలల పరిశుభ్రతకు పాటు పడాలి

జీఎం విజయబాబు


చెత్తను తొలగిస్తున్న జీఎం విజయబాబు

యైటింక్లయిన్‌కాలనీ(పెద్దపల్లి జిల్లా): పరిసరాల పరిశుభ్రతలో సింగరేణి సంస్థలోనే ఏరియాను నంబర్‌వన్‌గా నిలపాలని ఆర్జీ–2 జీఎం విజయబాబు పేర్కొన్నారు. మంగళవారం ఓసీపీ–3 కృషిభవన్‌లో ఏర్పాటు చేసిన స్వచ్ఛ పక్వాడలో పాల్గొన్నారు. డాయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో ప్రతి ఒక్కరి సహకారం అవసరమన్నారు. అన్ని గనులు, డిపార్ట్‌మెంట్లు, కార్మిక వాడల్లో పరిశుభ్రతా పక్షోత్సవాను నిర్వహిస్తున్నట్లు వివరించారు. పరిసరాల పరిశుభ్రతతోనే కార్మిక కుటుంబాలు ఆరోగ్యంగా జీవించవచ్చన్నారు. కృషిభవన్‌లో పిచ్చిమొక్కలను తొలగించారు. కార్మికులందరిచే స్వచ్ఛ పక్వాడా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు మొక్కలను నాటారు. కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారి రమేష్, ఎస్ఓటూ జీఎం రవీందర్, ఎఎస్ఓ కరుణాకర్, డీజీఎం పర్సనల్ ఎన్‌వీరావు, ఓసీపీ –3 డీజీఎం బండి వెంకటయ్య, పీఈ దుర్గాప్రసాద్, అసిస్టెంట్ మేనేజర్ రాముడు, సీనియర్ పీఓ చంద్రమౌళితో పాటు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే జీడీకే–7ఎల్ఈపీ గనిలో స్వచ్ఛ పక్వాడ నిర్వహించారు. కార్యక్రమంలో గని మేనేజర్ నర్సింహారావు, ఎస్ఎస్ఓ జానకిరాం, సేఫ్టీ అధికారి రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాలుష్య రహిత సమాజానికి కృషి

కోల్‌బెల్ట్(భూపాలపల్లి జిల్లా): కాలుష్య రహిత సమాజం కోసం సింగరేణి ఉద్యోగులు కృషి చేయాలని భూపాలపల్లి ఏరియా జీఎం కొండయ్య కోరారు. భూపాలపల్లి ఏరియాలో కేంద్ర ప్రభుత్వ స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం రెండవ రోజు స్వచ్ఛ పక్వాడను చేపట్టారు. ఏరియాలోని కేటీకే 1వ గనిలో పరిసరాలను పరిశుభ్రం చేసి పిచ్చి మొక్కలను తొలగించారు. పట్టణంలో ర్యాలీ నిర్వహించగా, సుభాష్ కాలనీలోని స్కౌట్ డెన్‌లో సింగరేణి అధికారులు మొక్కలను నాటారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ సింగరేణివ్యాప్తంగా హరితహారం కార్యక్రమంలో భూపాలపల్లి ఏరియాలో అత్యధికంగా 13 లక్షల మొక్కలను నాటడం, పంపిణీ చేయటం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం పద్మనాభరెడ్డి, ఏరియా పర్సనల్ ఆఫీసర్ డాక్టర్ రాజేంద్రకుమార్ పాల్గొన్నారు.

గుర్తింపు సమరం

సీఐటీయూను గెలిపించాలి

గోదావరిఖని (పెద్దపల్లి జిల్లా): సింగరేణిలో అక్టోబర్ 5న జరిగే గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో సీఐటీయూను గెలిపించాలని యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి కోరారు. మంగళవారం జీడీకే–11వ గనిపై ఏర్పాటు చేసిన గేట్‌మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. సింగరేణిలో దోపిడీ అవకాశవాద సంఘాలను ఓడించాలన్నారు.
సింగరేణి కార్మికుల హక్కుల రక్షణ కోసం నిరంతరం పోరాడుతున్నామని, 6వ వేతన ఒప్పందంలో మూడు ఇంక్రిమెంట్లు సాధించి పెట్టామని తెలిపారు. కొన్ని సంఘాలు కోట్ల రూపాయలు కుమ్మరించి మరోసారి కార్మికులను మోసం చేయడానికి వస్తున్నాయని, అలాంటి సంఘాలను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. సీఐటీయూను ఆదరించి గెలిపిస్తే మరిన్ని హక్కులు సాధిస్తామన్నారు. ఈ గేట్‌మీటింగ్‌లో ఆర్జీ–1 కార్యదర్శి మెండె శ్రీనివాస్, ఉద్దెమారి కనకయ్య, గోపగాని మల్లయ్య, ఎం.రామన్న, ఆనందం, టి.రాజేశం, ఎస్.కొమురయ్య, జి.మొగిళి, చంద్రయ్య, పి.మొండయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కుల సాధనే ధ్యేయం

ట్యూబస్ అధ్యక్షుడు కామిని రాజేశం

రామగిరి(సెంటినరీకాలనీ): కార్మికుల హక్కుల సాధనే ధ్యేయంగా ఏర్పాటు చేసిన యూనియన్ తెలంగాణ బహుజన ఎంప్లాయీస్ యూనియన్ మాత్రమేనని ఆ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కామిని రాజేశం అన్నారు. మంగళవారం ఆర్జీ–3 డివిజన్‌లోని ఓసీపీ–2 ప్రాజెక్టులో ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ గుర్తింపు ఎన్నికల్లో గెలుపొందిన యూనియన్ కేవలం తమ స్వప్రయోజనాల కోసమే పాటుపడిందని కార్మికుల పక్షాన ఏనాడు పని చేయలేదన్నారు. సమావేశంలో నాయకులు నూనె రాజేశం, కండె రాజన్న, శంకర్‌తో పాటు అధిక సంఖ్యలో నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

మెరుగైన వేజ్ బోర్డు సాధిస్తాం

హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్


మాట్లాడుతున్న రియాజ్ అహ్మద్

రెబ్బెన(ఆసిఫాబాద్): బొగ్గు గని కార్మికులకు ప్రయోజనం చేకూరే రీతిలో మెరుగైన వేజ్‌బోర్డును సాధించి తీరుతామని హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ అన్నారు. మంగళవారం బెల్లంపల్లి ఏరియా లోని కైరిగూడ ఓసీపీలో హెచ్ఎస్ఎం ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 10వ వేజ్ బోర్డులో మెరుగైన ఒప్పందం కోసం 8 దఫాల చర్చలు జరిపామన్నారు. పెన్షన్‌తో పాటు సీఎంపీఎఫ్ నిధిని పెంచేందుకు కృషి చేస్తామన్నారు. బొగ్గు గనుల ప్రైవేటీకరణలో భాగంగా యాజమాన్యం 7 రోజుల పనిదినాల ప్రవేశపెట్టే యోచనలో ఉందని దాన్ని హెచ్ఎంఎస్ పూర్తిగా వ్యతిరేకిస్తుందన్నారు. అలాగే సింగరేణిలో పని చేస్తూ అన్‌ఫిట్ అయిన ఆపరేటర్లు, మైనింగ్ సర్దార్లు ఇతర టెక్నికల్ సిబ్బందికి సూటబుల్ జాబ్ ఇప్పించటంలో టీబీజీకేఎస్, ఏఐటీయూసీలు పూర్తిగా విఫలం అయ్యాయని అన్నారు. పదోన్నతితో పాటు కార్మికుల ఇంక్రిమెంట్ సైతం అందేలా కృషి చేస్తామన్నారు. ఇప్పటి వరకు అన్ని యూనియన్లకు గుర్తింపు అవకాశం కల్పించిన కార్మికులు ఒక్కసారి హెచ్ఎంఎస్‌కు అవకాశం కల్పించాలని కోరారు. సుమారు 60 మంది కార్మికులు హెచ్ఎంఎస్‌లో చేరగా వారికి కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో కేంద్రకమిటీ నాయకులు మణిరాంసింగ్, జీవన్‌జోయల్, ఓజియార్, సుదర్శన్, అబ్దుల్ ఖాదర్, అమానుల్లాఖాన్, రీజియన్ నాయకులు గద్దల సత్యనారాయణ, మధూకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాస్ఫూర్తికి నిదర్శనం ధ్యాన్‌చంద్



ధ్యాన్‌చంద్‌కు నివాళులర్పిస్తున్న ఇన్‌చార్జి కలెక్టర్



విజేతలకు బహుమతి ప్రదానం చేస్తున్న రాజవీరు

పెద్దపల్లిఅర్బన్: క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శారీరక ధృఢత్వాన్ని కలిగిస్తాయని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. జాతీయ క్రీడాదినోత్సవం సందర్భంగా మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో వేడుకలు నిర్వహించారు. హాకీ క్రీడాకారుడైన ధ్యాన్‌చంద్ స్ఫూర్తికి నిదర్శనంగా నిలుస్తాడని పేర్కొన్నారు. అద్భుతమైన ఆటతీరుతో దేశానికి కీర్తిప్రతిష్టలు తీసుకురావడంలో కీలకపాత్ర పోషించాడని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. క్రీడల కోసం ప్రతిరోజూ కొంత సమయాన్ని కేటాయించాలని, మానసిక ఎదుగుదలకు క్రీడలు ఎంతగానో తోడ్పడుతాయన్నారు. విద్యార్థులు తమకు నచ్చిన క్రీడల్లో రాణించి, ఉన్నత స్థానాలను అధిరోహించాలని తెలిపారు. కార్యక్రమంలో యువజన, క్రీడాశాఖాధికారి కీర్తిరాజవీర్, ఏవో నాగార్జున, సిబ్బంది, విద్యార్థులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

దేశానికి పేరుతెచ్చే సత్తా మనసొంతం

కొంత ప్రోత్సాహం అందిస్తే దేశానికి పేరు తేగల సత్తాఉన్న క్రీడాకారులు జిల్లాలో ఉన్నారని, అలాంటి క్రీడాకారుల అన్వేషణ కొనసాగిస్తామని జిల్లా యువజన, క్రీడాశాఖాధికారి కీర్తి రాజవీరు అన్నారు. జాతీ య క్రీడా దినోత్సవం సందర్భంగా మంగళవారం ఐటీఐ ఆవరణలో క్రీడాపోటీలు నిర్వహించారు. పిల్లల్లో క్రీడల పట్ల ఉన్న అభిరుచిని గుర్తించి వారికి ల క్ష్యాన్ని నిర్దేశిస్తే వారిలో ఉన్న ప్రతిభను వెలికి తీయోచ్చన్నారు. జిల్లా పశు సంవర్ధకశాఖాధికారి రాజన్న మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో పిల్లల్లో ఆటలపట్ల ఆసక్తి చూపటంలేదని, దేశానికి పేరు తేవడానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. తదనంతరం క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందించారు. కార్యక్రమంలో సహాయ పౌరసంబంధాల శాఖాధికారి వి.శ్రీధర్, క్రీడాకారులు, కోచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఏడిస్తే రాజ్యం బాగున్నట్లే

• ఎంపీ బాల్క సుమన్

సాక్షి,పెద్దపల్లి: కాంగ్రెస్ పార్టీ ఏడిస్తే ఆ రాజ్యం బాగున్నట్లేనని ఎంపీ బాల్క సుమన్ సరికొత్త నిర్వచనం చెప్పారు. రాజ్యం మంచిగ లేకపోతేనే కాంగ్రెస్ పార్టీ సంతోషిస్తుందని, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ఏడుస్తుందంటే రాష్ట్రంలో పాలన బాగున్నట్లేనన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులు పండించిన పంటలు అమ్ముకోవాలన్నా, విత్తనాలు కొందామన్నా పోలీసుల దెబ్బలు తప్పలేదని గుర్తు చేశారు. రైతులకు ఏది అవసరమో స్వయంగా రైతు అయిన కేసీఆర్‌కు తెలుసన్నారు. అందుకే అవసరమైన ప్రాజెక్టులకు రూపకల్పన చేస్తున్నారని చెప్పారు. ఎండిపోతున్న ఎస్‌ఆర్‌ఎస్‌పీకి పునరుజ్జీవం పోయాలనే ఆలోచన కూడా కాంగ్రెస్ నాయకులకు తట్టలేదన్నారు. ప్రపంచంలోనే ఎవరికీ రాని రైతులకు రూ.4 వేలు ఇవ్వాలనే ఆలోచన కేసీఆర్‌కు వచ్చిందని కొనియాడారు. రామగుండం ఎరువుల కర్మాగారం తెరిపించే సత్తా కూడా కాంగ్రెస్‌కు లేకుండా పోయిందన్నారు. తాము కర్మాగారం తెరిపిస్తున్నామని, అంతేకాకుండా రామగుండంలో రూ.6500 కోట్లతో కొత్త పరిశ్రమను స్థాపించబోతున్నామని సుమన్ ప్రకటించారు.

7న టీమాస్ ఫోరం జిల్లా ఆవిర్భావ సదస్సు

గోదావరిఖని(రామగుండం): గోదావరిఖనిలోని కమ్యూనిటీహాల్‌లో వచ్చేనెల 7న నిర్వహించే తెలంగాణ సామాజిక, ప్రజా సంఘాల ఐక్య వేదిక (టీమాస్ ఫోరం) పెద్దపల్లి జిల్లా ఆవిర్భావ సదస్సు విజయవంతం చేయాలని ఫోరం జిల్లా కో–కన్వీనర్ వేల్పుల కుమారస్వామి పిలుపునిచ్చారు. స్థానిక శ్రామికభవన్‌లో మంగళవారం వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. సదస్సుకు రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు, గాయకుడు గద్దర్, విమలక్క, తమ్మినేని వీరభద్రం, జాన్‌వెస్లీ, ప్రొఫెసర్లు కంచె ఐలయ్య, విశ్వేశ్వర్‌రావు, అద్దంకి దయాకర్, జి.నాగయ్య, బి.భిక్షమయ్య తదితరులు హాజరవుతారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఎంబీసీ, వృత్తి సంఘాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్రంలో కుటుంబ, రాచరికపాలన కొనసాగుతుందని, ప్రజాసమస్యలు గాలికివదిలేసి కుటుంబ అభివృద్ధిపై కేసీఆర్ దృష్టిపెట్టారని, అన్యాయాలపై గొంతెత్తున్న వారిని అణగదొక్కుతున్నారన్నారు. చరిత్రలో ఇలాంటి అహంభావ ముఖ్యమంత్రి లేరని, అది కేసీఆర్ దక్కుతుందని తెలిపారు. కేసీఆర్ నియంతపాలనకు వ్యతిరేకంగా ఆవిర్భవించిందే టీమాస్ ఫోరం అన్నారు. కార్యక్రమంలో నాయకులు సీహెచ్.అబ్బన్న, ఎం.రాజమల్లు, కె.రమాదేవి, రాజు, శ్రావణ్, అభిలాష్, దస్తగిరి, రాము, రవీందర్ పాల్గొన్నారు.



రైల్వే ట్రాక్‌కు ఇరువైపులా ఉండే ట్రాక్షన్ టవర్‌లో వరద నీరు నిలిచి దోమలకు స్థావరంగా మారింది. ప్రయాణికులు, ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. – రామగుండం

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9010201669

రోడ్లు ఇలా.. నిమజ్జనం ఎలా?

నవరాత్రులు భక్తుల పూజలందుకు నేందుకు దివి నుంచి భువికి వచ్చిన ఆది దేవుడికి మన రోడ్లతో తిప్పలు తప్పేలా లేవు. ఐదు రోజులుగా ఘన మైన పూజలు అందుకుంటున్న గణనాథుడు కాస్త వీలు చేసుకుని రామగుండం పట్టణ రహదారులను చూస్తేమాత్రం ఆయనకు భయం పట్టుకుంటుందేమో. అంత అధ్వానం గా ఉన్నాయి ఇక్కడ రోడ్లు. నడ వడం కూడా నరకంగానే ఉందని పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గణనాథునికి గుంతల భయం

- తాత్కాలిక మరమ్మ తుకు నోచుకోని రోడ్డు
- పట్టించుకోని పాలకులు, అధికారులు
- సెప్టెంబర్ 3న నిమజ్జన వేడుకలు



గుంతలమయమైన శ్రీభక్తాంజనేయస్వామి ఆలయ రోడ్డు

రామగుండం: గణపతి నవరాత్రోత్సవాలు ఊరూరా ఘనంగా జరుగుతున్నాయి. వాడవాడలా కొలువు దీరిన వినాయకుడిని భక్తులు భక్తితో కొలుస్తున్నారు. నిష్ఠ పూజలతో స్వామివారిని ప్రసన్నం చేసుకు నేందుకు ప్రయత్నిస్తున్నారు. పూజ ల్లో ఏలోటూ రాకుండా చూసుకుంటున్నారు. ఈ క్రమంలో ఇప్ప టికే ఐదు రోజులు గడిచాయి. నిమజ్జన వేడుకలకు మరో నాలుగు రోజులే ఉంది. ఈ క్రమంలో భక్తులు, మండపాల నిర్వాహకులు ఇప్పటి నుంచే వాహనాలు సమకూర్చుకుంటున్నారు. ఇంతవరకు అంతాబాగానే ఉంది. కానీ గణనాథులను తరలించే రోడ్లు మాత్రం భయంకరంగా ఉన్నాయి. భారీగుంతలతో ఇప్పటికే సమాన్యులు ఇబ్బంది పడుతుండగా ఈసారి ఆది దేవునికి కూడా ఆ తిప్పలు తప్పేలా లేవు. రాంగుం డం పట్టణంలోని ప్రధాన రహదారులన్నీ పూర్తిగా శిథిలావస్థలో ఉన్నాయి. ఓవైపు మిషన్ భగీరథ పనులు, మరోవైపు రైల్వే ఫ్లైఓవర్ వంతెన నిర్మాణ పనులు కొనసాగుతుండడంతో పట్టణ రోడ్లన్నీ అస్తవ్యస్తంగా తయారయ్యాయి. నాలుగు రోజులుగా కురుస్తున్న చిరు జల్లులకు పరిస్థితి మరింత అధ్వానంగా తయారైంది. రోడ్లన్నీ బురదతో నిండిపోయాయి. ప్రయాణం నరకప్రాయం గా మారింది. నిమజ్జనం నాటికి వర్షం తగ్గి ఎండకొట్టి నా దుమ్ముతో భక్తులకు అవస్థలు తప్పవు.

అంతర్గత రోడ్లూ అధ్వానమే..

పట్టణంలోని ప్రధాన రహదారులేకాదు అంతర్గత రోడ్లు కూడా అధ్వానంగానే ఉన్నాయి. ద్విచక్రవాహన దారులు కూడా కుదుపు లేకుండా ప్రయాణించేలని పరిస్థితి ఉంది. ప్రధానంగా అబాది రామగుండం వెళ్లే ప్రధాన రహదారి, ముబారక్‌నగర్, రైల్వేగేట్ ఏరియా, అక్బర్‌నగర్, డీ–టైపు క్వార్టర్లు, డైలీ మార్కెట్, పాత బజార్ ఏరియాలతోపాటు జెన్‌కో కాలనీల్లోని అంతర్గత రహదారులన్నీ శిథిలావస్థకు చేరాయి. గణపతి నిమజ్జనోత్సవాల సందర్భంగా భారీ విగ్రహాలను తరలించే వాహనాలు ఈరోడ్లమీదు గా వెళితే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. విగ్ర హాలు కూడా కిందపడితే భక్తుల మనోభావాలు దెబ్బతింటాయని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తు న్నారు. నిమజ్జనానికి మరో నాలుగు రోజుల గడువు ఉన్నందున సంబంధిత అధికారులు, పాలకులు స్పందించి నిమజ్జనం నిర్వహించే సెప్టెంబర్ మూడో తేదీనాటికి కనీసం తాత్కాలిక మరమ్మతులైనా చేప ట్టాలని పట్టణ ప్రజలు, భక్తులు, వినాయక మండ పాల నిర్వాహకులు కోరుతున్నారు.

మరమ్మతు చేయాలని కోరాం..

సెప్టెంబర్ 3వ తేదీన గణేశ్ నిమజ్జన వేడుకలు ఉన్నదృష్ట్యా పట్టణంలోని ప్రధాన రహదారులకు మరమ్మతులు చేపట్టాలని కోరాం. గుంతలు పూడ్చాలని రామగుండం మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం ఇచ్చాం. గతుకుల రోడ్లపై నిమ జ్జనానికి వెళ్లే వాహనాలు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందని పేర్కొన్నాం. జెన్‌కో కాలనీలలో రహదారులతోపాటు వీధి దీపాలపై సంబంధిత అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

– నస్రీన్‌బేగం, కార్పొరేటర్

న్యూస్ బాక్స్

'చీకటిదినం' పోస్టర్ ఆవిష్కరణ

జ్యోతినగర్: ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సెప్టెంబర్ 1 చీకటి దినమని తెలంగాణ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు శంకరయ్య, సుబ్బని తిరుపతి వెల్లడించారు. ఎన్టీపీసీ పర్మ నెంట్ టౌన్‌షిప్‌లోని ప్రభుత్వ పాఠశాలలో చీకటిదినం పోస్టర్‌ను మంగళ వారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ ఒకటో తేదీన ఉద్యోగ, ఉపాధ్యాయులు సామూహిక సెలవు నిర్ణయంలో భాగంగా అందరూ విధిగా క్యాజువల్ లీవ్ పెట్టి జిల్లా కేంద్రంలో చేపట్టే నిరసన కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయు లు విద్యాసాగర్, కంధర్‌రెడ్డి, రాజమౌళి, రఘు తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జనానికి తరలిన గణనాథులు

పాలకుర్తి: కేశోరాం సిమెంట్ కర్మాగారంలోని సివిల్, అకౌంట్స్ విభాగాల్లో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిష్ఠించిన గణనాథులు మంగ ళవారం నిమజ్జనానికి తరలారు. స్టాఫ్ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయ కుడిని కూడా నిమజ్జనానికి తరలించారు. ఈసందర్భంగా ప్లాంట్ హెడ్ శివ నాగేశ్వరరావు, హెచ్‌ఆర్ మేనేజర్ కేవీఎస్.రావు, సివిల్ మేనేజర్ శ్రీనాథ్‌కు మార్‌తోపాటు వివిధ విభాగాల అధికారులు ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఐదు రోజులు విశేష పూజలందుకున్న గణనాథులను డప్పు వాయిద్యాలతో నృత్యాలు చేస్తూ ప్రత్యేక వాహనాల్లో సమీపంలోని గోదావరి నదికి తీసుకెళ్లి నిమజ్జనం చేశారు.

మల్యాలపల్లిలో హరితహారం

రామగుండం: రామగుండం కార్పొరేషన్ 49వ డివిజన్ పరిధిలోని మల్యా లపల్లి గ్రామంలో మంగళవారం హరితహారం నిర్వహించారు. ఏవో అలివేని రైతులతో వ్యవసాయ భూముల్లో ముమ్మరంగా టేకు మొక్కలను నాటించారు. స్థానిక కార్పొరేటర్ కోదాటి ప్రవీణ్ సహకారంతో హరిత హారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం సీజన్లవారీగా సాగు చేయాల్సిన పంటలు, వినియోగించాల్సిన ఎరువులు, సాగులో మెలకువలు, ఆధునిక సాగువిధానాలు, యాంత్రీకరణ తదితర అంశాలు రైతులకు వివరించారు. కార్యక్రమంలో నారాయణ, దాముక రాములు, రవి, ప్రసాద్, కోదాటి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

'ఎంపీని విమర్శిస్తే ఊరుకోం'

యైటింక్లయిన్‌కాలనీ: మెడికల్ కాలేజీ కోసం ఎంపీ బాల్క సుమన్‌ను విమర్శిస్తే ఊరుకోబోమని రామ గుండం కార్పొరేషన్ మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ అన్నారు. స్థానిక ప్రెస్‌భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. పారిశ్రామిక ప్రాంతం లో మెడికల్ కళాశాల ఏర్పాటు దిశగా ప్రభుత్వం అడుగు లు వేస్తోందన్నారు. దీనిభాగంగా పెద్దపల్లి ఎంపీ బాల్క సుమన్ ఇప్పటికే సింగరేణి, ఎన్టీపీసీ అధికారులతో కోఆరి ్డనేషన్ సమావేశం నిర్వహించారని గుర్తుచేశారు. రామ గుండం కార్పొరేషన్ అభివృద్ధి కోసం రూ.100 కోట్లు తీసుకువచ్చారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న కాలంలో రామగుండం ప్రాంతానికి ఎన్ని నిధులు మంజూరు చేశారని ప్రశ్నించారు. ప్రాజెక్టులు పూర్తయితే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందనే భయంతో కాంగ్రెస్ నాయకులు ప్రజాభిప్రాయ సేకరణను అడ్డుకుంటున్నా రని విమర్శించారు.

రూ.6,500 కోట్లతో ఇండస్ట్రియల్ కారిడార్

రూ.6,500 కోట్లతో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేసేందుకు పెద్దపల్లి ఎంపీ బాల్క సుమన్ కృషి చేస్తున్నా రని లక్ష్మీనారాయణ తెలిపారు. భూసేకరణ కోసం ప్రభు త్వం చర్యలు ప్రారంభించిందని పేర్కొన్నారు. ఈమేరకు అన్ని శాఖలతో సమావేశాలు జరిగాయని తెలిపారు. ఈప్రాంత అభివృద్ధికి కష్టపడుతున్న ఎంపీపై విమర్శలు చేయడం మానుకోవాల నిసూచించారు. సమావేశంలో డెప్యూటీ మేయర్ సాగంటి శంకర్, కార్పొరేటర్లు నార దాసు మారుతి, కొండ్ర స్టాలిన్‌గౌడ్, కుంట సాయి, వనం శివానందం, కోఆప్షన్ సభ్యుడు చెరుకు బుచ్చిరెడ్డి, కార్పొ రేషన్ అధ్యక్షుడు దీటి బాలరాజు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మేయర్ లక్ష్మీనారాయణ

లోకల్ వాయిస్

దళితులకు పరిహారం చెల్లించాలి



మేడిపల్లి ఓపెన్‌కాస్టు బాధిత గ్రామమైన లింగాపూర్‌లోని ఎస్సీ కాలనీని సురక్షిత ప్రాంతానికి తర లించాలి. ఓబీ కుప్ప లకు ముప్పుకు గురయ్యే కాలనీని గుర్తించిన అధికారు లు పూర్తి స్థాయిలో పరిహారాలు చెల్లించ లేదు. మొదటి విడతలో పరిహారాలు చెల్లించారు. మిగతా బకాయిలు చెల్లించి, పునరావాసం కల్పించి సింగరేణి దళితు లను ఆదుకోవాలి.

– ఇరికిళ్ల శంకరయ్య, లింగాపూర్

వెండితెర



వీఐపీ 2
శ్రీనివాస(ఫోన్–241688)
11:30, 2:30, 6:30, 9:30.

అర్జున్‌రెడ్డి
రాజేశ్(ఫోన్–244807)
11:00, 2:00, 6:00, 9:15.

ఫిదా
న్యూఅశోక(ఫోన్– 244885)
11:30, 2:30, 6:00, 9:00.

జయ జానకి నాయక
ఊర్వశి(ఫోన్–244885)
11:30, 2:30, 6:00, 9:00.

గణపతికి ఘనమైన పూజలు



పూజలు నిర్వహిస్తున్న మేయర్ లక్ష్మీనారాయణ



రమేశ్‌నగర్‌లో పూజలు చేస్తున్న కార్పొరేటర్లు

గోదావరిఖనిటౌన్/కోల్‌సిటీ: గణపతి నవరాత్రి ఉత్సవాలు రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఘనంగా జరుగుతున్నాయి. ఐదోరోజు మంగళవారం భక్తులు స్వామివారికి ఘనంగా పూజలు చేశారు. గోదావరిఖని రమేశ్ నగర్‌లో మహాభళి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షుడు కాల్వ లింగస్వామి, కార్పొరేటర్లు మహంకాళి స్వామి, బొంతల రాజేశ్, బక్కి రాజకుమారి, కిషన్ నామకులు ఎండీ.ముస్తాఫా పూజలు చేసి నైవేద్యం సమర్పించారు. రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 21వ డివిజన్ మారుతినగర్‌లో వినాయకుడికి నగర మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ పూజలు నిర్వహించారు. ఆయన వెంట కార్పొరేటర్లు మేకల శారద, సమ్మయ్య, నారాయణదాసు మారుతి, శివానందం, చుక్కల శ్రీనివాస్, కుంట సాయి, కోఆప్షన్ సభ్యుడు చెరుకు బుచ్చిరెడ్డి, టీఆర్‌ఎస్ నాయకుడు దీటి బాలరాజు ఉన్నారు.



దీపోత్సవంలో పాల్గొన్న మహిళలు

సహస్ర దీపారాధన

యైటింక్లయిన్‌కాలనీ: గణపతి నవరాత్రోత్సవాల్లో భాగంగా ఐదోరోజు మంగళవారం యైటింక్లయిన్‌కాలనీలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక ఎన్‌సీ క్వార్టర్స్‌లోని వరసిద్ధి వినాయక మండలి వద్ద సహస్రదీపారాధన చేశారు. కార్యక్రమంలో సేవా అధ్యక్షురాలు సుచిత్రారాణివిజయబాబు, ఎస్‌ఓటూ జీఎం రవీందర్, డీజీఎం ఎన్‌వీ.రావు, రామకృష్ణ, పీవో రమేశ్, పీఈ దుర్గాప్రసాద్, సర్వే అధికారి హన్మంతరావు, వర్క్‌షాప్ డీజీఎం సూర్యదాస్, ఎస్‌ఈ రాంరెడ్డి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్థానిక అల్లూర్‌రోడ్‌లోని వినాయక మండపం వద్ద అన్నదానం చేశారు.

ఎంపీపీకి వినతి

రామగుండం: తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సాక్షరభారత్ మం డల కోఆర్డినేటర్ మోసం కరుణ ఆధ్వర్యంలో గ్రామ కోఆర్డినేటర్లు మంగళవారం నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా కరుణ మాట్లాడుతూ జిల్లా సంఘం పిలుపు మేరకు మూడు రోజులు నిరసన తెలుపనున్నట్లు పేర్కొన్నారు. వినతిపత్రాన్ని ఎంపీపీ ఆడెపు రాజేశం, ఎంపీడీవో ఆకుల సంజీవరావుకు వేర్వేరుగా అందజేశారు.

రౌడీషీటర్ల బైండోవర్

పాలకుర్తి: బసంత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ని తొమ్మిది మంది రౌడీషీటర్లను పోలీసులు మంగళవారం బైండోవర్ చేశారు. బసంత్‌నగర్‌కు చెందిన చల్లూరి భాస్కర్, కేర్ల తిరుపతి, తుంగ సంజీవ్, గాలిపెల్లి తిరుపతి, సూర రవి, వడ్డెపల్లి మల్లేశ్, పొన్నం సతీశ్‌ను పాలకుర్తి తహసీల్దార్ కిషన్‌ప్రసాద్ ఎదుట, సుద్దాల సురేశ్, సుద్దాల శేఖర్‌ను పెద్దపల్లి తహసీల్దార్ అనుపమ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్సై విజయేందర్ వివరించారు.

బస్సు ఢీకొని విద్యార్థికి గాయాలు

గోదావరిఖనిటౌన్: గోదావరిఖని మార్కండేయకాలనీలోని కృష్ణవేణి పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న సాయిరాంకీని మంగళవారం ఓ ప్రయివేటు కళాశాల బస్సు ఢీకొట్టింది. ఈ సంఘటనలో సాయిరాం తీవ్రంగా గాయపడ్డాడు. మద్యం మత్తులో ఉన్న డ్రైవర్ బస్సును అతివేగంగా నడుపడంతోనే ఈ ప్రమాదం జరిగిందని విద్యార్థి బంధువులు ఆరోపించారు. డ్రైవర్‌ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. వన్‌టౌన్ పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నగరాన్ని పరిశుభ్రంగా ఉంచండి

జాన్‌శ్యాంసన్

కోల్‌సిటీ: రామగుండం నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి నిరంతరం సేవలందించాలని పారిశుధ్య కార్మికులకు మున్సిపల్ కమిషనర్ డి.జాన్‌శ్యాంసన్ సూచించారు. గోదావరిఖని చౌరస్తాలోని పోచమ్మగుడి సమీపంలో కార్మిక సంఘాల నాయకులు, పారిశుధ్య కార్మికులతో మంగళవారం మాట్లాడారు. అన్ని మతాలకు చెందిన కార్మికులకు వారి పండుగలప్పుడు అడ్వాన్స్‌గా వేతనం చెల్లించడానికి, కౌన్సిల్ సమావేశంలో ఈ అంశాన్ని పొందుపరుస్తామని వెల్లడించారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పారిశుధ్య విభాగంలో పని చేస్తున్న 40 మంది డ్రయిన్‌క్లీనర్లకు సబ్బులు, చెప్పులు, గ్లౌజ్‌లు, షూస్, రేడియం జాకెట్లు, బెల్లం తదితర వస్తువలను కమిషనర్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు నడిపెల్లి మురళీధర్‌రావు, వై.యాకయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కిశోర్‌కుమార్ పాల్గొన్నారు.



వస్తువులు అందిస్తున్న కమిషనర్

పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలి

ఎన్టీపీసీ ఎస్సై చంద్రకుమార్

జ్యోతినగర్: కుల, మత భేదాలు లేకుండా ప్రజలందరూ పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఎన్టీపీసీ ఎస్సై చంద్రకుమార్ సూచించారు. స్థానిక టీవీ గార్డెన్స్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన పీస్ కమిటీ సమావేశంలో మాట్లాడారు. ప్రజలందరూ శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలన్నారు. గణేశ్ నవరాత్రోత్సవాలను ఆధ్యాత్మికంగా నిర్వహించుకోవాలన్నారు. వినాయక మండపాల్లో ప్రమాదాలు జరుగకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. వినాయకులను ఒకేరోజు నిమజ్జనానికి తీసుకెళ్లేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. రాత్రి సమయాల్లో మండపాల వద్ద నిర్వాహకులు ఉండాలన్నారు. డీజే సౌండ్‌ను నిషేధించామని తెలిపారు. సమావేశంలో ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని మతాలకు చెందిన ప్రతినిధులు, గణేశ్ మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరిహారం

పాలకుర్తి: మండలంలోని కొత్తపల్లి గ్రామ స్టేజీ వద్ద సోమవారం టిప్పర్ ఢీకొని దుర్మరణం చెందిన ఇట్టవేని కుమార్ కుటుంబానికి పరిహారం ఇచ్చేందుకు కంపెనీ ప్రతినిధులు అంగీకరించారు. ఈమేరకు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బయ్యపు మనోహర్‌రెడ్డి, నాయకులు మల్లెత్తుల శ్రీనివాస్, ఉప్పరి శ్రీనివాస్‌తోపాటు కంపెనీ ప్రతినిధుల మధ్య మంగళవారం జరిగిన చర్చలు ఫలించాయి. మృతుని కుటంబానికి రూ.2.5 లక్షలు, ఇదే ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన గోంద్ర లింగయ్యకు రూ.50 వేలు చెల్లించేందుకు అంగీకారం కుదిరినట్లు మృతుడి కుటంబసభ్యులు తెలిపారు. చర్చల అనంతరం మృతదేహానికి పెద్దపల్లి ప్రభుత్వ ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. మృతుడి తండ్రి సదయ్య గల్ఫ్ నుంచి హుటాహుటిన బయలుదేరి

Zone Guide

పీఆర్టీయూ జిల్లా కార్యదర్శిగా తిరుపతి



పాలకుర్తి: పీఆర్టీయూ జిల్లా కార్యదర్శిగా పాలకుర్తి మండలం ఈసాలతక్కళ్ళపల్లి గ్రామ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు మిట్టపెల్లి తిరుపతి ఎన్నికైనట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు కర్రు సురేష్, ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు తెలిపారు.

ఉపాధ్యక్షుల నియామకం



రామగుండం: ఇటీవల జిల్లా కేంద్రంలో జరిగిన పీఆర్టీయు సమావేశంలో అంతర్గాం మండల పరిధి నుంచి ఇద్దరు ఉపాధ్యాయులకు జిల్లా కమిటీలో చోటు దక్కింది. ఇందులో పొట్యాల జెడ్పీహెచ్‌ఎస్‌లో విధులు నిర్వహిస్తున్న జొన్నల రవీందర్, బ్రాహ్మణపల్లి యూపీఎస్‌లో విధులు నిర్వహిస్తున్న ఎన్.రామలక్ష్మిని జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించారు.

బురద రోడ్డుపై వరినాట్లు



కోల్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 29వ డివిజన్‌లో బురద రోడ్డుపై కాలనీవాసులు మంగళవారం వరినాట్లు వేసి నిరసన తెలిపారు. డివిజన్ కార్పొరేటర్, కార్పొరేషన్ అధికారులు మరమ్మతు చేపట్టడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మద్దెల దినేశ్, కన్నూరి దామోదర్, వెంకటేశ్, దొంత కవిత, లక్ష్మి, రవి, నాగరాజు, విమల, ధర్మలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

భవాని
అంశం : ప్రత్యేక కార్యక్రమాలు
ఎంఈవో, రామగుండం



ప్రశ్న: ఈ విద్యాసంవత్సరానికి అడ్మిషన్లు ఎలా ఉన్నాయి?
జవాబు: గతేడాదితో పోల్చితే ఈ విద్యాసంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు 15 శాతం పెరిగాయి.
ప్రశ్న: అడ్మిషన్లు కోసం ఏఏ కార్యక్రమాలు చేపట్టారు?
జవాబు: ఈ విద్యాసంవత్సరం అడ్మిషన్ల కోసం పోషకులతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటుచేశాం. బడిబాట కార్యక్రమం బాగా పనిచేసింది. ఉపాధ్యాయులు విద్యార్థుల ఇంటివద్దకు వెళ్లి అవగాహన కల్పిస్తున్నారు. ఇప్పటికి అడ్మిషన్లు అవుతున్నాయి.
ప్రశ్న: విద్యార్థులకు ఏఏ సదుపాయాలు కల్పిస్తున్నారు?
జవాబు: ప్రభుత్వం అందిస్తున్న ఉచిత యూనిఫాం, పుస్తకాలు, మధ్యాహ్న భోజనంతో పాటు ఉత్తమ విద్యార్థులకు ప్రైవేటు సంస్థలతో ప్రత్యేక ప్రోత్సాహాలు అందిస్తున్నాం. విద్యార్థులకు పాఠశాలల్లో పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పిస్తున్నాం. దీంతో అడ్మిషన్లు పెరిగాయి.
ప్రశ్న: విదార్థులకు ఇంకా ఏఏ రంగాలలో రాణించేందుకు కృషి చేస్తున్నారు ?
జవాబు: ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా విద్యతో పాటు క్రీడలు, సైన్స్ ప్రత్యేక కార్యక్రమాలు, సాంస్కృతి రంగాల్లో రాణించేందుకు కృషిచేస్తున్నాం. ప్రభుత్వాధికారులు ఇచ్చిన టార్గెట్ ప్రకారం అన్నిరంగాల్లో రాణించేందుకు ప్రోత్సహిస్తున్నాం. ప్రైవేటు విద్యాసంస్థలకు ధీటుగా విద్యనందిస్తున్నాం.



కమాన్‌పూర్ మండలం రొంపికుంటలోని ప్రధాన రహదారి పక్కన ఉన్న డ్రెయినేజీలో మంచినీటి కుళాయి ఉండడంతో తాగునీరు కలుషితమవుతోంది. గ్రామస్తులు రోగుల బారిన పడకముందే కుళాయిని సరిచేయాలి.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9440381258

మంథనికి 'మాతాశిశు' ఆస్పత్రి

- 50 పడకల సామర్థ్యంతో నిర్మాణం
- రూ.7 కోట్ల అంచనాలు

మంథని: నేను రానుబిడ్డో అనే పరిస్థితులు మారిపోయాయి. ఆస్పత్రుల్లో సౌకర్యాలు మెరుగుపరుస్తూ ప్రైవేటు కంటే ప్రభుత్వ ఆస్పత్రులు నయం అనే నమ్మకాన్ని ప్రభుత్వం కల్పించే ప్రయత్నాలు మొదలు పెట్టింది. ఆసుపత్రుల్లోని ఒక్కో మంచానికి ఐదువేల చొప్పున కేటాయించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అలాగే రోగులకు అసౌకర్యం కల్గకుండా పలుసౌకర్యాలను సర్కారు ఆస్పత్రుల్లో ప్రభుత్వం కల్పిస్తుండడంతో ఇటీవల కాలంలో ప్రభుత్వాస్పత్రులు రోగులతో కిటకిటలాడుతున్నాయి. పైగాకేసీఆర్ కిట్లపంపిణీతో సర్కారు దవాఖానాలో ప్రసవాలూ పెరిగాయి. పురాతన కాలం నాటి భవనం కావడంతో మంథని సామాజిక వైద్యశాల శిథిలావస్థకు చేరింది. ప్రస్తుతం 30 పడకలే ఉండడంతో ఇబ్బంది ఎదురౌతుంది. ఐతే ఆస్పత్రికి 50 పడకలతో నూతన నిర్మాణానికి ఇటీవలనే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు.అంతేగాకుండా రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా రాష్ట్రంలో ప్రతిపాదించిన ఐదు కొత్త ఆస్పత్రుల్లో మంథనికి చోటుదక్కింది. తల్లీబిడ్డ సంరక్షణ ఆస్పత్రుల నిర్మాణంలో భాగంగా మంథనిలో 50 పడకల ఆస్పత్రి నిర్మించనున్నారు. రూ.7కోట్లు కేటాయించడంతో మంథని ఆసుపత్రికి మంచి రోజులు వచ్చాయి. సాధారణ వైద్యసేవలతో పాటు మతాశిశు సంరక్షణకు ప్రత్యేకంగా ఆస్పత్రి మంజూరు కావడంతో ఈ ప్రాంతంలో సర్కారు



మంథని సామాజిక వైద్యశాల

వైద్యసేవలు విస్తరించనున్నాయి, ఇప్పటికే వివిధ రంగాల వైద్య నిపుణుల సేవలు అందుబాటులోకి వచ్చాయి. ప్రస్తుతం కొనసాగుతున్న ఆస్పత్రిని కూల్చి వేత దానిస్థానంలోనే నూతన ఆస్పత్రి నిర్మించాలని ఆసుపత్రి అభివృద్ధి కమిటీ తీర్మానం చేసింది. అలాగే సీమాంక్ భవనంపైన మరో ఆసుపత్రిని ర్మిస్తే ఎలా ఉంటుందని ఆశాఖ అధికారులు ఆలోచిస్తున్నారు.

న్యూస్ బాక్స్

జీపీ భవన నిర్మాణాలకు నిధులు మంజూరు

ముత్తారం: మండలంలోని ఇప్పలపల్లి(రామకృష్ణాపూర్), సీతంపేట గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు ఇన్‌చార్జి ఎంపీడీవో విజయ్‌కుమార్ తెలిపారు. మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రెండు గ్రామ పంచాయతీల భవనాల నిర్మాణాలకు ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా ఒక్కొక్క భవనానికి రూ.13లక్షలు మంజూరు చేసినట్లు వివరించారు.

చార్జింగ్ హ్యాండ్ స్ప్రేయర్లు పంపిణీ

ముత్తారం: ముత్తారం సింగిల్‌విండో కార్యాలయంలో రైతులకు చార్జింగ్ హ్యాండ్ స్ప్రేయర్లను పీఏసీఎస్ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ ఈ స్రేయర్లు చార్జింగ్‌తోపాటు మాన్యువల్ పద్ధతిలో పనిచేయడం వల్ల రైతులకు ఎంతో ఉపయోగపడుతాయని వివరించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ గట్టు రమేశ్, డైరెక్టర్ చిందం సదానందం, సీఈవో దాసరి ప్రసాద్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్‌రెడ్డి పాల్గొన్నారు.

'రామకృష్ణను ఎన్నుకోవడం హర్షణీయం'

కమాన్‌పూర్: పీఆర్‌టీయూ జిల్లా కార్యదర్శిగా మండలంలోని రొంపికుంట పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న బి.రామకృష్ణను ఎన్నుకోవడం హర్షణీయమని పీఆర్‌టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు మారెల్లి శ్రీనివాస్‌రెడ్డి, నాంపెల్లి రాజ్‌కుమార్ అన్నారు. రామకృష్ణ గతంలో మండల, జిల్లా కార్యవర్గ సభ్యులుగా పనిచేశారని, ఉపాధ్యాయుల సర్వీస్ సంబంధిత అంశాలపై మంచి అవగాహన వ్యక్తి కావడం అభినందీయమన్నారు. నాయకులు తిరుపతి, స్వరూప, శంకర్, రాజమొగిలి పాల్గొన్నారు.

విధుల్లో చేరని డెప్యూటీ తహసీల్దార్

కమాన్‌పూర్: పెద్దపల్లి సివిల్ సప్లయి డెప్యూటీ తహసీల్దార్‌కు పనిచేస్తున్న పెరుమాండ్ల వినయ్‌ని కమాన్‌పూర్ డెప్యూటీ తహసీల్దార్‌గా ఇటీవల కలెక్టర్ బదిలీ చేశారు. బదిలీ అయి నాలుగు రోజులు గడుస్తున్నప్పటికీ ఇంకా ఇక్కడ విధుల్లో చేరలేదు. ఇక్కడ డెప్యూటీ తహసీల్దార్‌గా పనిచేసిన కరివికొండ రమేశ్ పెద్దపల్లికి బదిలీ అయ్యారు. మండలంలో ప్రస్తుతం డెప్యూటీ తహసీల్దార్ లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

చిన్నారులకు రుబెల్లా వ్యాక్సిన్ వేయించాలి

డీఎంఅండ్‌హెచ్‌వో యశోద

ముత్తారం: చిన్నారుల్లో సోకే ప్రాణాంతకమైన రుబెల్లా వ్యాధి నిర్మూలనకు ప్రతీ ఒక్కరికీ మీజిల్స్ వ్యాక్సిన్ వేయించాలని డెప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో యశోధ అన్నారు. మండలంలోని లద్నాపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం నిర్వహించిన రుబెల్లా వ్యాక్సినేషన్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. 9 నుంచి 15 ఏళ్ల లోపు 1255 మంది చిన్నారులు ఉన్నట్లు గుర్తించామన్నారు. మండలంలోని కేశనపల్లి, తెనుగుపల్లి, దరియాపూర్, పోతారం, హరిపురం, మైదంబండ, సర్వారం, మచ్చుపేట, లక్కారం, ఖాజీపల్లి, ఆదివారంపేట, లద్నాపూర్, రాజాపూర్ గ్రామాల్లోనే అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు టీకాలు వేశారు. కార్యక్రమంలో హెచ్‌ఈ తిరుపతిరెడ్డి, హెచ్‌ఈవో నాగేంద్రం, పీహెచ్ఎన్ నాగలక్ష్మి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



వ్యాక్సిన్ వేస్తున్న డీఎంఅండ్‌హెచ్‌వో యశోద

సాక్షరభారత్ కోఆర్డినేటర్ల నిరసన

కమాన్‌పూర్: మండలంలో పనిచేస్తున్న సాక్షరభారత్ గ్రామ కోఆర్డినేటర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వీసీవోలు మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్నా వేతనాలు సక్రమంగా ఇవ్వడం లేదన్నారు. వేతనాలు పెంచి రెగ్యులర్ చేయాలని, హెచ్‌ఆర్ పాలసీ అమలు పర్చాలని, ప్రమాదబీమా వసతి కల్పించాలని, కేంద్రాలను గ్రంథాలయాలుగా మార్చాలని తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీవోకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పర్వతాలు, స్వప్న, శ్రీమతి, శైలజ, సంధ్యారాణి, వినోద, పద్మ, జ్యోతి, జ్యోత్స్న, సుదర్శనం తదితరులు పాల్గొన్నారు.

ముత్తారం: తమ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నందుకు నిరసనగా సెప్టెంబర్ 1న సామూహికంగా సమ్మె చేపడుతున్నామని ఎంపీడీవో విజయ్‌కుమార్‌కు మంగళవారం సాక్షరభారత్ కోఆర్డినేటర్లు నోటీసు అందజేశారు. కార్యక్రమంలో మండల కోఆరినేటర్‌తో పాటు గ్రామ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.



ఎంపీడీవోకు వినతిపత్రం ఇస్తున్న వీసీవోలు

లోకల్ వాయిస్

పశువైద్యశాల నిర్మించాలి



రామగిరి మండలం కల్వచర్లలో నిర్మించ తలపెట్టిన పశువైద్యశాల నిర్మాణాన్ని ప్రారంభించకపోవడంతోపాటు పశు సంరక్షణకు వేసిన స్టాండ్‌ను వృథాగా వదిలి వేశారు. దీంతో గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సం బంధిత అధికారులు పశువైద్య కేంద్ర నిర్మాణాన్ని ప్రారంభించి సేవలు అందించాలి.

- ఒర్రె శ్రీనివాస్, కల్వచర్ల

రేషన్ కార్డు మంజూరు చేయాలి



రామగిరి మండలం కల్వచర్లలో తాము పుట్టినప్పటి నుంచి నివాసం ఉంటున్నా ఇంతవరకు రేషన్ కార్డు ఇవ్వకుండా అధికారులు జాప్యం చేస్తున్నారు. వెంటనే రేషన్ కార్డు మంజూరు చేసి ఇబ్బందులు తీర్చాలి.

- బూస సురేశ్, కల్వచర్ల



వీఐపీ2
శ్రీనివాస(ఫోన్–241688)
అర్జున్‌రెడ్డి
రాజేశ్(ఫోన్–244807)
ఫిదా
న్యూఅశోక(ఫోన్– 244885)
జయ జానకి నాయక
ఊర్వశి(ఫోన్–244885)
కమాన్‌పూర్
లై
వెంకటేశ్వర
11:00, 2:00, 6:00, 9:00.

వాహనాలు సీజ్

కమాన్‌పూర్: గుండారం గ్రామ శివారు సర్వే నెం.256లో గల ప్రభుత్వ భూమిలో అనుమతి లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్న వాహనాలను మంగళవారం పట్టుకుని సీజ్ చేసినట్లు తహసీల్దార్ రాజమణి తెలిపారు. మట్టిని జేసీబీతో తవ్వి ట్రాక్టర్లతో తరలిస్తున్నారని వచ్చిన సమాచారం మేరకు పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అలాగే కమాన్‌పూర్ ఎక్స్ రోడ్డువద్ద అనుమతి లేకుండా వేస్తున్న బోరు వాహనాన్ని పట్టుకుని సీజ్ చేసినట్లు తహసీల్దార్ తెలిపారు.



కూరగాయల మార్కెట్ వినాయకుని వద్ద ఎమ్మెల్యే పూజలు



గుండారంలో గణపయ్యకు పూజలు చేస్తున్న భక్తులు



మచ్చుపేటలో ఏర్పాటు చేసిన బాలగణపతి

ఐదోరోజు పూజలందుకున్న ఆదిదేవుడు

మంథని/కమాన్‌పూర్/ముత్తారం/సెంటినరీకాలనీ: గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐదో రోజు మంగళవారం ఆది దేవుడికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపయ్యకు ఇష్టమైన వంటకాలను వండిపెట్టి చల్లంగా చూడాలని వేడుకున్నారు. మంథని కూరగాయల మార్కెట్ గణేషుడి వద్ద ఎమ్మెల్యే పుట్ట మధు, బోయిన్‌పేట వినాయకుడి వద్ద సర్పంచ్ పుట్ట శైలజ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గాంధీచౌక్ గణనాథుడికి మంగళవారం రాత్రి 121 దీపాలను వెలగించి ప్రత్యేక పూజలు చేసారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు వొల్లాల అశోక్ గుప్తా, జ్యోతి ,వడ్లకొండ సమ్మక్క, కొమురోజు ప్రమీల,రేపాల ఉమా తదితరులు పాల్గొన్నారు. మచ్చుపేటలోని హన్‌మాన్ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన బాల వినాయకుడి విగ్రహం ఆకట్టుకుంటోంది. చిన్నగా ఉన్న బాలగణపతి విగ్రహం విద్యుత్ కాంతుల వెలుగులో మైమరిపిస్తోంది. బాలగణపతికి భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. సెంటినరీకాలనీలోని జోన్–1లో సిద్ది వినాయక మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడు భక్తులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాడు. మండలంలోనే 12 అడుగు భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి రోజు ప్రత్యేక అలంకరణ చేస్తూ పలువురిని ఆకట్టుకుంటోంది.



సెంటినరీకాలనీలో ఏర్పాటు చేసిన12 అడుగుల గణనాథుడు

మదర్‌థెరిసా స్ఫూర్తితో ముందుకు సాగాలి

- ఆస్పత్రిలో సమస్యలు ఉండొద్దు
- అభివృద్ధి కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే పుట్ట మధు

మంథని: కుష్టు రోగులను ముద్దాడిన మదర్‌థెరిసాను ఆదర్శంగా తీసుకుని వైద్యులు ముందుకు సాగాలని మంథని ఎమ్మెల్యే పుట్ట మధు సూచించారు. మంథని సామాజిక వైద్యశాలలో ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ప్రభుత్వం ఆస్పత్రుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఆస్పత్రిలో మంచానికో రూ.5వేలు కేటాయించి రోగులకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకునేందుకు ముందుకు సాగుతుందన్నారు. వచ్చే రెండు నెలల్లో సర్కారు ఆస్పత్రుల పనితీరు మరింత మెరుగుపడుతుందని తెలిపారు. పేదవారు ఎక్కువ సంఖ్యలో వచ్చే రోగులకు అసౌకర్యం కలగడం నాకిష్టముందని అన్నారు. ఆస్పత్రిలో పదేపదే వచ్చే సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రధానంగా ఆస్పత్రిలో విద్యుత్ సమస్య కనిపిస్తోందని, అవసరమైతే కొత్తగా విద్యుద్దీకరణ చేయాలన్నారు. ఆస్పత్రి నిధుల నుంచి డబ్బులు సరిపోకుంటే పుట్ట లింగమ్మ ట్రస్టు ద్వారా సాయం అందిస్తామన్నారు. మరికొన్ని నెలల్లో రూ.8కోట్ల 50 పడకల ఆస్పత్రి నిర్మించనున్నామని, అంతవరకు భవనాన్ని వినియోగించుకోవాలన్నారు. ఆస్పత్రిలో హైడ్రోసిల్, పైల్, అపెన్‌డెక్స్ ఆపరేషన్లు చేసేందుకు ప్రత్యేక వైద్యుడు అందుబాటులో ఉన్నాడని తెలిపారు. అలాగే మహిళ, పిల్లల, మత్తు, ఇతర విభాగాలకు ప్రత్యేక వైద్య సేవలు ఉన్నాయన్నారు. వైద్యుల విశ్రాంతి గదితోపాటు ఇతర సౌకర్యాలపై తీర్మాణం చేశారు. పాత ఆస్పత్రి భవనాన్ని కూల్చివేసి, సీమాంక్‌లో సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. వైద్యులు విధులకు సకాలంలో రావాలని సూచించారు. అనంతరం రోగుల వార్డులను సందర్శించారు. మెకాళ్ల నొప్పుల మందులు లేవంటున్నారని ఓ రోగి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వైద్యుల తీరు బాగాలేదని మరో రోగి తల్లి ఎమ్మెల్యే ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమీక్షలో ఆస్పత్రి ఇన్‌చార్జి వైద్యుడు శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ పుట్ట శైలజ, ఎంపీపీ ఏగోళపు కమల, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొండ శంకర్, వైద్యులు ఆగంతం నరేశ్, వెంకటేశ్వర్లు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మధు

Zone Guide

నేడు గణపతి హోమం

ముత్తారం: ముత్తారం మండలం లద్నాపూర్ శ్రీదేవి భూదేవి సహిత గోదారంగనాయక, శివనాగేంద్ర ఆలయంలో గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని బుధవారం గణపతి హోమం నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు సముద్రాల శ్రీనివాసాచార్యులు తెలిపారు. సమీప గ్రామాల ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నేటి నుంచి ఇంటింటా సర్వే

కమాన్‌పూర్: భూసమగ్ర సర్వేలో భాగంగా గ్రామాల్లో మిగిలిపోయిన రైతుల నుంచి భూముల వివరాలు తీసుకునేందుకు బుధవారం నుంచి ఇంటింటా సర్వే నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ రాజమణి తెలిపారు. గ్రామాల్లో రెవెన్యూ అధికారులు పర్యటిస్తున్నందున ఇప్పటివరకు భూరికార్డుల వివరాలు ఇవ్వని రైతులు సమర్పించాలన్నారు. భూసమగ్ర సర్వేలో సర్వే చేయించుకుంటేనే ప్రభుత్వం అందించే రూ.4వేల పథకానికి రైతులు అర్హులని పేర్కొన్నారు.

సామర్థ్య సాధనపై శిక్షణ

ముత్తారం: మండలంలోని ప్రభుత్వ, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులకు కనీస సామర్థ్య సాధనపై స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మంగళవారం రీసోర్స్‌పర్సన్లు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎంలు హైమావతి, నిర్మలామేరి తదితరులు పాల్గొన్నారు.

నివాసాల్లోకి బ్లాస్టింగ్ రాళ్లు

ముత్తారం: సింగరేణి సంస్థ ఓసీపీ–2లో నిబంధనలకు విరుద్ధంగా చేస్తున్న భారీ బ్లాస్టింగ్‌లకు నివాస గృహాల మధ్యలోకి బండరాళ్లు వచ్చిపడుతున్నాయి. సోమవారం సాయంత్రం చేపట్టిన బ్లాస్టింగ్‌కు సమీపంలోని లద్నాపూర్‌కు చెందిన పొట్ల కుమార్ ఇంటి ఎదుట పెద్ద బండ రాయి వచ్చి పడింది. ఆ సమయంలో ఆరుబయట ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఓసీపీ–2 విస్తరణకు భూ సేకరణ చేపడుతున్న సింగరేణి సంస్థ లద్నాపూర్‌లోని కొంతమంది గ్రామస్తులకు పరిహారం చెల్లించకపోవడంతో క్వారీ సమీపంలోని నివాస గృహాల్లో ఉంటున్నారు. అయితే బ్లాస్టింగ్ చేసే సమయంలో ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని కాలం వెల్లదీస్తున్నారు. సంబంధిత ప్రభుత్వ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా నివాస గృహాలను ఆనుకుని చేపడ్తున్న భారీ బ్లాసింగ్‌లపై చర్య తీసుకుని తమకు న్యాయం చేయాలని నిర్వాసితులు కోరుతున్నారు.



రాయిని చూపిస్తున్న మహిళలు

నిధుల దుర్వినియోగంపై విచారణ

ముత్తారం: మండలంలోని మచ్చుపేట గ్రామ పంచాయతీలో జరిగిన నిధుల దుర్వినియోగంపై ఎంపీడీవో విజయ్‌కుమార్ మంగళవారం విచారణ చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీకి సంబంధించిన నిధులు సర్పంచ్ గోవిందుల పద్మ దుర్వినియోగానికి పాల్పడిందని కాలు లాలుకుమార్ డీపీవోకు చేసిన ఫిర్యాదు మేరకు గ్రామంలో విచారణచేపట్టినట్లు తెలిపారు. ఫిర్యాదుదారుడ్ని విచారించి ఎక్కడెక్కడ నిధులు దుర్వినియోగం అయ్యాయో నమోదు చేసుకున్నట్లు తెలిపారు. రికార్డులు పరిశీలించి సంబంధిత ఇంజినీరింగ్ అధికారులతో కలిసి గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులపై క్షేత్రస్థాయిలో విచారణ చేపడ్తామని అన్నారు. విచారణ నివేదకను జిల్లా పంచాయతీ అధికారికి సమర్పించనున్నట్లు తెలిపారు. పీఆర్ ఏఈ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న ఎంపీడీవో

అన్నమో రామచంద్ర..



- అర్ధాకలితో అలమటిస్తున్న ఇంటర్ విద్యార్థులు
- అందని మధ్యాహ్నభోజనం
- ప్రభుత్వం ఇచ్చిన హామీకి 14 నెలలు
- ఆచరణకు నోచుకోని పాలకుల మాటలు
- ఇబ్బందులు పడుతున్న నిరుపేద విద్యార్థులు
- పథకం అమలుకు ఎదురుచూపు

ప్రభుత్వపాఠశాల్లో మాదిరిగానే ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో చదువుకునే నిరుపేద విద్యార్థులకు సైతం మధ్యాహ్న భోజనం అందిస్తామని, దీనికోసం ప్రత్యేక నిధులు కేటాయిస్తామని గతంలో తెలంగాణ ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఇప్పటికీ పథకం అమలులో విఫలమవుతోంది. నెలలు గడుస్తున్న మధ్యాహ్న భోజనం పెట్టకపోవడంతో విద్యార్థులు పగటివేళ ఆకలితో అలమటిస్తున్నారు. తప్పని పరిస్థితుల్లో క్యాంటీన్లలో అల్పాహారం చేస్తు చదువు కొనసాగిస్తున్నారు. కొందరు తరగతులకు గైర్హాజరవుతున్నారు.

గొల్లపల్లి(ధర్మపురి): ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందని ద్రాక్షగా మారింది. విద్యాసంవత్సరం ప్రారంభమై మూడు మాసాలు అవుతున్నా.. నిర్వాహణపై ఇంకా స్పష్టత లేదు. నిరుపేద విద్యార్థులకు పౌష్టికాహారం అందించి నాణ్యమైన విద్యను అందిస్తామని గతేడాది జూలై 1వ తేదీనుంచే జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెడతామని ప్రకటన చేసింది. మొదటి విద్యాసంవత్సరం గడిచి రెండో విద్యాసంవత్సరం ప్రారంభమైనా పథకం ఇప్పటికీ అమలులోకి రాలేదు.



పెరిగిన విద్యార్థుల సంఖ్య

గత సంవత్సరాల కన్నా ప్రభుత్వ ఇంటర్మీయెట్ కళాశాల్లో విద్యార్థుల సంఖ్య ఘనంగా పెరిగింది. ప్రభుత్వం ప్రకటించిన పథకాలకు ముగ్ధులైన విద్యార్థులు ప్రభుత్వ కళాశాలల్లో అడ్మిషన్లకు మొగ్గు చూపారు. అయితే ఇక్కడికి వచ్చాక మధ్యాహ్న భోజన ఊసే లేక పోవడంతో మధ్యాహ్నమే విద్యార్థులు తరగతులు విడిచి ఇంటి దారి పడుతున్నారు. దీంతో పాటు హాజరుశాతం కూడా గణనీయంగా తగ్గుతోంది.

గ్రామీణులే అధికం..

ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో ఎక్కువమంది విద్యార్థులు గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చేవారే ఉన్నారు. ఆయా గ్రామాల నుంచి మండల కేంద్రాలు, జిల్లా కేంద్రాల్లో ఉన్న కళాశాల్లో ఉన్న కళాశాల్లో ప్రవేశాలు పొందారు. పొద్దున 7 గంటలలోపే వారికి బస్సు అందుబాటులో ఉండడంతో పొద్దున ఉంటే కొద్దిగా టిఫిన్, కొందరు తినకుండా వస్తారు. కనీసం టిఫిన్‌బాక్సు కూడా సిద్ధం చేసుకునే సమయం ఉండదు. మళ్లీ రాత్రి 7 గంటలకు ఇంటికి వెళ్తారు. డబ్బులు ఉన్న విద్యార్థులు మధ్యాహ్న సమయంలో క్యాంటీన్లో అల్పాహారంతో కడుపు నింపుకుంటుంటే, లేనివారు మంచినీళ్ల తాగి అర్ధాకలితో చదువులు కొనసాగిస్తున్నారు.

ఉమ్మడి జిల్లాలో 24,497 మంది విద్యార్థులు

ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా 50 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, 38 మోడల్ స్కూళ్లు ఉన్నాయి. వీటిలో 24,497 మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రభుత్వం హామి ఇచ్చినట్లుగా జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అమలైతే ఎక్కువగా గ్రామీణ విద్యార్థులు ప్రయోజనం పొందినవారు అవుతారు. హాజరుశాతం కూడా పెరుగుతుంది. నిరుపేద విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్నభోజన పథకాన్ని అమలు చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఆకలితో అలమటిస్తున్నా



జూనియర్ కళాశాల్లో మధ్యాహ్న భోజనాన్ని గతేడాది నుంచే అమలు చేస్తామని ప్రభుత్వ ప్రకటించింది. ఈ విద్యాసంవత్సరం ప్రారంభమై రెండు నెలలు గడస్తున్న నేటికి అమలు చేయడం లేదు. ఉదయం ఇంటివద్ద భోజనం తయారు కాకపోవడంతో హడావుడిగా కళాశాలలకు వస్తున్నాం. ఆకలి బాధతో మధ్యాహ్నమే ఇంటికి వెళ్తున్నాం.ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ చూపి మధ్యాహ్నభోజన పథకాన్ని అమలు చేయాలి.

– కొక్కు అజయ్, హెచ్‌ఈసీ ఫస్టియర్, అగ్గిమల్ల

ఆశతో ఎదురు చూస్తున్నాం



ప్రభుత్వ కళాశాలలో చేరితే అనేక సంక్షేమ పథకాలు వర్తిస్థాయని అధ్యాపకులు చెప్పారు. ఉచిత ప్రవేశంతో పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్న భోజన సౌకర్యం ఉంటుందన్నారు. మాకు ఇంకా మధ్యాహ్న భోజనం అమలు చేయడం లేదు. వెంటనే అమలు చేస్తే దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు ప్రయోజనంగా ఉంటుంది.

– దాసరి శిరీష, హెచ్‌ఈసీ సెకండీయర్, రాఘవపట్నం

ఉత్తర్వులు అందలేదు

జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అమలు చేస్తామని గతేడాది ప్రభుత్వ ప్రకటించింది.అందుకోసం అవసరమైన మౌలిక వసతులు, విద్యార్థుల సంఖ్య, వంట గదులు, సామగ్రికి ప్రతిపాదనలు అడిగితే నివేదికలు పంపించాం. భోజనం అమలు విషయంలో అప్పట్లో చర్చ జరిగింది. ఇప్పటికీ ఎలాంటి ఉత్తర్వులు అందలేదు.

– సుహాసిని ఆర్‌జేడీ డీఐఈ, ఉమ్మడి జిల్లా డీఐఈవో

గరం గరం.. జెడ్పీ సమావేశం



జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశానికి హాజరైన ప్రజాప్రతినిధులు



ఆందోళన చేస్తున్న సభ్యులను శాంతింపజేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ

- టీఆర్‌ఎస్, కాంగ్రెస్ సభ్యుల మధ్య వాగ్వాదం
- తెరపైకి పెద్దపల్లి, నేరెళ్ల కేసుల వ్యవహారం
- 'నరహంతకులు' వ్యాఖ్యపై అరగంట దుమారం
- టి.జీవన్‌రెడ్డి, గంగుల కమలాకర్‌ల వాదోపవాదం
- రెండున్నర గంటలు.. మూడే అంశాలపై చర్చ
- మూడు జిల్లాల నుంచి అధికారుల గైర్హాజర్
- జెడ్పీ నిధుల కోసం ఢిల్లీకి తీసుకెళ్లాలన్న ఉమ
- రెండేళ్లలో కరీంనగర్ రాష్ట్రానికి ఆదర్శం అవుతోంది
- యాచించే స్థాయినుంచి శాసించే వరకు రైతు ఎదగాలి
- అందుకే రైతు సమన్వయ సమితిల ఏర్పాటు..
- మంత్రి ఈటల రాజేందర్

సాక్షిప్రతినిధి, కరీంనగర్:

కరీంనగర్ జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం గరంగరంగా సాగింది. రెండున్నర గంటల పాటు సాగిన సర్వసభ్య సమావేశంలో ముచ్చటగా మూడు అంశాలపైనే చర్చజరిగింది. అధికార, విపక్ష పార్టీల ప్రజాప్రతినిధుల పరస్పర వ్యాఖ్యలు, విమర్శలు పలుమార్లు ఉద్రిక్తతకు దారి తీశాయి. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, పాలన పారదర్శకంగా ఉందంటూ అధికార పార్టీ సభ్యులు మాట్లాడగా.. ప్రతిపక్ష సభ్యులు పోలీసు కేసులు, పథకాల అమలులో లోసుగులు ఉన్నాయంటూ విమర్శలు చేయడం.. ఈ రెండు అంశాలపై వాదోపవాదాలు జరగడం పదే పదే అంతరాయం కలిగించింది. పెద్దపల్లి, నేరెళ్ల పోలీసుల కేసులపై చాలాసేపు దుమారం రేగింది. జెడ్పీ చైర్మన్ తుల ఉమ అధ్యక్షతన జరిగిన ఈ సర్వసభ్య సమావేశంకు రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాలశాఖ మంత్రి ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అయితే రెండున్నర గంటల పాటు జరిగిన సమావేశంలో వ్యవసాయం, విద్య, ఆరోగ్యంలపైన్నే చర్చించడంతోనే సమావేశం ముగిసింది. కాగా ఈ సారి కూడ సిద్దిపేట, వరంగల్ అర్బన్, జయశంకర్ భూపాలపల్లి తదితర జిల్లాల నుంచి ఉన్నతాధికారులు హాజరు కాకపోగా, కీలకమైన జెడ్పీ సమావేశానికి అందరూ హాజరయ్యేలా సర్క్యులర్ జారీ చేయాలని జెడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ మంత్రి ఈటల రాజేందర్‌ను కోరారు.

తెరపైకి పెద్దపల్లి, నేరెళ్ల కేసుల వివాదం..

జెడ్పీ సమావేశంలో చర్చలో భాగంగా కాటారం, మంథని ముత్తారం జెడ్పీటీసీ సభ్యులు చల్లా నారాయణరెడ్డి, చొప్పరి సదానందం లేచి పెద్దపల్లిలో జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో చరిత్రలో ఎక్కడ లేనంతగా ఒకేసారి మాజీ మంత్రి శ్రీధర్‌బాబు సహా 300 మందిపై అన్యాయంగా కేసులు పెట్టారన్నారు. దీంతో టీఆర్‌ఎస్ సభ్యులు లేచి వారితో వాగ్వాదానికి దిగారు. దీంతో సభలో ఉన్న మంథని ఎమ్మెల్యే పుట్ట మధు జోక్యం చేసుకోని సీఎం డౌన్‌డౌన్ అన్న వారిపైనే కేసులు పెట్టారని అందులో టీఆర్‌ఎస్ పార్టీకి చెందిన గ్రంథాలయ చైర్మన్ రఘువీర్‌సింగ్‌పై కూడా కేసు నమోదయ్యిందని వివరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సభ్యులు మళ్లీ లేచి ''మేం డౌన్ డౌన్ అన్నందుకే కేసులు పెడితే... కాంగ్రెస్ డౌన్ డౌన్ అన్న టీఆర్‌ఎస్ నేతల మీద ఎందుకు పెట్టలేదని'' ప్రశ్నించారు. ఈ అంశంపై వాడీవేడిగా చర్చ జరుగుతున్న సమయంలో కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ లేచి అక్రమ కేసుల గురించి ప్రస్తావించాల్సి వస్తే అందులో కాంగ్రెస్ ప్రభుత్వమే ముందు వరుసలో ఉంటుందన్నారు. ఎమ్మెల్యే కమలాకర్ వ్యాఖ్యలపై స్పందించిన సీఎల్‌పీ ఉపనేత, జగిత్యాల ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి లేచి కాంగ్రెస్ పార్టీ నరహంతకుల పార్టీగా అభివర్ణించిన ఎమ్మెల్యే బేషరతుగా క్షమాపణ చెప్పి మాటలను ఉపసంహరించుకోవాలని పేర్కొనడంతో కొద్దిసేపు వారిద్దరి మధ్య వాగ్వివాదం జరిగింది. ఈ సందర్భంగా ఎవరు నరహంతక పాలన చేస్తున్నారో ప్రజలకు తెలుసన్న జీవన్‌రెడ్డి, ఒకే నెంబర్‌పై పది లారీలను నడుపుతున్న ఇసుక మాఫియా వెనుక ఉన్నారో చెప్పాలని నిలదీశారు.



కాంగ్రెస్ జెడ్పీటీసీ సభ్యులను నిలదీస్తున్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్

టీఆర్‌ఎస్, కాంగ్రెస్ సభ్యుల బాహాబాహీ..

మహాముత్తారం, మానకొండూరు జెడ్పీటీసీ సభ్యులు మందల రాజిరెడ్డి, సుగుణాకర్‌లు లేచి టీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎలాంటి స్వార్థం లేకుండా పని చేస్తోందని, కాంగ్రెస్ సభ్యులకు కూడ సబ్సిడీ ట్రాక్టర్లు ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఏ పనికైనా ఎంపీటీసీల, జెడ్పీటీసీల చుట్టూ తిరుగుతూ లంచాలు ఇస్తేనే పనులు జరిగేవని ఇప్పుడు అలాంటి పరిస్థితులే లేవనడంతో ఒక్కసారిగా కాంగ్రెస్ సభ్యులు లేచి టీఆర్‌ఎస్ ప్రభుత్వం అన్నింటిల్లో లాబీయింగ్ చేస్తుందని అన్నారు. టీఆర్‌ఎస్, కాంగ్రెస్ సభ్యుల మధ్య వాగ్వివాదం చోటు చేసుకోవడంతో కాసేపు రసాభాసా సాగింది.

రైతు సమన్వయ సమితిలపై చర్చ

ఇదిలా వుండగా రైతు సమన్వయ సమితిల ఏర్పాటుపై ప్రభుత్వ జీవో విడుదల సందర్భంగా సమావేశంలో చర్చ జరిగింది. జెడ్పీ సమావేశంలో పలు అంశాలపై అధికార, ప్రతిపక్ష సభ్యులను మాట్లాడించడం, సమన్వయ పరచడంలో చైర్‌పర్సన్ కీలకంగా వ్యవహరించారు. మధ్యాహ్నం తర్వాత మరో సమావేశం ఉన్నందున సమావేశం వాయిదా వేయడంపై కొంతసేపు చర్చ జరిగింది. ఈ సమావేశంలో మంత్రి ఈటల రాజేందర్, జెడ్పీ చైర్మన్ తుల ఉమ, ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్ రెడ్డి, నారదాసు లక్ష్మణరావులతో పాటు ఎమ్మెల్యేలు టి.జీవన్ రెడ్డి, గంగుల కమలాకర్, పుట్ట మధు, కరీంనగర్, జగిత్యాల కలెక్టర్లు సర్ఫరాజ్ అహ్మద్, శరత్‌లు, రాజన్న సిరిసిల్ల డీఆర్‌వో జీవీ శ్యాంప్రసాద్ లాల్‌లు, జెడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు తన్నీరు శరత్‌రావు, బిల్ల వెంకటరెడ్డి, సిద్ధంవేణు, పొద్దుటూరి సంజీవరెడ్డి, కందుల సంధ్యారాణి, శోభారాణి, యాట దివ్య, ఊట్ల రమ, లచ్చిరెడ్డి, ఇప్పనపెల్లి సాంబయ్య, జమున, ఎడ్ల సుగుణాకర్, కోఆప్షన్ సభ్యుడు జమీలోద్దిన్‌లతో పాటు వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వచ్చే రెండేళ్లలో రాష్ట్రానికే ఆదర్శంగా కరీంనగర్

దేశంలో అన్నింటికి సంఘాలున్నాయి.. కానీ రైతులకే లేవు. ఆరుగాలం శ్రమించిన రైతులకు ఒక్కోసారి కనీస మద్దతు ధర దక్కని దాఖలాలు కూడ ఉన్నాయి.. అందుకే ఆ దుస్థితి నుంచి రైతును గట్టెక్కించేందుకు ప్రభుత్వం రైతు సమన్వయ సమితులు ఏర్పాటు చేస్తోంది. యాచించే స్థాయి నుంచి రైతులు శాసించే స్థాయికి ఎదగాలన్నదే మా ప్రభుత్వ లక్ష్యం. ఈ కమిటీలు రాజకీయాలకు అతీతంగా వ్యయసాయ ప్రాధాన్యం కోణంలో నియమించబడతాయి. రైతు సమన్వయ సమితిలకు విశేషాధికారాలు ఉంటాయి. వీటి కింద రూ.6,500 కోట్లు ఉండేలా ప్రభుత్వం బడ్జెట్లోనే పెట్టింది. ప్రభుత్వం ఇప్పటికే రూ.17 వేల కోట్ల రుణమాఫీ చేసింది. నాలుగో విడతలో అక్కడక్కడ ఆలస్యం జరుగుతుండటానికి నకిలీ పాసు పుస్తకాలే కారణం. పూర్వ కరీంనగర్, నిజామాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో 15 నుంచి 18 శాతం బోగస్, నకిలీ పాసు పుస్తకాలున్నట్లు తేలింది. అయినా వాటన్నింటిని కొలిక్కి తెస్తున్నాం. ఎల్లంపల్లి మిడ్‌మానేరుతో అనుసంధానం అవుతుంది. ఎల్‌ఎండీ ద్వారా ఇప్పటికే 24 టీఎంసీల నీరు అందుబాటులో ఉంది. ఈ అనుసంధానం ద్వారా రెండేళ్లలో మరో 24 టీఎంసీల నీరు చేరడం ద్వారా 2018లో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందితే ఉమ్మడి కరీంనగర్ జిల్లా సస్యశ్యామలం కానుంది. కరీంనగర్ వాటర్ హబ్, ధాన్యాగారంగా మారనుంది. ఒకప్పుడు రాష్ట్రంలో 4 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాములు ఉంటే.. ఇప్పుడు 17 లక్షల మె.టన్నుల సామర్థ్యం గల గోదాములు నిర్మించుకున్నాం. విద్య, వైద్యరంగాలకు పెద్దపీట వేసి పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేసి వసతులు సమకూర్చుకున్నాం. రోడ్లు, భవనాల నిర్మాణం, పాఠశాల అదనపు గదులు, ఫర్నిచర్‌ల కోసం వరదలా నిధులను ఖర్చు చేస్తున్నాం. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుకు అందరూ సహకరించాలి.

జెడ్పీ సమావేశంలో ఈటల రాజేందర్, రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి

పాలన పారదర్శకంగా ఉండాలి



ప్రభుత్వ పాలన, పథకాల అమలు పారదర్శకంగా ఉండాలి. రైతు సమన్వయ సమితిల ఏర్పాటులో రాజకీయ ప్రమేయం ఉండకూడదు. జీవోల పేర్కొన్న అంశాలను పరిశీలిస్తే మాత్రం అనుమానాలకు తావుంది. తాగునీరు, సాగునీరు రంగంలో మొదటి నుంచి కరీంనగర్ మొదటి స్థానంలో ఉంది. ప్రాజెక్టులకు కాంగ్రెస్ హయాలలోనే బాటలు పడ్డాయి. ఆ అభివృద్ధి బాటలే ఈ రోజు ఫలితాలిస్తున్నాయి. ఎకరానికి రూ.4 వేల పెట్టుబడి ఆహ్వానించదగ్గ విషయం. గిట్టుబాటు ధరపైనా దృష్టి పెట్టాలి.

– తాటిపర్తి జీవన్‌రెడ్డి, జగిత్యాల, ఎమ్మెల్యే

రైతులు సంతోషంగా ఉన్నారు



నిన్న విడుదల చేసిన జీవో నం. 39 తో రైతులు సంతోషంగా ఉన్నారు. గతంలో తెలంగాణ ప్రభుత్వం యాసంగిలో ఇచ్చిన నీరు గత ప్రభుత్వాల చరిత్రలో ఎప్పుడు ఇవ్వలేదు. డి– 83 , డి 86 లలో నీళ్లు ఇచ్చిన ఘనత టీఆర్‌ఎస్ ప్రభుత్వానిదే. రైతు సమన్వయ సమితిలో భాగంగా రెవెన్యూ గ్రామాలుగా విభజించిగా కరీంనగర్ మండలంలో 14, కొత్తపల్లి మండలంలో 12 రెవెన్యూ గ్రామాలు ఉండగా ఆ సమితిలో ఒక్కరు కూడా మహిళలు లేరు.

– గంగుల కమలాకర్, కరీంనగర్, ఎమ్మెల్యే

పారదర్శకంగా పాలన



ప్రతిపక్ష పార్టీలు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలన్నింటిలో రాజకీయ ప్రమేయం ఉంటుందని అనడం సిగ్గుచేటు. తెలంగాణ ప్రభుత్వం ఆవిర్భావం నుంచి రాష్ట్రంలో అన్ని పథకాల్లో రాజకీయ ప్రమేయం తగ్గింది. పథకాల అమలులో ఎమ్మెల్యేలు జోక్యం ఎక్కడాలేదు. రాష్ట్రంలో 1, 2 పార్టీలు తప్ప అందరూ సంతోషంగా ఉన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై భూసేకరణ జరుగుతున్న సందర్భంగా ఏ గ్రామాల్లో ఒక్కరు కూడా ఇబ్బంది పడటం లేదు.

– పుట్టమధు, మంథని, ఎమ్మెల్యే

జెడ్పీ నిధుల కోసం ఢిల్లీకి తీసుకెళ్లండి



గతంలో సంవత్సరానికి రూ.135 నుంచి రూ.140 కోట్ల మేరకు జిల్లాలో అభివృద్ధి చేసేందుకు నిధులు వచ్చేవి. ఇప్పుడు ఆ నిధులు రావడం లేదు. నిధుల లేమి కారణంగా ఆయా మండలాల్లో ప్రజలకు దూరంగా జెడ్పీటీసీలు ఉంటున్నారు. అభివృద్ధి పనులు చేయలేకపోతున్నాం. కొంత మంది సభ్యులతో సమావేశం నిర్వహించి బృందంగా ఢిల్లీలోని కేంద్ర మంత్రిని కలిపించి నిధుల వచ్చేలా ఆర్థిక మంత్రి గారు చొరవ చూపాలి.

– తుల ఉమ, జెడ్పీ చైర్‌పర్సన్

మూలరంగం అభివృద్ధే.. దేశాభివృద్ధి



దేశంలో రైతాంగంలో మూలరంగం అభివృద్ధి చెందితేనే దేశాభివృద్ధి సాధ్యమవుతుంది. రైతుల సమస్యల పరిష్కారానికి వారే సొంతంగా నిర్ణయాలు తీసుకునే విధంగా రైతు సమన్వయ సమితి ఉండాలి. రైతుల శక్తిని సంఘటితం చేయాలి. తెలంగాణలో వ్యవసాయాన్ని ఒక పండుగలాగా చేసుకోవాలి. జాతికి జీవనాడి రైతే. గత ప్రభుత్వాలు రైతుల విషయంలో నిర్లక్ష్యం చేశాయి. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం రైతు సమన్వయ సమితి ఏర్పాటు చేయడంతో వ్యవసాయం అభివృద్ధి చెందుతుంది.

– నారదాసు లక్ష్మణరావు, ఎమ్మెల్సీ

నష్టపరిహారం రాలేదు

గతంలో కాటారం మండలంలో వర్షాలతో పత్తి పంట పూర్తిగా మునిగిపోవడంతో తెలంగాణ ప్రభుత్వం నష్టపరిహారం ఇస్తామని చెప్పగా సంవత్సరం గడిచిన ఇంత వరకు నష్టపరిహారం రాలేదు. నష్టపరిహారం వెంటనే ఇప్పించాలి. రుణమాఫీ విషయంలో వడ్డీలు రెండింతలై అసలు కంటే ఎక్కువ రైతులు కట్టాల్సి వస్తోంది. 2014 సంవత్సరంలో 40 వేలు ఉన్న అప్పు 2017 సంవత్సరం నాటికి రూ. 1,14000అయ్యింది. రుణమాఫీని ఒకేసారి విడుదల చేస్తే బాగుంటుంది.

– చల్లాసత్యనారాణరెడ్డి, కాటారం జెడ్పీటీసీ, కాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్